ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త
మంగళవారం 12, మే 2026 16 పేజీలు




## అక్రమంగా జంతువులను తరలిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం

ఎస్పీ రోహిత్ రాజు

2వ పేజీలో...

# అద్భుత ధైర్యశాలి హనుమాన్

## కార్యసాధకుడు, మహా జ్ఞాన సంపన్నుడు



- హనుమాన్ చాలీసా పారాయణం
- అభిషేకాలు, ఆకు పూజకు ప్రాధాన్యత
- కేసరి నందనుడు, అంజనీ పుత్రుడు
- హనుమజ్జయంతికి ఆలయాలు ముస్తాబు



**భద్రాచలం కల్చరల్, ప్రభాతవార్త:** శ్రీరామ చంద్రుడికి నమ్మిన బంటు. ధైర్యశాలి. ఎక్కడ రామనామం వినిపిస్తుందో అక్కడ ఆంజనేయుడు ఉంటాడు. శ్రీరాముని కీర్తన జరిగే చోట హనుమంతుడు పులకితుడై అంజలి జోడించి ఉంటాడు. శ్రీరామచంద్రుడికి అత్యంత విధేయుడు. విశ్వాస పాత్రుడు. శ్రీరామ బంటుగా పేరు ప్రఖ్యాతలు గడించాడు. నేడు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా హనుమాన్ జయంతి వేడుకలకు ఆలయాలు ముస్తాబయ్యాయి. సంవత్సరంలో రెండుసార్లు హనుమాన్ జయంతి వస్తుంది. జిల్లాలో శ్రీ ఆంజనేయ స్వామి, శ్రీ కోదండ రామ స్వామి ఆలయాల్లో హనుమ జయంతి వేడుకలు ఘనంగా భక్తశ్రద్ధలతో నిర్వహించేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు పూర్తి చేశారు. పలుచోట్ల సోమవారం హనుమజ్జయంతి వేడుకలు ప్రారంభమయ్యాయి.

ఏకాహం కార్యక్రమాలను ప్రారంభించారు. సోమవారం వేకువ జామున ప్రారంభించిన ఏకాహం మంగళవారం వేకువజామున ముగుస్తాయి. ఆ తర్వాత హనుమ జయంతి వేడుకలను ప్రారంభించేందుకు నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేశారు. స్వామివారికి పంచామృత పలరసాలతో అభిషేకాలు నిర్వహిస్తారు. అరటి పండ్లతో విశేషాలంకరణ చేస్తారు. తమలపాకులతో భక్తిశ్రద్ధలతో ఆకు పూజ నిర్వహిస్తారు. అన్నదాన కార్యక్రమాలను చేస్తారు. ఈ కార్యక్రమాలన్నీ నిర్వహించేందుకు ఆలయాల్లో నిర్వాహకులు ఏర్పాట్లను సిద్ధం చేశారు. ప్రతి గ్రామంలో ఆంజనేయస్వామి దేవాలయాలు ఉన్నాయి. ఆంజనేయ స్వామి దేవాలయాలు లేని గ్రామాల్లో శ్రీ కోదండరామస్వామి దేవాలయాలు ఉన్నాయి. దీంతో హనుమజ్జయంతి వేడుకలను ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేశారు. దేశంలోని కొన్ని ప్రాంతాల్లో హనుమాన్

2వ పేజీలో...



2వ పేజీలో...

# సమస్యల పరిష్కారంలో సమన్వయంతో పనిచేయాలి

## గ్రీవెన్స్‌లో అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ అంకిత్

**కొత్తగూడెం, మే 11 ప్రభాతవార్త**

ఐడిఓసి కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అంకిత్ ప్రజల నుండి వినతులు, ఫిర్యాదులను,అదనపు కలెక్టర్ వేణుగోపాల్, గృహ నిర్మాణ శాఖ పీడీ రవీంద్రనాథ్ తో కలసి స్వీకరించి సమగ్రంగా పరిశీలించారు. జిల్లాలోని పలు మండలాలు, గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై తమ వ్యక్తిగత, సామూహిక సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారంలో శాఖల మధ్య సమన్వయం అత్యంత కీలకమని తెలిపారు. ప్రతి వినతిపత్రాన్ని బాధ్యతాయుతంగా పరిశీలించి తక్షణ చర్యలు చేపట్టాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. తక్షణ పరిష్కారం సాధ్యమయ్యే సమస్యలను వెంటనే పరిష్కరించాలని, మిగిలిన సమస్యలను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. ఫిర్యాదుల పరిష్కారంలో ఎటువంటి నిరక్ష్యం, జాప్యం చోటుచేసుకోకుండా క్రమం తప్పకుండా పర్యవేక్షణ




16 లో..

# ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలి

## రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

## వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరైన జిల్లా కలెక్టర్ అంకిత్

**కొత్తగూడెం, మే 11 ప్రభాతవార్త**

ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమం కింద చేపడుతున్న మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదే శించారు. సోమవారం హైదరాబాద్ నుండి సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు ఐడిఓసి కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ అంకిత్, ఐటీడీఏ పీవో రాహుల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య

# అద్భుత ధైర్యశాలి హనుమాన్

మొదటి పేజీ తరువాయి..

జయంతి వేడుకలను చైత్రమాసంలో శుద్ధ పౌర్ణమి రోజు జరుపుకుంటారు. మరికొన్ని ప్రాంతాల్లో వైశాఖ మాసంలో దశమి రోజు నిర్వహిస్తారు. యత్ర, యత్ర రఘునాథ కీర్తనం, తత్ర తత్ర కృతమస్త కాంజలీమ్, భాష్ప వారి పరిపూర్ణ లోచనం, మారుతి నమత రాక్షసాంతకమ్ అంటే శ్రీరాముని కీర్తన జరిగే చోట హనుమంతుడు పులకితుడై అంజలి జోడించి ఉంటాడు. హనుమాన్ జయంతి రోజున సూర్యోదయం సమయంలో ఆంజనేయ స్వామిని ఆరాధిస్తారు. భక్తులంతా ప్రత్యేక ఉపవాస దీక్షలను ఆచరిస్తారు. నేలపైనే నిద్రిస్తారు. బ్రహ్మచర్యాన్ని అనుసరిస్తారు. వేకువజామున స్నానాలను ఆచరించి పూజా మందిరంలో, ఆలయాల్లో హనుమంతుడికి పూజలు చేస్తారు. హనుమాన్ చాలీసా చదువుతారు. సుందరాకాండ పారాయణంతో పాటు ఆంజనేయ స్వామి దండకాన్ని కూడా చదువుతారు. ఆకు పూజలను ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారు. ఆకు పూజకు ఎంతో ప్రాధాన్యత ఉండటంతో భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఆంజనేయ స్వామి కృపకు పాత్రులు అవుతారు. హనుమంతుడి జన్మదినోత్సవాన్ని హనుమజ్జయంతిగా జరుపుకుంటారు. హనుమంతుడు రాముని గొప్ప భక్తుడుగా, అచంచలమైన భక్తికి విస్తృతంగా ప్రసిద్ధి చెందాడు. హనుమంతుడు బలానికి ప్రత్యేకగా పూజించబడతాడు. ఆంజనేయుడు కేసరి, అంజనలకు జన్మించిన ఒక వానరుడు. వాయుదేవుని దివ్య పుత్రుడుగా కూడా ప్రసిద్ధి చెందాడు. అంజన ఒక శాపం కారణంగా భూమిపై జన్మించిన అప్సర. ఒక కుమారుడికి జన్మనిచ్చిన తర్వాత ఆమె ఈ శాపం నుండి విముక్తి పొందింది. హనుమంతుడి జననం గురించి వరాహ పురాణం, బ్రహ్మాండ పురాణం, వాల్మీకి రచించిన రామాయణం ప్రకారం అనేక కథలు ఉన్నాయి. రామాయణం ప్రకారం హనుమంతుడు తండ్రి కేసరి. కర్ణాటక రాష్ట్రంలోని ప్రస్తుత విజయనగర జిల్లా హంపి సమీపంలోని కిష్కింద రాజ్యం దగ్గర ఉన్న సుమేరు అనే ప్రాంతానికి రాజు అయిన బృహస్పతి కుమారుడు. అంజన బిడ్డను కనడం కోసం శివుడిని 12 సంవత్సరాలు తీవ్రమైన ప్రార్థనలు చేసిందని రామాయణం పేర్కొంది. వారి భక్తికి సంతోషించిన శివుడు కోరుకున్న కుమారుడిని వారికి ప్రసాదించాడు. ఇది ఇలా ఉండగా ఏక్ నాథ్ రచించిన భావార్థ రామాయణం ప్రకారం అంజన రుద్రుడిని పూజిస్తున్నప్పుడు అయోధ్య రాజు దశరథుడు కూడా సంతానం నిమిత్తం గా ఋష్య శృంగ మహర్షి మార్గదర్శకత్వంలో పుత్ర కామేష్టి అనే క్రతువును నిర్వహించాడు. ఫలితంగా దశరథుడు తన ముగ్గురు భార్యలకు పాయసాన్ని పంచేందుకు తీసుకున్నాడు. పాయసాన్ని తీసుకున్న ముగ్గురు భార్యలైన కౌసల్య, సుమిత్ర, కైకేయి లకు రాముడు, లక్ష్మణ, భరత, శత్రుఘ్నులు జన్మించారు. దైవ శాసనం ప్రకారం అంజన పూజలో నిమగ్నమైన తరుణంలో అడవిపై ఎగురుతున్న ఒక గద్ద పాయసంలోని ఒక భాగాన్ని లాక్కొని కింద వదేసింది. వాయువు కింద పడుతున్న పాయసాన్ని అంజన చేతుల్లోకి అందించగా ఆమె దాని స్వీకరించింది. ఫలితంగా ఆమెకు హనుమంతుడు జన్మించాడని ఏక్ నాథ్ రచించిన భావార్థ రామాయణంలో పేర్కొన్నారు. హనుమంతుడిని రక్షణ కల్పించే శక్తి ఉన్న దైవంగా పూజిస్తారు. ఆయన ఆశీర్వాదాలను కోరుకుంటారు. భక్తులు ఆంజనేయ స్వామి దేవాలయాలను సందర్శించి హనుమంతుని విగ్రహం నుండి తమ నుదుటికి కుంకుమ పెట్టుకుంటారు. పురాణం ప్రకారం సీత తన నుదుటికి సింధూరం పెట్టుకోవడం చూసిన హనుమంతుడు ఆ ఆచారం గురించి అడిగి తెలుసుకున్నాడు. అలా చేయడం తన భర్త రాముడికి దీర్ఘాయువు లభిస్తుందని సీత బదులిచ్చింది. ఈ క్రమంలో హనుమంతుడు తన శరీరం మొత్తానికి కుంకుమ పూసుకున్నాడు. మహా జ్ఞాన సంపన్నుడిగా, అద్భుత బలశాలి, వినయ శీలి, మహా భక్తుడు, కార్యసాధకుడిగా హనుమంతుడు పేరు సాధించాడు. పట్టుదల, బుద్ధి కుశలత, సూక్ష్మ గ్రాహిత్యం కు ఆంజనేయుడు ప్రతీక. తన ప్రభువైన సుగ్రీవుని, తన దైవమైన శ్రీరాముని పట్ల ఆయన ప్రదర్శించిన వినయం అద్భుతం. లోకులందరికీ స్ఫూర్తిదాయకం హనుమంతుడు. కార్యాన్ని తలపెడితే ఎన్ని కష్టాలు వచ్చినా వెనక్కు తగ్గే ప్రసక్తే లేకుండా నెరవేర్చే దాకా విశ్రమించని లక్షణం హనుమంతుడిది. అంగద, జాంబవంతుడు వంటి వీరులకు దాటేందుకు వీలుకాని సముద్రాన్ని దాటి లంకను చేరి సీతమ్మ జాడ కనుగొని తమ శక్తిని శత్రువులకు తెలియజేసి తిరిగి ఆ విషయాన్ని శ్రీరామునికి నివేదించే వరకు హనుమంతుడు విశ్రమించలేదు. నేడు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా హనుమాన్ జయంతి వేడుకలు అత్యంత ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు ఆలయాలను ముస్తాబు చేశారు. విద్యుత్ దీపాలతో అలంకరించారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేశారు. తీవ్ర ఎండల నేపథ్యంలో విద్యుత్తు, నీటి సౌకర్యం ఉండేలా జాగ్రత్తలు తీసుకున్నారు. హనుమాన్ జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా జరగనున్నాయి. పలుచోట్ల దాతలు ముందుకు వచ్చి వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. దాతల సహకారంతో వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. వేడుకలను భక్తులు కనుల విందుగా తిలకించి భగవంతుడి కృపకు పాత్రులు కానున్నారు.

# సమస్యల పరిష్కారంలో సమన్వయంతో పనిచేయాలి

మొదటి పేజీ తరువాయి..

నిర్వహించాలని తెలిపారు. సమస్యల వెనుక ఉన్న మూల కారణాలను గుర్తించి శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ప్రజా సేవలో పారదర్శకత, బాధ్యతాయుత ధోరణితో పనిచేయాలని తెలిపారు. ప్రజలు తమ వినతులతో పాటు అవసరమైన ఆధార పత్రాలను సమర్పిస్తే సమస్యల పరిష్కారం మరింత వేగవంతమవుతుందని పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రభుత్వ సేవలు ప్రజలకు మరింత చేరువ కావాలని, ప్రజల సమస్యలకు సమర్థవంతమైన పరిష్కారం అందించేందుకు అన్ని శాఖల అధికారులు సమిష్టిగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖలకు చెందిన జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఈవీఎం గోదామును తనిఖీ చేసిన కలెక్టర్ రాహుల్ శర్మ

## భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని అధికారులకు ఆదేశం

ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ సోమవారం జిల్లా కేంద్రంలోని ఈవిఎం గోదామును తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గోదాంలో భద్రపరిచిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్లు మరియు వీవీపాట్ యంత్రాల భద్రతను పరిశీలించారు.గోదాంలో అమలు చేస్తున్న భద్రతా చర్యలు, సీసీటీవీ పర్యవేక్షణ, అగ్ని మాపక పరికరాలు, డబుల్ లాక్ సిస్టమ్ తదితర అంశాలను కలెక్టర్ పరిశీలించారు. అలాగే, యంత్రాల నిర్వహణ రికార్డులు, స్ట్రాంగ్ రూమ్ రిజిస్టర్‌లను కూడా తనిఖీ చేసి, ఎన్నికల సంఘం సూచించిన నిబంధనలు కచ్చితంగా పాటించాలని ఆదేశించారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత మరియు నిష్పాక్షికత కోసం ఈవిఎంల భద్రత అత్యంత కీలకమని తెలిపారు. గోదాంలో ఉన్న అన్ని యంత్రాలు సక్రమంగా భద్రపరచబడి ఉండేలా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని సూచించారు. అనంతరం తనిఖీ రిజిస్టర్ లో సంతకాలు చేశారు.ఈ తనిఖీలో ఎన్నికల విభాగం పర్యవేక్షకులు అబ్బాస్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాల విక్రయాల కట్టడికి కఠిన చర్యలు

## జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

నకిలీ విత్తనాల విక్రయాలను కట్టడి చేయడానికి కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ వ్యవసాయ అధికారులను ఆదేశించారు.సోమవారం ఐడీఓసీ కార్యాలయంలో నకిలీ విత్తనాల నియంత్రణ, ఫార్మర్ రిజిస్ట్రీ, పచ్చి రొట్ట ఎరువుల వినియోగం, నానో యూరియా వినియోగంపై అవగాహన తదితర అంశాలపై వ్యవసాయ, పోలీస్ తదితర శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నకిలీ విత్తనాల నియంత్రణ కోసం మండల, జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసిన బృందాలు ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. మండల స్థాయిలో రెవెన్యూ, పోలీస్, వ్యవసాయ శాఖల అధికారులు, జిల్లా స్థాయిలో పోలీస్, వ్యవసాయ శాఖలతో పాటు విత్తన కంపెనీల ప్రతినిధులు కలిసి సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. జిల్లా స్థాయిలో నిరంతర మానిటరింగ్ నిర్వహించాలని స్పష్టం చేశారు.నకిలీ విత్తనాల విక్రయాలు జరిగితే సంబంధిత డీలర్ల లైసెన్సులు రద్దు చేయడంతో పాటు పోలీస్ కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తూ పచ్చి రొట్ట ఎరువుల వినియోగాన్ని పెంచాలని, నానో యూరియా వినియోగంపై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు.ఫార్మర్ రిజిస్ట్రీ పురోగతిపై క్లస్టర్ వారీగా సమీక్షించిన కలెక్టర్ గోరి కొత్తపల్లి క్లస్టర్‌లో 82 శాతం నమోదు కావడం పట్ల ఏఈ సారయ్య ను అభినందించారు. జిల్లాలో ఇప్పటివరకు 67 శాతం ఫార్మర్ రిజిస్ట్రీ జరిగిందని పేర్కొంటూ, ప్రతిరోజూ పురోగతి నివేదికను సమర్పించాలని అధికారులను ఆదేశించారు.వానాకాలం సాగు సమయానికి రైతులకు అవసరమైన విత్తనాలు సమృద్ధిగా అందుబాటులో ఉంచాలని, విత్తనాల నాణ్యతలో ఎలాంటి రాజీ పడొద్దని స్పష్టం చేశారు. అధిక దిగుబడికి నాణ్యమైన విత్తనాల ఎంపిక కీలకమని పేర్కొన్నారు. నకిలీ విత్తనాలను అరికట్టేందుకు పోలీస్ శాఖతో సమన్వయం చేసుకొని టాస్క్ ఫోర్స్ బృందాలు ఏర్పాటు చేసి అక్రమ నిల్వలు, రవాణా, విక్రయాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఫార్మర్ రిజిస్ట్రీ పై బాగా ఫోకస్ చేయాలని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి బాబూరావు, ఎస్పీ నరేష్ కుమార్, మహదేవపూర్ ఏడీఏ శ్రీపాల్, అన్ని మండలాల వ్యవసాయ అధికారులు, క్లస్టర్ ఏఈఓలు పాల్గొన్నారు.

# అక్రమంగా జంతువులను తరలిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం

## ఎస్పీ రోహిత్ రాజు

కొత్తగూడెం క్రైమ్, మే 11 ప్రభాతవార్త

బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లాలో శాంతి భద్రతలను పటిష్టంగా అమలు చేయడంలో భాగంగా అక్రమంగా జంతువులను తరలించే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు.ఇతర శాఖల అధికారులతో సమన్వయంతో అక్రమ జంతు రవాణాను అరికట్టడానికి పోలీస్ శాఖ పటిష్టమైన చర్యలు చేపడుతుందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా చెక్ పోస్టును ఏర్పాటు చేసి ప్రత్యేకంగా తనిఖీలను చేపట్టడం జరుగుతుందని వివరించారు.జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న పశువుల సంతలు,బక్రీద్ పండుగ దృష్ట్యా ఏర్పాటు చేసిన చెక్‌పోస్టుల పనితీరు తదితర విషయాలపై అధికారులకు ఖచ్చితమైన ఆదేశాలను జారీ చేయడం జరిగిందని అన్నారు. జిల్లాలో ఎక్కడైనా చట్ట విరుద్ధంగా ఆవులు, దూడలను అక్రమంగా రవాణా చేసి,వధించడం పూర్తిగా నిషేధమని,అలాంటి చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ఇతర రాష్ట్రాలు,జిల్లాల నుండి జంతువుల అక్రమ రవాణాను అరికట్టేందుకు 02 అంతర్రాష్ట్ర చెక్‌పోస్టులు, 03అంతర్ జిల్లా చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి,మొత్తం 05 చెక్‌పోస్టుల వద్ద 24/7 నిరంతర నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి చెక్‌పోస్టులో పోలీస్ సిబ్బందితో పాటు పశుసంవర్ధక శాఖ సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహిస్తూ వాహనాల తనిఖీలు కఠినంగా చేపడుతున్నట్లు వెల్లడించారు.




జంతువుల రవాణా సమయంలో సంబంధిత చట్టాలు,నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. చెల్లుబాటు అయ్యే పత్రాలు లేకుండా పశువులను తరలించే వారిపై కఠిన చర్యలు తీసుకోవడంలో ఎలాంటి రాజీ ఉండదని హెచ్చరించారు.అలాగే అక్రమ రవాణాను అడ్డుకునే క్రమంలో ఎవరూ చట్టాన్ని చేతుల్లోకి తీసుకోకూడదని,వ్యక్తిగత దాడులు,గుంపులుగా దాడులు చేయడం కూడా శిక్షార్హమైన నేరాలని ఈ సందర్భంగా ప్రజలకు సూచించారు.ప్రజలు అప్రమత్తంగా ఉండి పశువుల అక్రమ రవాణా, అనుమానాస్పద కార్యకలాపాలపై వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ముఖ్యంగా యువత ఆవేశానికి లోనవకుండా బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని,మత పెద్దలు యువతకు శాంతి,సామరస్యాలపై అవగాహన కల్పించాలని సూచించారు. సోషల్ మీడియా వేదికలైన వాట్సాప్, ఫేస్‌బుక్ వంటి వాటిలో పశువుల అక్రమ రవాణా కు సంబంధించి విద్వేషాలను రెచ్చగొట్టేలా మార్ఫింగ్ ఫోటోలు, అసత్య ప్రచారాలు, ప్రేరేపిత పోస్టులు పెట్టినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇందు కోసం జిల్లా పోలీస్ మీడియా మానిటరింగ్ సెల్ నిరంతర నిఘా ఉంచిందని తెలిపారు.ప్రజల్లో భయాందోళనలు కలిగించే రూమర్లు వ్యాప్తి చేసిన వారిపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.అత్యవసర పరిస్థితుల్లో పోలీస్ అధికారులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని,డయల్ 100 లేదా సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని ప్రజలకు సూచించారు.ప్రతీ పండుగ సందర్భంగా ప్రజలు పరస్పరం మతాలను గౌరవించుకుంటూ, శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని ఎస్పీ ఆకాంక్షించారు. జిల్లాలో శాంతి భద్రతలను కాపాడటానికి ప్రజలు పోలీసులకు పూర్తి సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

# ఇసుక అక్రమంగా తరలిస్తున్న ముఠా పై కేసు నమోదు...

## నిందితులను రిమాండ్కు తరలింపు... సీఐ

**సత్తుపల్లి మే 11 ప్రభాత వార్త**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి ఒక పథకం ప్రకారం అక్రమంగా ఇసుక తెలంగాణ రాష్ట్ర సరిహద్దులకు తరలిస్తున్న ఇసుక దందా ముఠాను పోలీసులు అరెస్టు చేసి సోమవారం రిమాండ్కు తరలించారు. కల్లూరు ఏసీపి వసుంధర యాదవ ఐపిఎస్ సూచనల మేరకు సత్తుపల్లి పోలీస్స్టేషన్లోసీఐతుమ్మలపల్లి శ్రీహరి సోమవారం ఇసుక దందా నిర్వహిస్తున్న ముఠా వివరాలను విలేకరులకు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ఆ రాష్ట్ర ప్రజలకు ఇచ్చే ఉచిత ఇసుకను ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలం బేతుపల్లి గ్రామానికి చెందిన గద్దల శ్రీను అనే వ్యక్తి దారి మళ్ళించి, తనకు ఉన్న లారీల ద్వారా అట్టి ఉచిత ఇసుకను కొవ్వూరు గోదావరి నది ఇసుక ర్యాంప్ నుండి తెలంగాణలోని ఖమ్మం జిల్లాలో సరిహద్దు సత్తుపల్లి గ్రామాలకు తీసుకొని వచ్చి తెలంగాణ రాష్ట్ర మైనింగ్ చట్టాలకు వ్యతిరేకంగా ప్రణాళిక పద్ధతిలో అతని తమ్ముడు గద్దల శివ, డ్రైవర్ లతో ఒక పన్నాగం ప్రకారం అక్రమఇసుకదందాచేస్తూ ,తెలంగాణప్రభుత్వఆదాయానికి పెద్దఎత్తుననష్టంకలిగిస్తుండడంతో, ఇతని పలుమార్లు పట్టుకొని ఇప్పటివరకు ఐదు కేసులు నమోదు చేయడం జరిగిందని సీఐ తెలిపారు. ఎన్ని కేసులు నమోదయినా ఇతను పద్ధతిమార్చుకోకుండా గత నెల 21 తారీకునతన యొక్క ఏపీ39టి యు 7377 లారీలో కొవ్వూరు గోదావరి నది ఇసుక ర్యాంప్ యందు ఇసుకను లోడ్ చేసుకొని అక్రమంగా తన లారీ డ్రైవరు కువ్వారపు నాగేంద్రబాబు ద్వారా, తన సోదరుడు గద్దల శివ తో కలిసి ఒక క్రెటా కారు నెంబర్ టీఎస్05ఈ కే9339 గల దానిపై పైలట్ గా చేస్తూ , సత్తుపల్లి పరిసర ప్రాంతాలకు ఇసుకను తరలిస్తుండగా , ఎస్ఐ తన సిబ్బంది తో కలిసిగద్దల శివనుఇసుక లారీ తో సహా పట్టుకొని గత నెల21వ తేదీన కేసు నమోదు చేయడం జరిగింది. ఆ రోజు నుంచి లారీ డ్రైవరు కువ్వారపు నాగేంద్రబాబు, గద్దల శ్రీను లుపరారయ్యారు. విచారణ లో ఏ1 గద్దల శివ, ఏ2 గద్దల శ్రీను , ఏ3 కువ్వారపు నాగేంద్రబాబు ప్రమేయముబయటపడడంతో వారిపై చీటింగ్, ఆర్గనైజేడ్ క్రైమ్ క్రింద కేసు నమోదు చేయ చేయటం జరిగిందని సీఐ శ్రీహరి తెలిపారు. ఆరోజు నుండి నిందితుడు ఏ2 గద్దల శ్రీను తప్పించుకొని తిరుగు చుండగా.. నమ్మదగిన సమాచారం తో కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్ఆదేశాల మేరకు, సీఐ తుమ్మలపల్లి శ్రీహరి సూచనలతో ఎస్ఐ పిప్రదీప్ బృంధం విజయవాడ లోనిఆటో నగర్ దగ్గరలో గల ద్వారకా లాడ్జి లో ఏ2 గద్దల శ్రీను ను అరెస్టు చేసి అతని క్రెటా కారును టీఎస్04 ఈకే9339 కూడా సీజ్ చేసి నిందితుడిని కోర్టు కు హాజరు పరిచి సబ్ జైలుకు తరలించినట్లు సీఐ శ్రీహరి తెలిపారు. గత ఎనిమిది నెలల కాలంలో గద్దల శీను 5 లారీ టిప్పర్ల ద్వారాఇసుక అక్రమ రవాణా చేసినందుకు గద్దల శ్రీను మీద 6 కేసులు నమోదుచేయటం జరిగిందని సీఐ తుమ్మలపల్లి శ్రీహరి తెలిపారు.



# గ్రీన్ ఫీల్డ్ హైవే రోడ్డుపై గేదెలు మృత్యువాత..

**కొణిజర్ల మే 11 ప్రభాత వార్త :**

గ్రీన్ ఫీల్డ్ హైవే రోడ్డుపై గుర్తు తెలియని వాహనం ఢీకొని..ఆరు గేదెలు మృతి చెందిన ఘటన సోమవారం నాడు వెలుగులోకి వచ్చింది. ఈ ప్రమాదం బొట్లకుంట సమీపంలో గ్రీన్ పీల్ హైవే మీద చోటు చేసుకుంది. బాధిత రైతుల కథనం ప్రకారం... బొట్లకుంట గ్రామానికి చెందిన ప్రతాపనేని రాధాకృష్ణకు చెందిన నాలుగు గేదెలు కూచిపూడి తిరుపతిరావుకు చెందిన రెండు గేదెలు మృతి చెందాయి. ఒక్కొక్క గేదె విలువ 50 వేల రూపాయలు పైగా ఉంటుందని బాధిత రైతులు పేర్కొని, ప్రభుత్వం ద్వారా పరిహారం అందించి ఆదుకోవాలని కోరినారు.



# ఉపాధి కోసం వచ్చిన యువకుడి విషాదాంతం

## మద్యం మత్తు బీహార్ కార్మికుడి ప్రాణం తీసింది

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త:**

కుటుంబాన్ని పోషించాలనే ఆశతో వేల కిలోమీటర్ల దూరం లోని బీహార్ రాష్ట్రం నుండి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు వచ్చిన ఓ యువ కార్మికుడు, మద్యం మత్తులో జరిగిన ఘర్షణకు బలై విగతజీవిగా మారిన ఘటన లక్షీ ్మ పురం లాలీ యార్డు ప్రాంతంలో విషాదాన్ని నింపింది. బీహార్కు చెందిన కుందన్ సింగ్ ఉపాధి కోసం బూర్గంపాడు ప్రాంతానికి వచ్చి పారిశ్రామిక ప్రాంతంలో కూలీ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఆదివారం రాత్రి అతను మరో ఇద్దరు సహచరులతో కలిసి మద్యం సేవిస్తున్న సమయంలో మాటామాటా పెరిగి వివాదంగా మారింది. మద్యం మత్తులో విచక్షణ కోల్పోయిన ఇద్దరు వ్యక్తులు కుందన్ సింగ్పై దాడికి పాల్పడ్డారు. సమీపంలో ఉన్న బండరాయితో తలపై బలంగా మోదడంతో అతను అక్కడికక్కడే రక్తపు మడుగులో కుప్పకూలిపోయాడు. ఉపాధి కోసం వచ్చిన యువకుడు ఇంత దారుణంగా ప్రాణాలు కోల్పోవడం స్థానికులను కలచివేసింది. సోమవారం ఉదయం సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి పరారీలో ఉన్న నిందితుల కోసం గాలింపు చేపట్టారు. ఈ ఘటనతో పారిశ్రామిక ప్రాంతాల్లో పని చేస్తున్న ఇతర రాష్ట్రాల కార్మికుల జీవన పరిస్థితులపై మరోసారి చర్చ మొదలైంది. కుటుంబాల కోసం కష్టపడుతున్న కార్మికులు మద్యం మత్తు, చిన్న చిన్న గౌడవల కారణంగా ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంటి వారి కోసం సంపాదించాలనే ఆశతో వచ్చిన వ్యక్తి శవంగా తిరిగి వెళ్లాల్సి రావడం దురదృష్టకరం అంటూ సహచర కార్మికులు కన్నీరుమున్నీ రయ్యారు. పారిశ్రామిక ప్రాంతాల్లో మద్యం, మత్తు పదార్థాల నియంత్రణపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



# ఇసుక డంపులు సీజ్.

## నాలుగు ఇసుక ట్రాక్టర్లు స్వాధీనం

**అశ్వాపురం,ప్రభాతవార్త,మే 11;**

అశ్వాపురం మండలంలో పోలీస్, రెవిన్యూ అధికారులు ఇసుక అక్రమ రవాణాలపై మెరుపు దాడులు నిర్వహించారు. సోమవారం పోలీస్, రెవిన్యూ, గ్రామపంచాయతీ అధికారులు సంయుక్తంగా చేపట్టిన తనిఖీలలో చింతిర్యాల,చింతిర్యాల క్రాస్ రోడ్,కాలనీ,చంద్రలబోడు గ్రామాలలో నిలువచేసిన సుమారు 45 ట్రాక్టర్ల ఇసుక డబ్బులను సీజ్ చేశారు. అదే క్రమంలో నాలుగు ఇసుక ట్రాక్టర్లను కూడా స్వాధీనం చేసుకున్నారు. ఎవరైనా మండలంలో ఇసుక అక్రమంగా రవాణా చేసినా,నిల్వ చేసినా వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని ఈ సందర్భంగా అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అశ్వాపురం ఎస్సై రాజేష్,గిర్ధావర్ లీలావతి, పంచాయతీ కార్యదర్శి సంధ్య,జిపిఓ,పలువురు అధికారులు పాల్గొన్నారు.

# జన గణన సర్వే..పటిష్టంగా నిర్వహించాలి.. కలెక్టర్

**కొణిజర్ల మే 11ప్రభాత వార్త :**

జన గణన సర్వేకి ఆయా గ్రామపంచాయతీల కార్యదర్శుల సమన్వయంతో, పటిష్ట గణన చేపట్టాలని, అందుకు ప్రజలు సహకరించాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ పేర్కొన్నారు. కొణిజర్ల మండల కేంద్రంలో జరుగుతున్న సర్వేను సోమవారం కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన సర్వే చేస్తున్న తీరు వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. సర్వేకు ఇంటి నెంబర్లు సమస్య కొంత ఇబ్బందికరంగా ఉందని సర్వే సిబ్బంది చెప్పడంతో స్పందించిన కలెక్టర్ సమస్య పరిష్కారానికి పంచాయతీ కార్యదర్శులు, ప్రజలు సహకరించాలని సూచించారు. ప్రతి ఇంటిని సర్వే చేయాలని సర్వే చేసిన ఇంటిని మరోసారి చేయకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గూదె పుష్పావతి,తహశీల్దార్ ఎన్ అరుణ, ఎంపీడీఓ ఉపేంద్రయ్య,ఆర్ఐలు నరేష్ రమేష్,ఏఎస్ఓ తిరుపతి రావు, ఫీల్డ్ ట్రైనర్ అరుణాకర్, ఎన్యూమరేటర్లు పాల్గొన్నారు.






# టిప్పర్ డీకొని ఇరువురికి తీవ్ర గాయాలు

**నేలకొండపల్లి, మే 11 ప్రభాతవార్త:**

రోడ్డు ప్రమాదంలో టిప్పర్ డీకొని ఇరువురికి తీవ్ర గాయాలైన ఘటన నేలకొండపల్లి మండలంలో చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండలం లోని నాచేపల్లి గ్రామంకు చెందిన చిలకల లింగయ్య, సీతయ్యలు సోమవారం బైక్ పై నేలకొండపల్లి వెళ్తున్నారు. అదే సమయంలో నేలకొండపల్లి నుంచి నాచేపల్లి టిప్పర్ వస్తుంది. కొత్తూరు గ్రామ శివారు వద్దకు రాగానే టిప్పర్ బైక్ ను డీకొట్టింది. దీంతో ఇరువురుకు తీవ్ర గాయాలైయ్యాయి. స్థానికులు గాయపడిన ఇరువురిని నేలకొండపల్లి ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించి ప్రథమ చికిత్స చేయించారు. మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించారు.



# రోడ్డు ప్రమాదంలో భర్త మృతి

## భార్యకు తీవ్ర గాయాలు

## కేసు నమోదు చేసిన పోలీసులు

**కామేపల్లి, మే 11 ప్రభాతవార్త :**

రోడ్డు ప్రమాదంలో భర్త అక్కడకక్కడే మృతి చెందగా భార్య తీవ్రంగా గాయపడిన సంఘటన కామేపల్లి మండలం పండితాపురం వద్ద సోమవారం చోటు చేసుకుంది.అందుకు సంబంధించిన వివరములు ఏఎస్ఐ వెంకటరత్నం కథనం మేరకు ఇలా ఉన్నాయి.ఇల్లందు లో నివా సం ఉంటున్న సుతారి మేస్త్రి విడిగోండ బిక్షం (33) అతని భార్య సమ్మక్క ద్విచక్ర వాహనంపై ఖమ్మం వెంకటగిరి లో బంధువుల నివాస గృహంలో



జరుగుతున్న కర్మ కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళ్తుండగా ఖమ్మం నుండి ఇల్లందు వైపు వెళ్తున్న లారీ వేగంగా వచ్చి ఢీకొంది.దీంతో బిక్షం అక్కడికక్కడే మృతి చెందగా భార్య సమ్మక్క తీవ్రంగా గాయపడింది.రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బిక్షం తలభాగం నుజ్జునుజ్జు కావడంతో పోలీసులు మార్చురీకి అంబులెన్స్ ద్వారా తరలించేందుకు అన్నం సేవా ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ అన్నం శ్రీనివాసరావుకు సమాచారం అందించగా శ్రీనివాసరావు సారధ్యంలో అన్నం ఫౌండేషన్ సిబ్బంది హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని తమ సేవలు అందించారు.ఈ సంఘటన వివరాలు పేర్కొంటూ మృతుని భార్య సమ్మక్క స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా మృతదేహానికి పోస్టు మార్టం నిర్వహించి ప్రమాదానికి కారకు డైన లారీ డ్రైవర్ బబ్లు రామ్ పై ఎస్సై పి.శ్రీకాంత్ సారధ్యంలో కేసు నమోదు చే సి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ వెంకటరత్నం తెలిపారు.కాగా పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని వారి స్వగ్రామమైన ఖమ్మం రూరల్ మండలం పల్లెగూడెంకు తరలించినట్లు అన్నం సేవా ఫౌండేషన్ అధ్యక్షులు అన్నం శ్రీనివాసరావు తెలిపారు. బిక్షం కుటుంబం నిరుపేద కుటుంబం అని ఈ సందర్భంగా శ్రీనివాసరావు తెలిపారు.



## అధికారులు సంక్షేమ పథకాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

**- భద్రాచలం ఐటీడీఏ పీవో బి.రాహుల్**



**భద్రాచలం,ప్రభాతవార్త:** ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు గిరిజనులకు అందే విధంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని భద్రాచలం ఐటీడీఏ పీవో బి.రాల్ అధికారులను ఆదేశించారు. భద్రాచలంలో సోమ వారం నాడు ఐ టి డి ఏ సమావేశ మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్లో యూనిట్ ఆఫీసర్ల సమక్షంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన గిరిజనుల నుంచి వినతిపత్రాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఐటీడీ పీవో బి.రాల్ మాట్లాడుతూ గిరిజన దర్బార్ లో స్వయం ఉపాధి ద్వారా జీవనోపాధి పెంపొందించుకోవడానికి మాత్రమే గిరిజనులు దరఖాస్తులు చేసుకోవాలని, దరఖాస్తులు చేసే అర్జీ దారులు వారికి సంబంధించిన పూర్తి డాటా జిరాక్స్ ప్రతులు దరఖాస్తుతో జత చేసి సమర్పించాలన్నారు. మారుమూల ప్రాంత ఆదివాసి గిరిజన గ్రామాల నుంచి వచ్చిన గిరిజనులు ఎండ తీవ్రత పట్ల జాగ్రత్తగ ఉండాలని కోరారు. దర్బార్లో పోడుపట్టాలలో పేర్లు మార్పు కొరకు, వ్యక్తిగత సమస్యలు, ట్రైకర్ రుణాలు, పట్టా భూములకు విద్యుత్ సౌకర్యం కల్పించుట కొరకు, ఇందిరా గిరి జల వికాసము పథకము ద్వారా బోర్లు వేయించుట కొరకు, జీవనోపాధి పెంపొందించుకోవడానికి వ్యక్తిగత రుణాలు ఇప్పించుట కొరకు, నూతనంగా ఇసుక, మత్స్య సొసైటీలు ఏర్పాటు కొరకు, మరియు ఇతర ఆర్థిక ప్రయోజనాల కొరకు, దీర్ఘకాలిక వ్యాధులకు వైద్యం చేయించుట కొరకు మరియు కిరాణా షాపులు, ఏఎన్ఎం పోస్టుల కొరకు, గిరిజనులు అర్జీలు పెట్టుకున్నారని ఆయన అన్నారు. గిరిజన దర్బార్ లో గిరిజనులు సమర్పించిన దరఖాస్తులను ఆన్లైన్ ద్వారా ప్రత్యేకమైన రిజిస్టర్లో నమోదు చేసి, అర్హులైన ప్రతి గిరిజనులకు విడతల వారీగా ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందించడానికి చర్యలు చేపడుతున్నట్లు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి అశోక్, ఆర్ సి ఓ గురుకులం అరుణకుమారి, ఎస్ డి సి ఆనంద్ కుమార్, పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యా వారోత్సవాలు

దుమ్ముగూడెం ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా దుమ్ముగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్య వారోత్సవాలు మొదటి రోజు సోమవారం ఘనంగా ప్రారంభించారు ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం కళాశాలకు అందించిన ఐ ఎఫ్ పి ఎస్, ఐ డి పి ఎస్ డిజిటల్ బోర్డులను గ్రామ పంచాయతీ సర్పంచ్ చిన్నక్క కళాశాల ప్రిన్సిపల్ సిహెచ్ కృష్ణవేణి పలువురు పంచాయతీ పాలకవర్గ సభ్యులు ప్రారంభించారు పలు వాల్ పోస్టర్లను కరపత్రాలను ఆవిష్కరించిన అనంతరం ప్రిన్సిపల్ మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు విద్యను ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు ఇంటర్ లో విద్యార్థులు ప్రభుత్వ జూనియర్ కళాశాలలోనే అడ్మిషన్లు పొందాలని ఆమె సూచించారు ఈ కార్యక్రమంలో పలువురు గ్రామ పెద్దలు వార్డు మెంబర్లు కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఏజెన్సీ చట్టాలను పటిష్టంగా అమలు చేయాలి

- తహసిల్దార్ కార్యాలయం ముందు ఆదివాసి నాయకులు ధర్నా

దుమ్ముగూడెం ప్రభాతవార్త:





ఏజెన్సీలోని చట్టాలను అధికారులు పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ దుమ్ముగూడెం తహసిల్దార్ కార్యాలయం ముందు సోమవారం పలువురు ఆదివాసిసంఘ నాయకులు ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా తహసిల్దార్ మామిడి అశోక్ కుమార్ కు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు అనంతరం వారు మాట్లాడుతూ ఏజెన్సీలోని అమలులో ఉన్న చట్టాలు పటిష్టంగా అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు చెరుపల్లిలోని చట్టానికి విరుద్ధంగా నిర్మిస్తున్న కాంప్లెక్స్ నిర్మాణ పనులు నిలుపుదల చేయాలని వారు అధికారులను డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఆదివాసి నాయకులు వరస ముద్దరాజు మల్లుదొర తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఈదురుగాలులతో దెబ్బతిన్న విద్యుత్ వ్యవస్థకు మళ్లీ ప్రాణం

**- యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరణ పనులు పూర్తి చేసిన విద్యుత్ శాఖ**

**- 40 స్తంభాలు ధ్వంసమైన వెనుకడుగు వేయని సిబ్బంది**

**- విద్యుత్ శాఖ అధికారుల సేవలకు ప్రజల ప్రశంసలు**



**బూర్గంపహాడ్, ప్రభాతవార్త:** బూర్గంపహాడ్ మండలంలో సంభవించిన భారీ ఈదురుగాలులు, వర్షాల ప్రభావంతో పినపాక పట్టినగర్, ఎంపీ బంజర, బత్తులనగర్, ఇతర మారుమూల పల్లె ప్రాంతాల్లో విద్యుత్ వ్యవస్థ తీవ్రంగా దెబ్బతిన్నప్పటికీ, విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంద్ యుద్ధ ప్రాతిపదికన పని చేసి పల్లెల్లో మళ్లీ వెలుగులు నింపారు. భారీ గాలులకు చెట్లు విద్యుత్ లైన్లపై పడిపోవడంతో సుమారు 40 విద్యుత్ స్తంభాలు నేలకూలగా, పలు ప్రాంతాల్లో తీగలు తెగిపోయాయి. మూడు విద్యుత్ నియంత్రికలు కూడా ధ్వంసమయ్యాయి. దీంతో గ్రామాల్లో విద్యుత్ సరఫరా పూర్తిగా నిలిచిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. భద్రాచలం డివిజన్ ఇంజనీర్ కె జీవన్ కుమార్ ఆధ్వర్యంలో భద్రాచలం ఏడిఈ నరసింహారావు, బూర్గంపాడు ఏఈ ఉపేందర్, లైన్ మెన్లు, విద్యుత్ సిబ్బంది మూడు కాంట్రాక్టర్ బృందాలు, ప్రత్యేక యంత్రాలతో వెంటనే పునరుద్ధరణ పనులు ప్రారంభించారు. ఎండలను సైతం లెక్కచేయకుండా విద్యుత్ సిబ్బంది నిరంతరం శ్రమించి విద్యుత్ లైన్లపై పడిన చెట్లను తొలగించారు. నేలకొరిగిన స్తంభాల స్థానంలో కొత్త స్తంభాలను ఏర్పాటు చేసి, తెగిపోయిన, వంగిపోయిన తీగలను మరమ్మతు చేశారు. నేలకూలిన విద్యుత్ నియంత్రికలను పునరుద్ధరించి వినియోగదారులకు త్వరితగతిన విద్యుత్ సరఫరా అందించారు. ప్రతి కూల పరిస్థితుల్లోనూ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది చూపిన కృషిని మండల ప్రజలు అభినందిస్తున్నారు. సమస్య వచ్చిన వెంటనే స్పందించి పల్లెల్లో మళ్లీ వెలుగులు నింపిన విద్యుత్ శాఖ సిబ్బంది సేవలు అభినందనీయం అంటూ స్థానికులు ప్రశంసలు కురిపిస్తున్నారు. దెబ్బతిన్న విద్యుత్ తీగలు, స్తంభాల సమీపానికి వెళ్లకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విద్యుత్ శాఖ అధికారులు సూచించారు.




## జనగణనకు లే అవుట్ మ్యాపింగ్ సిద్ధం చేస్తున్నాం

**- భద్రాచలం తహసీల్దారు వెంకటేశ్వర్లు**

భద్రాచలం,టౌన్ ప్రభాతవార్త:




జనన గణన ప్రక్రియ ప్రారంభించడానికి భద్రాచలం పట్టణాన్ని బ్లాక్లుగా విభజించి ఎన్యూమరేట్ లను, సూపర్వైజర్ లను నియమించి ఇంటింటికి తిరిగి జాబితా తయారుచేసి లేఅవుట్ మ్యాపింగ్ సిద్ధం చేస్తున్నట్లు భద్రాచలం తాసిల్దార్ దనియాల వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం భద్రాచలం పట్టణంలోని కాలనీల్లో ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు జననగణన ప్రక్రియ ప్రారంభానికి ముందు తీసుకోవలసిన కార్యాచరణపై పలు సూచనలు సలహాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టబోయే జనన గణన ప్రక్రియ వేగవంతంగా ప్రక్రియ పూర్తి చేయడానికి భద్రాచలం పట్టణమును 78 బ్లాక్లుగా విభజించి ఒక్కొక్క బ్లాక్ కు ఒక్క ఎన్యుమరెటర్, 13 మంది సూపర్వైజర్లను నియమించడం జరిగిందని అన్నారు. బ్లాకులకు నియమించబడ్డ ఎన్యుమరేటర్లు వారి బ్లాక్ 150 నుంచి 200 కుటుంబాలను ఈరోజు నుంచి ఇంటింటికి తిరిగి గుర్తించి ఈనెల 13 వరకు హౌస్ లిస్టింగ్ తయారుచేసి లేఔట్ మ్యాపింగ్ తయారు చేస్తారని అన్నారు. మీరు తయారు చేసిన మ్యాపింగ్ ద్వారా ఈనెల 14వ తేదీ నుండి ఇండ్ల గణన ప్రక్రియ ప్రారంభించి జూన్ 9 నాటికి గణన ప్రక్రియ పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన అన్నారు.

## సబ్కలెక్టరు కార్యాలయంలో ప్రజావాణి నిర్వహణ

భద్రాచలం,ప్రభాతవార్త:



భద్రాచలంలోని సబ్కలెక్టరు కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం సబ్కలెక్టర్ మృణాల్శ్రేష్ఠ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో వివిధ అధికారుల సమక్షంలో ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించి సంబంధిత అధికారులకు పంపుతూ దరఖాస్తుదారులు కోరిన విధంగా అర్హులైన వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఇందులో ముఖ్యంగా రెవిన్యూ సమస్యలు, పింఛన్లు, వివిధ సంక్షేమ పథకాలతో పాటు పలు సమస్యలపై ప్రజలు అర్జీలు పెట్టుకున్నారని ఆయన అన్నారు. ప్రజావాణిలో స్వీకరించిన పలు దరఖాస్తులను పరిశీలించి ఆన్లైన్ చేసి సంబంధిత డివిజన్ అధికారులకు పంపుతూ, ప్రతి ఫిర్యాదుపై సంబంధిత శాకాధిపతులు వ్యక్తిగత పర్యవేక్షణ చేసి, నిర్ణీత గడువులో పరిష్కారం జరిగేలా చర్యలు చేపట్టాలని, పెండింగ్ లేకుండా చూసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం తాసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు, ఇన్చార్జి ఎంపీడీవో శ్రీనివాస్, డీఏవో రాజేంద్రనాథ్ పాల్గొన్నారు.

# సీతమ్మ సాగర్ భూనిర్వాసితులకు 30 లక్షలు చెల్లించాలి

– జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించిన నిర్వాసిత రైతాంగం

**దుమ్ముగూడెం ప్రభాతవార్త:** సీతమ్మ సాగర్ ప్రాజెక్టు నిర్మాణం సందర్భంగా భూములు కోల్పోతున్న నిర్వాసితులకు ఎకరానికి 30 లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని కోరుతూ చర్ల దుమ్ముగూడెం మండలాల సీతమ్మసాగర్ భూ నిర్వాసితుల రైతాంగం అధ్యక్షుడు కొమరం దామోదర్ రావు సమక్షంలో రైతులు సోమవారం జిల్లా కలెక్టర్ అంకిత్ కు ఒక వినతి పత్రాన్ని సమర్పించారు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగిన ప్రజావాణిలో కలెక్టర్ ను కలిసి ప్రాజెక్టు వల్ల భూములు కోల్పోయిన రైతులు వ్యవసాయ కూలీలుగా మిగులుతారని ఉన్న ఆధారం కోల్పోతున్న రైతాంగానికి ప్రభుత్వం చెల్లించే నష్టపరిహారం కొద్దిగా ఊరటనిస్తుందని



వారు కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ ప్రభుత్వ పెద్దలు ఉన్నతాధికారులతో మాట్లాడి రైతులకు మెరుగైన నష్టపరిహారం అందేలా చర్యలు చేపడుతానని రైతాంగానికి హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో చర్ల దుమ్ముగూడెం మండలాలకు చెందిన రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా విద్యా వారోత్సవాలు

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా చేపట్టిన విద్యా వారోత్సవాలు సందర్భంగా బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్యానెల్స్ ను కళాశాల ప్రిన్సిపాల్ చీన్యా సోమవారం ప్రారంభించారు. అనంతరం విద్యా ప్రచార కార్యక్రమానికి సంబంధించిన పాంప్లెట్లు, బ్రోచర్లు మరియు ఫ్లెక్సీలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ప్రిన్సిపాల్ చీన్యా మాట్లాడుతూ, మార్చి–2026 ఇంటర్ పబ్లిక్ పరీక్షల ఫలితాలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో బూర్గంపహాడ్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రథమ స్థానం సాధించడం ఎంతో గర్వకారణమని తెలిపారు. ఈ విజయానికి కృషి చేసిన అధ్యాపకులను అభినందిస్తూ, విద్యార్థుల కృషి, తల్లిదండ్రుల సహకారం కూడా కళాశాల విజయానికి ప్రధాన కారణమని పేర్కొన్నారు. అలాగే కళాశాలలో విద్యార్థుల సమగ్రాభివృద్ధికి అనుకూలమైన వాతావరణం కల్పిస్తున్నామని తెలిపారు. విశాలమైన క్రీడా ప్రాంగణం, ఆధునిక వసతులతో కూడిన ప్రయోగశాలలు, గ్రంథాలయం విద్యార్థులకు అందుబాటులో ఉన్నాయని వివరించారు. అదనంగా, ఐటిసి సంస్థ



అందించిన త్రాగునీటి ఫ్రిజ్ సహకారంతో విద్యార్థులకు స్వచ్ఛమైన చల్లటి త్రాగునీరు నిరంతరం అందిస్తున్నామని తెలిపారు. అలాగే విద్యార్థుల క్రమశిక్షణ, భద్రత, మెరుగైన విద్యా వాతావరణం కోసం కళాశాలలో సీసీటీవీ పర్యవేక్షణలో తరగతులు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. తెలుగు అధ్యాపకులు నాగేశ్వరావు మాట్లాడుతూ ఈ విద్యాసంవత్సరానికి సంబంధించిన అడ్మిషన్ డ్రైవ్‌ను మరింత ప్రభావవంతంగా నిర్వహించాలని సూచిస్తూ, కళాశాలలో ఉన్న విద్యా ప్రమాణాలు, సౌకర్యాలు గురించి గ్రామీణ స్థాయి వరకు విస్తృత ప్రచారం నిర్వహించి, అధిక సంఖ్యలో అడ్మిషన్‌లు సాధించి జిల్లా స్థాయిలో ముందువరుసలో నిలవాలని అధ్యాపకులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# గణేష్ మండపాలకు రూ.పది లక్షల 50 వేలు వితరణ...

- మండపాల అభివృద్ధికి ఎంతో కృషి
- సొంత ఖర్చులను వెచ్చించి మంటపాలు నిర్మాణం...
- గత 12 సంవత్సరాలుగా అన్నదానం చేస్తున్న చావా శ్రీనివాసరావు

**పాల్వంచ, మే 11 ప్రభాతవార్త:**

పట్టణంలోని కాంట్రాక్టర్స్ కాలనీలో గల గణేష్ మండపాలకు రూ 10 లక్షల 50 వేలు రూపాయలను గణేష్ సొసైటీ చైర్మన్ చావా శ్రీనివాసరావు గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు జీ వెంకటేశ్వరరావు, సకినాల రాములు కు సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... కాంట్రాక్టర్స్ కాలనీలో గణేష్ సొసైటీ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గత 12 సంవత్సరాలుగా ప్రతి ఏటా ఘనంగా గణేష్ ఉత్సవాలను నిర్వహించడంజరుగుతుందన్నారు. ఈ ఉత్సవ కార్యక్రమాలను గణేష్ సొసైటీ చైర్మన్ చావా శ్రీనివాసరావు అన్నదాన కార్యక్రమాలు మొదలు మండపాల అభివృద్ధికి ఎంతో కృషి చేశారని అన్నారు. గణేష్ సొసైటీ చైర్మన్ చావ శ్రీనివాసరావు మండపాల నిర్మాణం కొరకు సొంత ఖర్చులను వెచ్చించారని అన్నారు. ఈ ఉత్సవాలకు భక్తుల నుంచి వచ్చే కానుకలను బ్యాంకులో డిపాజిట్ చేసి ఆదాయాన్ని




పెంచారని చెప్పారు. ఈ రెండు గణేష్ మండపాల కు పది లక్షల 50 వేల రూపాయలు సమకూరినట్లు చెప్పారు. కొంతమంది వ్యక్తులు గణేష్ సొసైటీ చైర్మన్ చా వా శ్రీనివాసరావు పై నిరాధారమైన ఆర్థిక ఆరోపణలు చేయడాన్ని ఉత్సవ కమిటీ సభ్యులు ఖండించారు. గణేష్ సొసైటీ చైర్మన్ చావా శ్రీనివాసరావు వల్లనే ఈ రెండు మండపాలు అభివృద్ధి చెందాయని అన్నారు. జరగబోయే ఉత్సవాల నేపథ్యంలో రెండు మండపాలకు వచ్చినటువంటి ఆదాయాన్ని మరింత అభివృద్ధి కోసం సమానంగా పంపిణీ చేయడం జరిగిందని అన్నారు.

# రేపు పాల్వంచలో ప్రజానాట్యమండలి జిల్లా మహాస జయప్రదం చేయండి : వేములకొండలరావు పిలుపు

**పాల్వంచ టౌన్, మే 11 ప్రభాతవార్త:**

కళ కళ కోసం కాదని కళ ప్రజా చైతన్యానికి ఉండాలనే ఆశయంతో 1943వ సంవత్సరం మే 25వ తేదీన ఇండియన్ పీపుల్స్ థియేటర్స్ అసోసియేషన్ ఆవిర్భవించిందని తెలంగాణ



ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి వేముల కొండలరావు అన్నారు. సోమవారం నాడు స్థానిక చంద్రరాజేశ్వరరావు భవన్లో జిల్లా ప్రజానాట్యమండలి అధ్యక్షులు శనిగరపు శ్రీనివాసరావు అధ్యక్షతన జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కొండలరావు మాట్లాడుతూ... మే 13వ తేదీన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహాసభ పాల్వంచలోని చంద్ర రాజేశ్వరరావు భవన్లో జరుగుతుందని అన్నారు. రాష్ట్ర ప్రజానాట్యమండలి అధ్యక్ష, కార్యదర్శులు కే శ్రీనివాస్, పల్లె నరసింహా ముఖ్య అతిథులుగా మహాసభలో పాల్గొంటారని తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాలుగవ మహాసభ సందర్భంగా కళాకారుల ఆటపాటలతో కార్యక్రమం జరుగుతుందన్నారు. సభలో గత కార్యక్రమాల సమీక్ష మరియు రానున్న కాలంలో ప్రజానాట్య మండలి ఆధ్వర్యంలో జరగబోయే కార్యక్రమాలను రూపొందించుకుని నూతన నాయకత్వాన్ని ఎన్నుకోబోతుందని తెలిపారు. మహాసభలకు సంబంధించి ఏర్పాట్లను స్థానిక పార్టీ మరియు ప్రజాసంఘాల నాయకులు చేస్తున్నారని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి కాటూరి రాము, నిమ్మల రాంబాబు, మేదిని లక్ష్మమ్మ, కనకం కొమరయ్య, దారా లక్ష్మమ్మ, ఇరుకు రామారావు, అల్లి వెంకటేశ్వర్లు, పగిడిపల్లి సంజీవరావు హెచ్ వెంకన్న, కొత్తపల్లి రామారావు, స్వరూప కోట నాగరాజు రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# న్యాయం చేయండి సారూ...

**రుద్రంపూర్, మే 11 ప్రభాతవార్త:**



వీకే ఓసీ నిర్వాసిత 5 ఇంక్లైన్, మాయా బజార్ గ్రామస్తులు తమను ఆదుకోవాలని చుంచుపల్లి తాసిల్దారు నాగరాజును కలిసి విన్నవించారు. 51 కుటుంబాలకు సి ఎస్ ఆర్ నిధులు, 57 కుటుంబాలకు ఇందిరమ్మ గృహ పథకం మంజూరు చేసారని, అర్హులైన వారికి ఇంటి స్థలాలు ఇళ్ల పట్టాలు పంపిణి చేయాలనీ, ఈ మూడు అంశాలపై తక్షణమే స్పందించి న్యాయం చేయకపోతే మరలా తిరిగి 5ఇంక్లైన్ మాయాబజార్ లో ఇల్లులు పునర్నిర్మించుకుంటామని చెప్పారు.

# కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడిని అరెస్టు చేయాలి

- బీఆర్ఎస్ పార్టీ నేత లకావత్ గిరిబాబు డిమాండ్

**జూలూరుపాడు, ప్రభాతవార్త, మే 11:**



కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథపై నమోదైన ఫోక్సో కేసులో అతనిని తక్షణమే అరెస్టు చేయాలని బీఆర్ఎస్ పార్టీ వైరా నియోజకవర్గ నాయకులు లకావత్ గిరిబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు యల్లంకి సత్యనారాయణ నివాసంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీ వర్గానికి చెందిన బాలికను బండి భగీరథ మానసికంగా, లైంగికంగా వేధించడం దుర్మార్గమని, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఫోక్సో కేసు నమోదైనా నిందితుడిని అరెస్టు చేయకపోవడం పోలీసుల వైఫల్యానికి నిదర్శనమని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పటికీ బీజేపీ నేతలకు సంపూర్ణ మద్దతు లభిస్తోందని, సీఎం రేవంత్ రెడ్డి, బీజేపీ మధ్య ఉన్న సత్సంబంధాలు కారణంగా అరెస్టులు జరగడం లేదని ఆరోపించారు. తక్షణమే ప్రభుత్వం బండి భగీరథను అరెస్టు చేసి మెజిస్ట్రేట్ ముందు హాజరుపరచాలని, బాధిత కుటుంబానికి రక్షణ కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో గుండెపుడి ఉప సర్పంచ్ బాదావత్ నరేష్, నాయకులు దుద్దుకూరి నాగేశ్వరరావు, తాళ్లూరి రామారావు, సాయిల నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు, పోతురాజు రామారావు, ఇల్లంగి తిరుపతి, ప్రభాకర్, బుడిపుడి ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

# ఏరియా వర్క్ షాప్ సమస్యలు పరిష్కరించాలి...

- వర్క్ షాప్ డిజిఎం క్రిస్టోఫర్ ను కలిసిన ఐఎన్టీయూసీ నేత రజాక్

**రుద్రంపూర్, మే 11 ప్రభాతవార్త:**



సింగరేణి కొత్తగూడెం ఏరియా ఐఎన్టీయూసీ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, నాయకులతో కలిసి ఏరియా వర్క్ షాప్ లో ఉన్న సమస్యలపై డీ.జీ.ఎం. జె. క్రిస్టఫర్ ను కలవడం జరిగింది. ముఖ్యంగా వర్క్ షాప్ నందు టెక్నీషియన్స్ రిటైర్మెంట్, అయినందున ఎలక్ట్రీషన్ మరియు ఫిట్టర్స్ లను త్వరగా ఫుల్ ఫిల్ చేయాలని, ముఖ్యంగా జేవిఆర్ఓసి నుండి పంపులు, సీఎస్పీ నుండి వచ్చే గేర్ బాక్స్లు మోటర్లు రిపేర్ కు సంబంధించి వర్క్ షాప్ కు తీసుకొచ్చి రిపేర్ చేయడం జరుగుతుందని, బంకర్లు రిపేర్ చేయడానికి కొత్తగూడెం నుండి సత్తుపల్లి కి ఫ్యాబ్రికేషన్ నుండి వెళ్లి రిపేర్ చేయడం జరుగుతుందని అన్నారు. వీకే కోల్ మైన్, పీవీకే, సివిల్ డిపార్ట్మెంట్ నుండి అనేక పంపులు మోటర్లు రిపేర్ చేసి ఇన్ టైంలో ఇవ్వడం జరుగుతుంది, కావున ఇది దృష్టిలో ఉంచుకొని, వర్క్ షాప్ లో పంపు సెక్షన్, మిషన్ సెక్షన్, ఎలక్ట్రికల్ ఇండోర్ సెక్షన్, మరియు ఫ్యాబ్రికేషన్ సెక్షన్ నందు ప్లేడే లు పెంచే విధంగా చూడాలని, స్టోర్స్ సంబంధించిన వర్క్ చేయడానికి ఒక క్లర్క్ ను భర్తీ చేయాలని, వర్క్ షాప్ నందు మ్యాన్ పవర్ పెంచే విధంగా చూడాలని,వర్క్ షాప్ ఉద్యోగులకు సీఎం పీఎఫ్ లెక్కల స్లిప్స్ త్వరగా ఇచ్చే విధంగ చూడాలని, వర్క్ షాప్ బ్యాక్ షిఫ్ట్లో చేసే టెక్నీషియన్, జనరల్ అసిస్టెంట్లకు రానున్నది వర్షకాలం కావున రేన్ కోట్లు (ప్యాంట్ షర్ట్)టైపు ఇచ్చే విధంగా చూడాలని , వర్క్ షాప్ నందు ఎం.వి డ్రైవర్లకు లెదర్ షూ ఇచ్చే విధంగా చూడాలని, ఈ సందర్భంగా వర్క్ షాప్ డి.జి.ఎం, కు ఐఎన్టీయూసీ యూనియన్ సమస్యలను పరిష్కరించే విధంగా చూడాలని కోరడం జరిగింది, వారు సానుకూలుగా స్పందించి పై అధికారులతో మాట్లాడి ఈ సమస్యలను త్వరగా పరిష్కరిస్తానని తెలియజేయడం జరిగింది. ఈ సమావేశంలో ఇంజనీర్ టి. అనిల్, ఫిట్ కార్యదర్శి ఎండి. సత్తార్ పాష, బ్రాంచ్ కార్యదర్శి మెంగని అశోక్, నాయకులు, కార్యకర్తలు, మిత్రులు, శ్రేయోభిలా షులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలి

**- విద్యార్థులకు నాణ్యమైన విద్య, మౌలిక వసతుల కల్పనే ప్రాధాన్యం**

**- కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**



**కొత్తగూడెం, మే 11 ప్రభాతవార్త:**
ప్రభుత్వ డిగ్రీ కళాశాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి నియోజకవర్గంలోనే ఒక ఆదర్శవంతమైన విద్యాసంస్థగా తీర్చిదిద్దాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. సోమవారం కొత్తగూడెంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లక్ష్మీ మ్రదేవిపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందితో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పేద విద్యార్థులకు ఉన్నత చదువులను చేరువ చేయడంలో ప్రభుత్వ కళాశాలల పాత్ర కీలకమని, విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో ఎలాంటి లోటు రాకుండా చూస్తామని హామీ ఇచ్చారు. కళాశాలలో అకడమిక్ ప్రణాళికలు, విద్యార్థుల హాజరు శాతం, ల్యాబ్, లైబ్రరీ వసతులపై ఆయన సుదీర్ఘంగా చర్చించారు. అధ్యాపకులు కేవలం పాఠాలు చెప్పడమే కాకుండా, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు మార్గనిర్దేశకులుగా నిలవాలని కోరారు. కళాశాల భవన మరమ్మతులు, అదనపు గదుల, సిబ్బంది కొరత, విద్యా పరికరాలు వంటి అంశాలను తన దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి ప్రభుత్వం నుంచి నిధులు మంజూరయ్యేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. బాధ్యతాయుతమైన విద్యా బోధనతో కళాశాల ప్రతిష్టను పెంచాలని ఆయన సిబ్బందికి సూచించారు.

## కలెక్టర్ చేతుల మీదుగా బ్యాటరీ వీల్ చైర్ పంపిణీ



**కొత్తగూడెం, మే 11 ప్రభాతవార్త:**
జిల్లా సమీకృత కార్యాలయం ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అంకిత్ చేతుల మీదుగా బ్యాటరీ వీల్ చైర్ అందించడం జరిగింది. దివ్యాంగుల సహాయ ఉపకరణాలు కొరకు టీజీఓబిఎంఎంఎస్ వెబ్ సైట్ ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకొని జిల్లా సెలెక్షన్ కమిటీ ద్వారా ఎంపిక అయిన బూర్గంపాడు మండలం రెడ్డిపాలెం గ్రామ దివ్యాంగుడు అయినటువంటి చిలకాల నరేష్ కి అందించుట జరిగింది. ఈ కార్యక్రమములో డి. వేణు గోపాల్, అదనపు జిల్లా కలెక్టరు, జె.ఎమ్. స్వర్ణలతా లేనినా, జిల్లా సంక్షేమ అధికారిణి, మహిళా, శిశు, వికలాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి బండి సంజయ్ రాజీనామా చేయాలి...

**- ఏఐఎస్ఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి వరక అజిత్**



**కొత్తగూడెం టౌన్, మే 11 ప్రభాతవార్త:**
కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని, మైనర్ బాలికపై జరిగిన లైంగిక దాడి ఘటనలో నిందితుడిని కఠినంగా శిక్షి ంచాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వరక అజిత్ డిమాండ్ చేశారు. కేంద్ర మంత్రి కుమారుడిపై వచ్చిన పోక్సో కేసులో నిష్పక్షపాత విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ సోమవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మంత్రి కుమారుడు మైనర్ బాలికపై అకృత్యానికి పాల్పడినట్లు బాధితులు ఫిర్యాదు చేసినా, ప్రభుత్వం కేసు నమోదు చేయకుండా నిరక్ష ్యం చేయడం సిగ్గుచేటన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఈ కేసును నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నారని, వ్యవస్థలను మేనేజ్ చేస్తూ సామాన్యులకు ఒక నీతి, రాజకీయ నేతలకు ఒక నీతి అన్నట్లుగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా విచారణ జరిపించాలని, నిందితుడికి శిక్ష పడేలా చూడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి మాణిక్యాల వినయ్, ఉపాధ్యక్షులు కోరిమి సంజయ్, నాయకులు మహేష్, స్పందన, కళ్యాణ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఖబడ్ధార్ కందగట్ల...

**- రామ్మూర్తి పై చేసిన తప్పుడు ఆరోపణలను ఖండిస్తున్నాం**




**లక్ష్మీ మ్రదేవిపల్లి, మే 11 ప్రభాతవార్త:**
కామ్రేడ్ ఉప్పర బోయిన రామ్మూర్తి చంద్రన్న నాయకత్వంలోని న్యూ డెమోక్రసీ పార్టీకి రాజీనామా చేసిన మూడు రోజుల తర్వాత రామ్మూర్తిని బహిష్కరిస్తున్నట్టు ప్రకటించడాన్ని ఖండిస్తున్నామని కురసం బుచ్చయ్య, వల్లూరి సుగుణ అన్నారు. సోమవారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ... పార్టీలో లేని వారిని బహిష్కరించడం హాస్యాస్పదం కాదా!!. బహిష్కరణ ప్రకటనలో రామ్మూర్తి పై చేసిన ఆరోపణలు పూర్తిగా అవాస్తవికమైనవి... తన తప్పుడు దోరణులను నిరసిస్తూ మేమంతా ఆ పార్టీ నుండి వైదొలుగుతున్నట్టుగా ప్రకటిస్తున్నా .. తన అరాచక దోరణులు మానుకోకపోతే తగిన విధంగా బుద్ధి చెపుతామని హెచ్చరిస్తున్నాం... సురేందర్ ఏ పార్టీలో కూడా స్థిరంగా ఉన్నవాడు కాదు. దొంగ మాటలు చెప్పి ఆయా పార్టీల నాయకులను నమ్మించి చేరేవాడు.. కొద్దికాలంలోనే ఆయా పార్టీలలో ముసలం పుట్టించి బహిష్కరణకు గురైనవాడు. కొత్తగూడెం లోని ఏ పార్టీ వారు తనను చేర్చుకోకపోతే పెద్ద చంద్రన్నను కూడా నమ్మించి మా పార్టీలో చేరాడు.. పెద్ద చంద్రన్న పై కూడా తీవ్రమైన ఆరోపణలు చేసినవాడే.. అయినను సిగ్గు లేకుండా మా పార్టీలో చేర్చుకున్నాడు. తను చేరిన తర్వాత చంద్రన్న పార్టీలో ఉన్న సభ్యులందరూ పార్టీ నుండి వెళ్లిపోయారు. సైన్యం లేని సర్వ సైన్యాధ్యక్షుడు సురేందర్.. అలాంటి వాడికి చంద్రన్న కొమ్ముగాయటం బాధాకరం.. సభ్యులు లేకుండా రెండు జిల్లాలకు సంయుక్త కార్యదర్శినని సురేంద్ర ప్రకటించుకోవడం దగుల్బాజీ తన కాదా? ఇప్పటికే కార్యకర్తలని ఉద్యమాన్ని లేకుండా చేసుకుంటున్న పెద్ద చంద్రన్న సురేందర్ ను వెనకేసుకొని రావటం.. తప్పుడు ప్రకటనలు ఇప్పించడం బాధ్యత రాహిత్యం కాదా!? సురేందర్ కామ్రేడ్ రామ్మూర్తి పైన తప్పుడు ఆరోపణలు చేయడమే కాకుండా, మహిళ కార్యకర్తపై తప్పుడు అర్థాలు వచ్చే విధంగా ప్రకటన చేసినందుకు ప్రజల సమక్షంలో తగిన బుద్ధి చెబుతామని హెచ్చరిస్తున్నాం... హద్దు మీరి వ్యవహరిస్తే తగిన శాస్తి జరుగుతుందని తెలియజేస్తున్నాం. ప్రజల సమక్షంలో బహిరంగంగా శిక్షలకు గురికావాల్సి ఉంటుందన్నారు.




## జనగణన ఇంటింటి సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి...

**- జిల్లా కలెక్టర్ అంకిత్**



**కొత్తగూడెం, మే 11 ప్రభాతవార్త:**
జనగణన కార్యక్రమంలో భాగంగా సోమవారం నుండి ప్రారంభమైన ఇంటింటి సర్వే అత్యంత కీలకమైన ప్రక్రియ అని, అధికారులు సమన్వయంతో పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదేశించారు. సోమవారం సంబంధిత శాఖల అధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన సర్వే నిర్వహణపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... గృహ గణన ప్రక్రియను ప్రణాళికాబద్ధంగా అమలు చేయాలని సూచించారు. సర్వే ప్రక్రియలో ప్రత్యేక చార్జ్ అధికారులు, సూపర్వైజర్లు క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ చేపట్టి ఎలాంటి లోపాలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతిరోజు సర్వే పూర్తైన అనంతరం వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసి అప్లోడ్ చేయాలని ఆదేశించారు. సర్వే నిర్వహణకు అవసరమైన ఎన్యూమరేటర్ కిట్లు ఇప్పటికే అందుబాటులో ఉన్నాయని, అవసరమైతే అదనంగా మరిన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు.నేటి నుండి ప్రారంభమైన గృహ గణన ప్రక్రియ జూన్ 9వ తేదీ వరకు కొనసాగనుందని తెలిపారు. ఈ కాలంలో ఎన్యూమరేటర్లు ప్రతి ఇంటిని సందర్శించి నిర్దేశిత ఫార్మాట్‌లో వివరాలను నమోదు చేయనున్నారని చెప్పారు. ఇంటి నంబర్, గదుల సంఖ్య, కుటుంబ సభ్యుల పూర్తి వివరాలు, తాగునీరు, విద్యుత్, మరుగుదొడ్లు వంటి కనీస వసతులు, ద్విచక్ర వాహనాలు లేదా కార్ల వివరాలు, మొబైల్ నంబర్ వంటి సమాచారాన్ని సేకరిస్తారని తెలిపారు . ప్రభుత్వ సంక్షేమ పథకాల రూపకల్పన, అభివృద్ధి కార్యక్రమాల అమలు, భవిష్యత్ ప్రణాళికల రూపకల్పనలో ఈ గణాంకాలు కీలకంగా ఉపయోగపడతాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. అధికారులు సమన్వయంతో పనిచేసి జనగణన సర్వేను విజయవంతం చేయాలని సూచించారు.

## మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా యాసారపు నరసింహారావు ఏకగ్రీవంగా ఎంపిక చేయాలని తూము చౌదరి పిలుపు

**లక్ష్మీ మ్రదేవిపల్లి, మే 11 ప్రభాతవార్త:**
లక్ష్మీ మ్రదేవిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవికి యాసారపు నరసింహారావును ఏకగ్రీవంగా ఎంపిక చేయాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు తూము చౌదరి కోరారు. ఈ మేరకు మండలంలోని 31 గ్రామ పంచాయతీల పరిధిలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, తాజా మాజీప్రజాప్రతినిధులతో ఈరోజు లక్ష్మి మ్రదేవిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహించి ఏకగ్రీవ తీర్మానాలు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా తూము చౌదరి మాట్లాడుతూ.. పార్టీ బలోపేతానికి, కార్యకర్తలకు అండగా ఉండటంలో నరసింహారావు మొదటి నుండి క్రియాశీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. ఆయన సేవలను గుర్తించి, తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురామిరెడ్డిని కలిసి నరసింహారావు పేరును ప్రతిపాదించాలని నిర్ణయించినట్లు తెలిపారు. మండలంలోని అన్ని పంచాయతీల కాంగ్రెస్ కమిటీలు యాసారపు.నరసింహారావు అభ్యర్థిత్వానికి మద్దతుగా తీర్మానం చేసి పంపాలని కోరారు. ఈ తీర్మానాల ద్వారా ప్రజల మరియు కార్యకర్తల అభీష్టాన్ని మంత్రికి, ఎంపీకి విన్నవించనున్నట్లు పేర్కొన్నారు. అందరినీ కలుపుకొని పోయే నాయకత్వం లక్ష్మీ మ్రదేవిపల్లి మండలానికి అవసరమని, అందుకే ఏకగ్రీవ ఎంపికకు అందరూ సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తాజా మాజీ ప్రజప్రతినిధులు మిత్రులు శ్రేయోభిలాషులు పాల్గొని నరసింహారావు అభ్యర్థిత్వానికి పూర్తి మద్దతు ప్రకటించారు.

# విద్యార్థుల భవిష్యత్తుకు వెలుగులు నింపుతున్న ఎల్ఈడి దీపాలు

## - స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆధునిక వెలుతురు సౌకర్యాల ప్రారంభం



**బోనకల్,ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల చదువులకు మరింత అనుకూల వాతావరణం కల్పించే దిశగా నాలుగు ఎల్ఈడి లైట్లను సోమవారం ప్రారంభించారు. కళాశాలకు మంజూరైన ఈ ఎల్ఈడి లైట్లను కళాశాల ప్రిన్సిపాల్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో సౌకర్యాలు పెరిగితే గ్రామీణ విద్యార్థులు మరింత ఉత్సాహంతో చదువులో రాణించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. కళాశాల ప్రాంగణంలో సరైన వెలుతురు ఏర్పాటుతో విద్యార్థులు సాయంత్రం వేళల్లో కూడా సౌకర్యవంతంగా చదువుకునే అవకాశం లభిస్తుందని చెప్పారు. విద్య అనేది సమాజ అభివృద్ధికి పునాది అని, ప్రభుత్వ కళాశాలల అభివృద్ధి ద్వారా పేద మరియు మధ్యతరగతి విద్యార్థుల భవిష్యత్తు మరింత బలోపేతం అవుతుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, గ్రామ ఉప సర్పంచ్. బి. కొండ. సిబ్బంది, విద్యార్థులు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు మరిదు శేషు, షేక్ మీరా సాహెబ్, జరుపుల శివకృష్ణ, పాల్గొన్నారు.




# కష్టపడే ప్రతి కార్యకర్తకు గుర్తింపు..

## - నూతన అధ్యక్షుల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో నూతి



**మధిర మే 11 ప్రభాతవార్త:**
కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు తప్పనిసరిగా గుర్తింపు లభిస్తుందని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్ అన్నారు. సోమవారం మధిర నియోజకవర్గ కేంద్రంలో పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మధిర మండల పట్టణ కమిటీ అధ్యక్షులు పదవి స్వీకార కార్యక్రమంలో ఆయన తోపాటు సుడా చైర్మన్ పువ్వాల్ల దుర్గాప్రసాద్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. మండల అధ్యక్షులుగా పారుపల్లి విజయ్ కుమార్ పట్టణ కమిటీ అధ్యక్షులుగా తలుపుల వెంకటేశ్వర్లు చే పదవి స్వీకార ప్రమాణాన్ని నూతి చేయించారు. సందర్భంగా వారిని ఇప్పటివరకు బాధ్యతలు నిర్వహించిన సూరంశెట్టి కిషోర్ ను ఘనంగా సన్మానించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీని గెలిపించడంలో పార్టీ కార్యకర్తల పాత్ర ముఖ్యమైనది అన్నారు. పదేళ్ల అధికారం లేకున్నా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి 9 నియోజకవర్గాల్లో గెలుపును అందించడమే కాక ప్రస్తుత ప్రజా ప్రభుత్వంలో మిత్రపక్షం సిపిఐ తో కలిసి మరో మారుపది స్థానాలను గెలుచుకున్న ఘనత కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులదే అన్నారు. పార్టీ కోసం నిస్వార్థంగా పనిచేసే ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా గుర్తింపు ఉంటుందని అందుకు తామే నిదర్శనమని వారు పేర్కొనడం గమనార్హం. మధిర నియోజకవర్గం లో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క గెలుపుకు అసంచలమైన కృషి నిర్వహిస్తున్న పార్టీ శ్రేణులకు ఆయన అభినందనలు తెలిపారు. నిబద్ధతతో కూడిన విధానాలతో కొత్తగా ఎన్నికైన కమిటీ బాధ్యులు పార్టీ విస్తరణతో పాటు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రతి ఇంటికి చేరేలా విస్తృత ప్రచారాన్ని నిర్వహించాలని అన్నారు. లౌక్యంతో సోదర భావంతో ప్రతి ఒక్కరిని సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని, రానున్న ఎన్నికల్లో గట్టివిక్రమార్కను సీఎంగా, రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చేసే లక్ష్యంతో పనిచేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కర్నాటి రామారావు చిట్టిబాబు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు, ఇలా మాజీ అధికార ప్రతినిధి వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నియోజకవర్గ అధ్యక్షుడు తుమాటి నవీన్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ కోనధని కుమార్ తో పాటు మున్సిపాలిటీ పరిధిలోని డివిజన్ ల ఇన్చార్జీలు పాల్గొన్నారు. పెద్ద ఎత్తున హాజరైన పార్టీ శ్రేణులు నూతనంగా పదవి చేపట్టిన మండల పట్టణ అధ్యక్షులను ఘనంగా సన్మానించారు.

# శానిటేషన్ సిబ్బందికి ఆప్రాన్స్ పంపిణి

**మధిర మే 11 ప్రభాతవార్త:** పసురా గ్రూప్ సంస్థ ఆధ్వర్యంలో మధుర



మున్సిపాలిటీ మధిర మున్సిపాలిటీ శానిటేషన్ సిబ్బందికి సోమవారం ఆఫ్రాన్ దుస్తులను పంపిణీ చేశారు. పసుర అధినేత పబ్బతి రవికుమార్ మున్సిపల్ వైస్ చైర్మన్ కోనధని కుమార్, కమిషనర్ అరిగెల సంపత్ కుమార్, రంగా హనుమంతరావుల చేతుల మీదుగా వీటిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు నకిరికంటి రాజేశ్వరి గారు, దారా నాగార్జున, కాంగ్రెస్ నాయకులు రంగా హనుమంత రావు , కురువెళ్ళ కృష్ణ , కోన జగదీష్ , శానిటరీ ఇన్స్పెక్టర్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# జనగణన ప్రక్రియ దేశ భవిష్యత్తుకు పునాది..

## - జనగణన కార్యక్రమంలో తాసిల్దార్ రాంబాబు

**మధిర మే 11 ప్రభాతవార్త :**
దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న జనగణన ప్రక్రియ దేశ భవిష్యత్తు కు పునాదిగా మారనున్నదని తాసిల్దార్ రాళ్ల బండి రాంబాబు అన్నారు. జనగణన ప్రక్రియ ప్రారంభ కార్యక్రమంలో భాగంగా సిరిపురంలో ఆయన గ్రామ సర్పంచ్ దుంప పద్మ స్థానిక అధికారులతో ప్రజాప్రతినిధులు నాయకులు కలిసి ఇ న్యూమరేటర్ల తో ప్రక్రియ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనగణన, 2027 మొదటి విడత కార్యక్రమం నేటి నుండి జూన్ 9 వరకు కొనసాగుతుందన్నారు. ఈ మొదటి విడత లో ఖిభవనాలు, గణన గృహాలు, కుటుంబాలఖి వివరాలు సేకరిస్తారన్నారు. ఈ జనగణన ద్వారా సేకరించే జనాభా లెక్కల ఆధారంగానే వివిధ శాఖల పురోగతి నివేదికలు, వివిధ అభివృద్ధి కార్యక్రమాలు రూపొందించబడతాయన్నారు. వివిధ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలు అమలుపరచాలన్నా, క్రొత్త పథకాలు రూపొందించాలన్నా ఈ జనాభా లెక్కలే ప్రామాణికంగా ఉంటాయని అన్నారు. ఈ బృహత్తరమైన కార్యక్రమంలో ప్రజలందరూ తప్పని సరిగా పాల్గొనాలని ఎటువంటి సంకోచం లేకుండా తమ వివరాలను సంబంధిత జనగణన అధికారులకు తెలియజేసి, అధికారులకు సహకరించవలసినదిగా తాసిల్దార్ కోరారు.

# శ్రీనిధి డిగ్రీ కళాశాలలో క్యాంపస్ ఇంటర్వ్యూలు

## - 65 మంది విద్యార్థులు ఎంపిక



**మధిర మే 11 ప్రభాతవార్త:**
విద్య బోధనలతో పాటు యువతకు ఉపాధి అవకాశాలు కల్పనకు కృషి చేస్తున్న మధిర శ్రీనిధి డిగ్రీ కళాశాల యాజమాన్యం ఆధ్వర్యంలో సోమవారం క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహించారు. ప్రముఖ కంపెనీలకు చెందిన ప్రతినిధులు వివిధ విద్యార్హతలు కలిగిన విద్యార్థులకు ఉపాధి అవకాశాలను కల్పించేందుకు ఇంటర్వ్యూలను నిర్వహించారు. ఈ క్యాంపస్ డ్రైవ్‌లో డిగ్రీ పూర్తి చేసిన వారితో పాటు డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థులు 105 నంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనగా, ప్రతిభ కనబరిచిన 65 మంది విద్యార్థిని విద్యార్థులు ప్రాథమికంగా ఎంపికైనట్లు కళాశాల అధినేత ఇది అనిల్ కుమార్ నెహ్రూ వెల్లడించారు. విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష ్యంగా కళాశాల తరచూ ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తోందని ఆయన పేర్కొన్నారు. ఇంటర్వ్యూల నిర్వహణలో పాల్గొన్న కంపెనీ ప్రతినిధులు విద్యార్థుల కమ్యూనికేషన్ నైపుణ్యాలు, టెక్నికల్ పరిజ్ఞానం మరియు ఆత్మవిశ్వాసాన్ని అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని ప్రముఖ సంస్థలను కళాశాలకు తీసుకువచ్చి విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తామని కళాశాల యాజమాన్యం తెలిపింది.

# ఇష్టానుసారంగా మండల పంచాయతీ అధికారుల పనితీరు

## - సార్ బాటలోనే కొంతమంది పంచాయతీల కార్యదర్శుల పనితీరు

## - మీటింగ్‌ల పేరుతో మధ్యాహ్నం 12 గంటలకే గ్రామపంచాయతీలకు తాళాలు

**ముదిగొండ, ప్రభాతవార్త మే 11:**
ముదిగొండ మండలంలో గ్రామపాలన వ్యవస్థపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. మండల పంచాయతీ అధికారి పనితీరుపై విమర్శలు వెల్లువెత్తుతుండగా, అదే బాటలో కొందరు గ్రామపంచాయతీ కార్యదర్శులు కూడా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన అధికారులు సమయానికి కార్యాలయాలకు హాజరు కాకపోవడంతో గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉదయం 11 గంటలు దాటినా ముదిగొండ మండల పరిషత్ కార్యాలయంలో మండల పంచాయతీ అధికారి కుర్చీ ఖాళీగా కనిపిస్తుండగా, కొన్ని గ్రామపంచాయతీ కార్యాలయాల్లో కార్యదర్శుల కుర్చీలు కూడా ఖాళీగానే దర్శనమిస్తున్నాయని స్థానికులు చెబుతున్నారు. కార్యాలయాలకు ప్రజలు వచ్చినప్పటికీ సంబంధిత అధికారులు అందుబాటులో లేకపోవడంతో పనులు ఆలస్యమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని గ్రామపంచాయతీలలో మీటింగ్‌ల పేరుతో మధ్యాహ్నం 12 గంటలకే కార్యాలయాలకు తాళాలు వేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. దీంతో ధృవపత్రాలు, పన్నులు, ఇతర పరిపాలనా సేవల కోసం వచ్చిన ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలుస్తోంది. విధులకు ఎప్పుడు రావాలి, ఎప్పుడు వెళ్లాలన్నది కొందరు కార్యదర్శులే నిర్ణయించుకుంటున్న పరిస్థితి నెలకొన్నదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. గ్రామాల్లో కొత్తగా ఎన్నికైన సర్పంచులకు మండల పంచాయతీ అధికారి, కొందరు కార్యదర్శుల వ్యవహారశైలి తలనొప్పిగా మారిందని ప్రజాప్రతినిధులు చెబుతున్నారు. గ్రామస్థాయిలో అభివృద్ధి పనుల అమలులో సమన్వయం లోపిస్తోందని, చిన్నచిన్న పనులు కూడా ఆలస్యమవుతున్నాయని పేర్కొంటున్నారు. నిత్యం గ్రామాల్లో పర్యటిస్తూ తన సిబ్బందిని ప్రజలకు అందుబాటులో ఉంచాల్సిన అధికారే విధులకు సక్రమంగా హాజరు కాకపోవడం పట్ల ప్రజల్లో అసహనం పెరుగుతోంది. గ్రామపంచాయతీ కార్యదర్శుల్లో సమయపాలన లేదంటూ ఆయా గ్రామాల ప్రజలు, ప్రజాప్రతినిధులు బహిరంగంగానే ఆరోపిస్తున్నారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి పలుమార్లు సిబ్బంది పనితీరు మార్చుకోవాలని సూచించినప్పటికీ పరిస్థితిలో మార్పు కనిపించడం లేదని సమాచారం. గ్రామపాలన వ్యవస్థ ప్రజలకు మరింత చేరువ కావాలంటే ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి మండలంలోని గ్రామపరిపాలన విభాగాలను గాడిలో పెట్టాలని ముదిగొండ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



# జిల్లాకు 11 పతకాలు

**కొత్తగూడెం టౌన్, మే 11 ప్రభాతవార్త:**



హనుమకొండలోని జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో నిన్నటితో ముగిసిన తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర త్రో అండ్ జేమ్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అథ్లెట్లు మొత్తం 12 మంది క్రీడాకారులు పాల్గొని 11 పతకాలను కైవసం చేసుకున్నారు. ఇందులో 3 బంగారు పతకాలు, 4 రజత పతకాలు, 4 కాంస్య పతకాలు ఉన్నాయని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ కె. మహీధర్ తెలిపారు. ఈ సందర్భంగా పతకాలు సాధించిన క్రీడాకారులను, అథ్లెటిక్ కోచ్ లు మల్లికార్జున్, నాగేందర్ ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా క్రీడల అధికారి ఎం. పరంధామ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రటరీ కె. సారంగపాణి, జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ అధ్యక్షులు గొట్టపు రాధాకృష్ణ అభినందించారు.

**బంగారు పతక విజేతలు:**



రామవరం కు చెందిన ఎస్.కే. రియాజ్ పాషా – డిస్కస్ త్రో, కొత్తగూడెం చెందిన బి పల్లవి, హేమర్ త్రో, భద్రాచలం చెందిన సిహెచ్ నికిత, డిస్కస్ త్రో బంగా రు పథకాలు.

**రజత పతక విజేతలు:**

పాల్వంచకు చెందిన ఎం. సుభాష్, జావెలిన్ త్రో, రామవరం కు చెందిన ఎస్కే.రియాజ్ పాషా,షాట్ పుట్, కొత్తగూడెం చెందిన సిహెచ్.వేదశ్రీ షార్ట్ పుట్,భద్రాచలం చెందిన సిహెచ్ నికిత జావెలిన్ త్రో, రజత పథకాలు

**కాంస్య పతక విజేతలు:**

అశ్వరావుపేటకు చెందిన తాటి సందీప్,లాంగ్ జంప్ లో కాంస్య పథకం , పాల్వంచకు చెందిన ఎం సుభాష్ షాట్ పుట్ లో, కొత్తగూడెం చెందిన ఐ. జయ సాయి 400 మీటర్లు, మధుప్రియ షాట్ పుట్ లో కాంస్య పథకం గెలుపొందారని తెలిపారు.

# క్రమశిక్షణ, పట్టుదలతో ఉన్నత లక్ష్యాలను చేరుకోవచ్చు...

**- అభ్యర్థులు అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి...**

**- పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో జీఎం షాలేం రాజు**

**రుద్రంపూర్, మే 11 ప్రభాతవార్త:**

క్రమశిక్షణ, పట్టుదల మరియు నిరంతర శ్రమతో ఉన్నత లక్ష్యాలను చేరుకోవచ్చుని, సింగరేణి సంస్థ యువత అభివృద్ధికి ఎల్లప్పుడూ సహకరిస్తుందని కొత్తగూడెం ఏరియా జీఎం షాలెం రాజు అన్నారు. రుద్రంపూర్ సీఈఆర్ క్లబ్ లో ఏర్పాటు చేసిన స్టడీ రూమ్‌లో పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న అభ్యర్థులకు అవసరమైన పుస్తకాల పంపిణీ కార్యక్రమం సోమవారం జీఎం కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా జీఎం షాలెం రాజు చేతుల మీదుగా పుస్తకాలను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అభ్యర్థులు అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని పోటీ పరీక్షల్లో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న అభ్యర్థుల్లో చదువుపై ఆసక్తి పెంపొందించేందుకు, అవసరమైన అధ్యయన వాతావరణాన్ని కల్పించేందుకు ఇటువంటి స్టడీ రూమ్‌లు, పుస్తకాల పంపిణీ కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని అధికారులు అభిప్రాయపడ్డారు. ఈ



సందర్భంగా పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న అభ్యర్థుల అభివృద్ధి కోసం పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడంలో కొత్తగూడెం ఏరియా జీఎం షాలెం రాజు తీసుకున్న ప్రత్యేక చొరవను యూనియన్ నాయకులు కొనియాడారు. అభ్యర్థులకు అవసరమైన అధ్యయన వాతావరణం కల్పిస్తూ వారి భవిష్యత్తు పురోగతికి సింగరేణి యాజమాన్యం అందిస్తున్న సహకారం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా జీఎంతో పాటు ఎస్ఓ టు జీఎం కోటి రెడ్డి, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ ముక్కపాటి వెంకటేశ్వర్లు, పర్సనల్ మేనేజర్ తిరుపతి, (ఏఐటీయూసీ) బ్రాంచ్ కార్యదర్శి వి. మల్లికార్జున రావు, (ఐఎన్‌టీయూసీ) వైస్ ప్రెసిడెంట్ ఎం.డి. రజాక్, (ఐఎన్‌టీయూసీ) పిట్ కార్యదర్శి సాగర్, అధికారులు, పాల్గొన్నారు.

# పెనుగాలికి పెద్దమ్మతల్లి గుడి వద్ద కూలిన మహా వృక్షం

**- సందర్శించిన డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల**

**పాల్వంచ, మే 11 ప్రభాతవార్త:**

శనివారం రాత్రి భారీ పెనుగాలికి, గాలివానకు పెద్దమ్మతల్లి గుడి వద్ద వున్న మహా వృక్షం నేలకూలగా రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ... గత 63 ఏళ్లగా పెద్దమ్మతల్లి దేవాలయం ప్రాంగణంలో వున్న భారీ వృక్షం క్రింద ఎంతో మంది భక్తులు సేద తీరేవారన్నారు. వేప, రావి చెట్లు కలయికతో పెరిగిన మహా వృక్షాన్ని భక్తులు మహత్యం గల వృక్షంగా భావించి పూజలు



చేసేవారన్నారు. అంతటి మహా వృక్షం నేలకొరిగిన ఎలాంటి ప్రమాదం జరగకపోవడం పెద్దమ్మతల్లి మహాత్యానికి నిదర్శనం అని కొత్వాల అన్నారు. ఈ సందర్భంగా కొత్వాల పెద్దమ్మతల్లి దేవాలయంలో జరిగిన పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, సొసైటీ డైరెక్టర్ చౌగాని పాపారావు, బూసి శ్రీను, పాల్గొన్నారు.

# ధరల నియంత్రణలో కేంద్రం విఫలం

**- పెంచిన గ్యాస్, పెట్రోల్ ధరలను వెంటనే తగ్గించాలి**

**కొత్తగూడెం టౌన్, మే 11 ప్రభాతవార్త:**

ధరల నియంత్రణలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ఆకాశాన్ని తాకుతున్న నిత్యావసర ధరలను అరికట్టడంలో పాలకులు నిరక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్ కే ఫహీమ్ విమర్శించారు. నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలను నిరసిస్తూ సోమవారం కొత్తగూడెం పట్టణంలోని రామాటాకీస్ రోడ్డులో సంఘం ఆధ్వర్యంలో ఖాళీ సిలిండర్లతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం సామాన్య ప్రజల సంక్షేమాన్ని విస్మరించి, కేవలం కార్పొరేట్ కంపెనీలకు లాభం చేకూర్చడమే ధ్యేయంగా పనిచేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు రాగానే గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలను భారీగా పెంచి సామాన్యుడి నడ్డి విరిచారని ఆరోపించారు. ఇంధన ధరల పెరుగుదల వల్ల





రవాణా ఖర్చులు పెరిగి పేద, మధ్యతరగతి ప్రజల బతుకులు భారంగా మారాయని పేర్కొన్నారు. తక్షణమే ప్రజా పంపిణీ వ్యవస్థను పటిష్టం చేయాలని, పెంచిన ధరలను ఉపసంహరించుకోవాలని, లేనిపక్షంలో ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ కే ఖయ్యుమ్, పట్టణ నాయకులు మజ్జిగ రణధీర్, జావీద్, కోచెర్ల రాకేష్, రసూల్, యాకుబ్, కొయ్యడ రవి, అజయ్, వినయ్, సంజయ్, విజయ్ కాంత్, చిన్ను, నాగరాజు, ఆశ్రఫ్ పాల్గొన్నారు.





**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

# యువత కోసం "ఫ్యూచర్ రెడీ యూత్"

**- వివేకానంద యువ కేంద్రంలో కెరీర్ మార్గదర్శక కార్యక్రమం**

**కొత్తగూడెం టౌన్, మే 11 ప్రభాతవార్త:**

యువతలో కెరీర్ అవగాహన, వ్యక్తిత్వ వికాసం, ఉద్యోగ సిద్ధత పెంపొందించేందుకు వివేకానంద యువ కేంద్రం ఆధ్వర్యంలో"ఫ్యూచర్ రెడీ యూత్" పేరుతో ప్రత్యేక ఉచిత కెరీర్ మార్గదర్శక కార్యక్రమం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు పాతూరి పాండురంగ విటల్, భూక్య సురేష్ తెలిపారు. డిగ్రీ చివరి సంవత్సరం విద్యార్థులు, ఇటీవల డిగ్రీ పూర్తి చేసిన యువత, నిరుద్యోగ యువత కోసం ప్రత్యేకంగా రూపొందించిన ఈ కార్యక్రమంలో ప్రైవేట్ ఉద్యోగాలు, ప్రభుత్వ ఉద్యోగాలు, పోటీ పరీక్షలు, ఉన్నత విద్య అవకాశాలు, స్వయం ఉపాధి, ఎంట్రప్రెన్యూర్షిప్ పై సమగ్ర అవగాహన కల్పించబడనుందని చెప్పారు. రిజ్యూమ్ తయారీ, ఇంటర్వ్యూ నైపుణ్యాలు, ఉద్యోగ వెబ్‌సైట్ల వినియోగం, కమ్యూనికేషన్ స్కిల్స్, వ్యక్తిత్వ వికాసం వంటి అంశాలపై కూడా ఉపయోగకరమైన సూచనలు అందించబడతాయని, యూపీఎస్సి, ఎస్ఎస్సి, బ్యాంకింగ్, గ్రూప్స్, రైల్వే, డిఫెన్స్ వంటి పోటీ పరీక్షలపై ప్రాథమిక అవగాహనతో పాటు ఉచిత ఆన్‌లైన్ లెర్నింగ్ ప్లాట్‌ఫారమ్‌లు మరియు ప్రభుత్వ విద్యా వనరులపై సమాచారం కూడా అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం మే 13న సాయంత్రం 5 గంటల నుండి 7 గంటల వరకు కొత్తగూడెం బస్ స్టాండ్ ఎదురుగా ఉన్న వివేకానంద యువ కేంద్రంలో నిర్వహించబడుతుంది. కార్యక్రమంలో 90 నిమిషాల ప్రధాన సెషన్ అనంతరం ప్రశ్నలు – సమాధానాల కార్యక్రమం కూడా ఉంటుందని, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు.

# అన్ని ఆరోగ్య కార్యక్రమాలను సక్రమంగా అమలు చేయాలి..

**- డిఎమ్హెచ్ఓ తుకారాం రాథోడ్**

**కొత్తగూడెం, మే 11 ప్రభాతవార్త:**



జిల్లాలో నిర్వహించే అన్ని ఆరోగ్య కార్యక్రమాలను సక్రమంగా అమలు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి తుకారాం రాథోడ్ సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో సోమవారం ప్రోగ్రాం ఆఫీసర్లతో సమావేశం నిర్వహించారు. ప్రతి కార్యక్రమంపై ఫీల్డ్ వైజ్ సూపర్వైజర్లు నిరంతరం పర్యవేక్షణ చేయాలని, అలాగే ప్రోగ్రాం ఆఫీసర్లు కూడా సెషన్లను ప్రత్యక్షంగా పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రతి ఇమ్యునైజేషన్ సెషన్‌లో టీకాలు వేసిన అనంతరం సంభవించే అవాంఛనీయ ఘటనలను ఎదుర్కొనేందుకు ఉపయోగించే ఏఈఎఫ్ఐ కిట్‌ను తప్పనిసరిగా ప్రతి వ్యాక్సినేషన్ కేంద్రంలో అందుబాటులో ఉంచాలని సూచించారు. జిల్లాలోని సూపర్వైజర్లు తమ తమ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో ఫిక్స్‌డ్ టూర్ ప్రోగ్రాం తయారు చేసి జిల్లా కార్యాలయానికి సమర్పించాలని తెలిపారు. సమర్పించని యెడల సంబంధిత సిబ్బందిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు ఇంక్రిమెంట్లు నిలిపివేయబడతాయని హెచ్చరించారు. అదేవిధంగా ఆరోగ్య కేంద్రాలలోని స్టోర్లలో స్టాక్ రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించాలని, అందుబాటులో ఉన్న స్టాక్ వివరాలను డిస్ప్లే బోర్డుపై తప్పనిసరిగా నమోదు చేయాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఆర్టిఐ డేటాను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని తెలిపారు. వీక్లీ ఐరన్ ఫోలిక్ యాసిడ్ సప్లిమెంటేషన్ కార్యక్రమాన్ని ప్రోగ్రాం ఆఫీసర్లు క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని ఆదేశించారు. అలాగే ఐసీడీఎస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే స్నేహ మీటింగ్‌లలో చైల్డ్ మ్యారేజ్‌లు, రక్తహీనత, చైల్డ్ లేబర్ తదితర అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నందున, సంబంధిత మండలాల అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ ప్రసాద్, డాక్టర్ ప్రతాప్ ,డాక్టర్ రాందాస్, డాక్టర్ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల కాంట్రాక్ట్ వ్యవస్థలో జీఓ నెంబర్ 17 రద్దు చేయాలి..

- కలెక్టర్‌కి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కాంట్రాక్టు

## అసోసియేషన్ ఆధ్వర్యంలో వినతి

**ఖమ్మం టౌన్,ప్రభాతవార్త,మే 11:**

రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 17ను తీసుకువచ్చి ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ కాంట్రాక్టర్లకు ప్రభుత్వ రంగంలో ఉన్న అన్ని విద్యా సంస్థలలో అవకాశం లేకుండా చేస్తూ అనేక ఇబ్బందులు గురిచేస్తుందని ,ఎస్సీ,ఎస్టీ బీసీ మైనార్టీ గురుకులకాంట్రాక్టర్స్ అసోసియేషన్ నాయకులు అవేదన వ్యక్తం చేశారు.సోమవారం అసోసియేషన్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు.అనంతరం గ్రీవెన్స్ లో కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ ఎస్సీ,,,మైనార్టీలకు చెందవలసిన వాటను వాళ్లకు కేటాయించకుండా గుజరాత్ రాష్ట్రంలోని మఫ్పత్ లాల్ కంపెనీకి లోపాయికారంగా టెండర్లను అంట పెడుతూ మా జీవితాలతో చెలగాటమాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందించి జీవో నంబర్ 17 ను వెంటనే రద్దు పరిచి ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీలకు టెండర్లలో అవకాశం కల్పించాలని కోరారు.చేవెళ్ల .కామారెడ్డి డిక్లరేషన్ లో ఇచ్చిన మాట ప్రకారం కట్టుబడి ఉండాలని పిలుపునిచ్చారు .అదే విధంగా తెలాంగాణ ర్నాష్ట్రకు చెందిన నాయకులకు మాత్రమే టెండర్ ఇవ్వాలని గత ప్రభుత్వం



మాదిరిగానే టెండర్లను కొనసాగించాలని డిమాండ్ చేసారు .స్థానికవాళ్ళకే క్రాంట్రక్ట్ లు ఇస్తే నిరుద్యోగులకు ఉపాధి చూపెట్టినట్టి అవుతుంది అని అన్నారు .లేనిపక్షంలోని ప్రజా సంఘాలను నాయకులను, అందరిని కలుపుకొని దశలవారీగా పెద్ద ఎత్తున జరుగుతున్న కుట్రలపై అన్యాయంపై ప్రజలకు వివరించి ఉద్యమం చేస్తావని ప్రభుత్వాన్ని హెచ్చరించారుఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ అసోసియేన్ నాయకులు దారా చిరంజీవి, రత్తయ్య, సుధాకర్,మేకల హనుమంతరావు, గొపాల రావు,జయరాజు, లలయ్య, రత్నాకర్, వై వెంకటేశ్వర్లు, రాజు, మధు, రాజేష్, సంతోష్, సురేష్, బాలరాజు,పుల్లయ్య, నర్సయ్య,జర్పుల ప్రసాద్,మేకల క్రిష్ణ,తదితరులు పాల్గొన్నారు.

# మైనర్ బాలికకు న్యాయం చేయాలి

- బండి సంజయ్ కుమారుడిని వెంటనే అరెస్టు చేయాలి
- బండి సంజయ్‌ను కేంద్ర మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలి
- బీఆర్ఎస్ నగర మాజీ అధ్యక్షుడు పగడాల నాగరాజు ఆధ్వర్యంలో ఆందోళన, దిష్టిబొమ్మ దహనం

***ఖమ్మం గాంధీచౌక్,ప్రభాతవార్త,మే 11:***



కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కుమారుడు సాయి భగీరథపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో వెంటనే ఆయనను అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని బీఆర్ ఎస్ ఖమ్మం నగర మాజీ అధ్యక్షుడు పగడాల నాగరాజు డిమాండ్ చేశారు. సోమవారం ఖమ్మం నగరంలో బండి సంజయ్ దిష్టిబొమ్మను దహనం చేస్తూ తీవ్ర నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా దెబ్బతిన్నాయని, అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం బీజేపీ పార్టీ పరస్పరం ఒకరిని ఒకరు కాపాడుకునే రాజకీయాలకు పాల్పడుతున్నాయని మండిపడ్డారు. సాధారణ ప్రజలకు ఒక న్యాయం, అధికార నాయకుల కుటుంబాలకు మరో న్యాయం అమలు అవుతోందని ఆరోపించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో చట్టం ముందు అందరూ సమానులే" అని చెప్పినా, ఇప్పుడు మైనర్ బాలికకు జరిగిన



అన్యాయంపై ప్రభుత్వం మౌనం వహించడం దురదృష్టకరమన్నారు. ఒక మైనర్ బాలిక కుటుంబం ఫిర్యాదు చేసినప్పటికీ కఠినమైన సెక్షన్లు నమోదు చేయకుండా కేసును బలహీనపరిచే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు."బేటీ బచావో – బేటీ పడావో" అంటూ పెద్ద పెద్ద మాటలు చెప్పే బీజేపీ నాయకులు, ఇప్పుడు బాలికల రక్షణ విషయంలో ఎందుకు మౌనం పాటిస్తున్నారని ప్రశ్నించారు. దేశం కోసం, ధర్మం కోసం అంటూ ప్రజలను మోసం చేసే నాయకుల అసలు స్వరూపం బయటపడిందన్నారు.బండి సంజయ్ వెంటనే కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేయాలని, లేకపోతే ప్రధాని ఆయనను పదవి నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. నిందితుడిని కాపాడే ప్రయత్నాలు ఆపి, బాధిత బాలికకు న్యాయం జరిగేలా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మాజీ డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషయ్య, బిచ్చల తిరుమలరావు, మాజీ కార్పొరేటర్ మక్బుల్,జ్యోతి రెడ్డి , మేకల సుగుణరావు, షకీనా, ఎండీవై పాషా, కందాల వీరేందర్, సత్తార్ మియా, కోడి వీరబాబు, చిన్న నాగరాజు, ఉస్మాన్, బలుసు మురళీకృష్ణ, సతీష్ ,కోడిరెక్కల ఫ్రాన్సిస్, తీగల సతీష్ గౌడ్, పోలెపొంగు వెంకట్, పిట్టల తిరుమల్, మైబూబ్, జావిద్, రమేష్, ప్రవీణ్, దేవరకొండ నాగేశ్వరరావు, గుంటి రాజు, పిట్టల హరి, మిర్యాల రమేష్, సత్తి శివకృష్ణ, దోసపాటి మణికంత, ధారా విజయ్ కుమార్, సన్మంతరావు, వెంకట్ లాలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా వినతులను సత్వరమే పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
- ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం మే 11 ప్రభాతవార్త :**

ప్రజలు సమస్యలు తెలుపుతూ సమర్పించిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ జిల్లా అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి ప్రజల అర్జీలను స్వీకరించారు.తల్లాడ మండలం కలకొడిమ గ్రామానికి చెందిన మనుబోలు రామారావు తన ఇంటికి వెళ్లే పంచాయతీ రోడ్డుకి ముళ్ళ కంప వేసి ప్రజా రహదారిని అడ్డగించడం గురించి ఫిర్యాదు చేస్తూ తక్షణ చర్యలు తీసుకోవాలని దరఖాస్తు చేసుకోగా, జిల్లా పంచాయతీ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.మధిర మండలం వెంకటాపురం, వంగవీడు, సిరిపురం గ్రామాలకు చెందిన పలు రైతులు పాలవాగు తర్వాత వచ్చు భగవానుల పురం గ్రామం వెళ్ళు స్టేజి నుండి ఆర్ అండ్ బి రోడ్డు ఎడం ప్రక్కన వరద వెళ్ళుటకు వేసిన పైపులు గత ఏడాది డ్యామేజ్ అయ్యాయని, ఒకవైపు మాత్రమే మళ్లీ పైపులు వేసారని రెండోవైపు పూడ్చివేసారని దానివల్ల వర్షం పడినప్పుడు నీరు వాగు వైపుకు



రావటం లేదని, పాత పైపులు తీయకపోతే తమకు చాలా నష్టం జరుగుతుందని న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, సత్తుపల్లి ఈఈ ఆర్ అండ్ బి కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఖమ్మం పట్టణానికి చెందిన పగిళ్ళ రాము తనకు దివ్యాంగుల కోటాలో మీసేవ సెంటర్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఈడిఎంకు రాస్తూ అవకాశం మేరకు పరిశీలించాలని కలెక్టర్ తెలిపారు. వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఖమ్మం జిల్లా అధ్యక్షులు డి. నాగరాజు ఖమ్మం నగరానికి చెందినటువంటి నిరుపేద దివ్యాంగుల కుటుంబానికి చెందిన పదిమంది దివ్యాంగులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పిడి హౌసింగ్ కు రాస్తూ రెండవ జాబితాలో పరిశీలించి అర్హత మేరకు మంజూరు చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.




# బండి సంజయ్‌పై చర్యలేవి

- బీజేపీ తీరుపై డిసిసి అధ్యక్షులు ఫైర్

**ఖమ్మం టౌన్,ప్రభాతవార్త,మే 11:**

దేశం కోసం ధర్మం కోసం అంటూ అనేక ప్రగల్బాలు పలికే బీజేపీ నాయకులు కేంద్ర హోమ్ శాఖ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరత విషయంలో ఎందుకు స్పందించడం లేదని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మండిపడ్డారు. సోమవారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ...బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ ఒక మైనర్ బాలిక ను పలు సార్లు స్నేహం పేరుతో ఫామ్ హౌస్ కు రప్పించుకొని కూల్ డ్రింక్స్ లో మత్తు మందు కలిపి అత్యాచారానికి పాల్పడ్డ సంఘటనపై బీజేపీ ఇంకా ఎందుకు మౌనంగా ఉంది అని ప్రశ్నించారు. ఇక్కడ హిందు బాలికకు అన్యాయం చేసిన బండి భగీరత పై చర్యలు తీసుకోవడం లో బీజేపీ మౌనాన్ని ఏమనాలి అని అన్నారు. కంచే చేను మేసిన చందంగా కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రిగా ఉన్న బండి సంజయ్ కొడుకు బరితెగించి చేసిన ఈ వికృత క్రీడలో బండి సంజయ్ కు బాధ్యత లేదా అని అన్నారు. బీజేపీ పార్టీ కి, కేంద్ర ప్రభుత్వానికి సమాజం పట్ల బాధ్యత ఉంటే వెంటనే బండి సంజయ్ ను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలి అని డిమాండ్ చేశారు. బండి సంజయ్ కు నీతి, నిజాయితీ ఉంటే ఈ కేసు కొనసాగుతున్నంత కాలం ఆయన ఎంపీ,, మంత్రి పదవికి రాజీనామా చేసి కేసు విచారణ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరిగే విదంగా సహకరించాలి అని సవాల్ విసిరారు.బీజేపీ దేశం కోసం, ధర్మం కోసం చేసే రాజకీయాలు ఈ విషయంలో నిరూపించుకోవాలి అని డిమాండ్ చేశారు.

# ఇండ్ల గణన కార్యక్రమానికి ప్రజలంతా సహకరించాలి

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
- జన గణన 2027లో భాగంగా మే 11 నుండి జూన్ 9 వరకు తొలి దశ
- "ఇండ్ల గణన" నిర్వహప్రజలు అందించే సమాచారం పూర్తిగా గోప్యంగా ఉంచబడుతుంది
- ప్రభుత్వ పథకాలు కోల్పోతామనే అపోహలు అవసరం లేదు

**ఖమ్మం, మే 11, ప్రభాతవార్త :**



జన గణన - 2027 లో భాగంగా తొలి దశ ప్రక్రియ అయిన "ఇండ్ల గణన" కార్యక్రమం జిల్లాలో మే 11 నుండి జూన్ 9 వరకు నిర్వహించబడుతుందని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమం సందర్భంగా ఎన్యుమరేటర్లు ప్రతి గృహానికి వచ్చి కుటుంబ వివరాలను సేకరిస్తారని తెలిపారు. ప్రజలు పూర్తి సరైన సమాచారాన్ని అందించి ఇండ్ల గణన కార్యక్రమానికి సహకరించాలని కోరారు.ఇప్పటికే పొందుతున్న ప్రభుత్వ పథకాలు కోల్పోతామనే అపోహలు అవసరం లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజలు తెలియజేసే వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.సేకరించిన సమాచారం భారత దేశ భవిష్యత్ ప్రణాళికలు రూపొందించడానికి ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. కావున జిల్లా ప్రజలందరూ తమ ఇంటికి వచ్చే ఎన్యుమరేటర్లకు సరైన సమాచారాన్ని అందించి ఇండ్ల గణన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

# పామాయిల్ తోటను దగ్ధం చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

**- ఆదివాసి రైతుకు నష్టపరిహారం చెల్లించాలి**

**- సిపియం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు డిమాండ్**

**అశ్వాపురం,ప్రభాతవార్త, మే 11:**

అశ్వాపురం మండలం కుమ్మరిగూడెం గ్రామానికి చెందిన ఆదివాసి రైతు, తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం నాయకులు పాయంనర్సింహారావు కి చెందిన 4.5 ఎకరాల పామాయిల్ తోట కు నిప్పుపెట్టి దగ్ధం చేసిన వారిపై చట్టపరంగా క్రివినల్ కేసు నమెదుచేసి కఠినచర్యలు తీసుకోవాలని రైతుకు తగిన నష్టపరిహారం ఇప్పించాలని సిపియం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు.సిపియం జిల్లా మండల నాయకత్వంతో కలిసి కాలిపోయిన పామాయిల్ తోటను సందర్శించారు.రైతు కుటుంబాన్ని పరామర్శించారు.ఈ సందర్భంగా సిపియం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పక్కన వున్న పోలం రైతు అత్యంత బాధ్యతా రాహిత్యంగా తోటకు నిప్పుపెట్టారని దీనివల్ల నర్సింహారావు కు నాలుగు లక్షల రూపాయల ఆర్థిక నష్టం జరిగిందన్నారు.సుమారు రెండుసంవత్సాల శ్రమ మెత్తం వృదా అయిందని ఆవేదన వ్యక్తం చేశారు.తోటి రైతు అభివృద్ధి ని చూసి ఓర్వలేక ఇటువంటి దుర్మార్గపు చర్యలకు పూనకొని తోటను కాలబెట్టడం మంచిది కాదన్నారు.పోలిసు,రెవిన్యూ,వ్యవసాయశాఖ,గిరిజన సంక్షేమశాఖ,ఉద్యానవన శాఖ అధికారులు సమన్వయంతో జిరిగిన నష్టంపై సమగ్ర అంచనావేయాలని,బాదిత రైతుకు నష్టపరిహారం ఇవ్వాలని తిరిగి



పామాయిల్ సాగుచేసేందుకు మెక్కలు,డ్రిప్ ఫైపులు నూరుశాతం సబ్సిడి కింద అందజేయాలని సిపియం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కవిటి సభ్యులు అన్నవరపు కనకయ్య,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె.బ్రహ్మాచారి,రేపాకుల శ్రీనివాస్ అమ్మగారిపల్లి మాజిసర్పంచ్ పాయం భద్రయ్య,సిపియం జిల్లా కవిటి సభ్యులు గద్దల శ్రీనివాసరావు,బాదిత రైతు పాయం నర్సింహారావు,సిపియం నాయకులు పాయం విజయ, పాయం జానకమ్మ, పాయం వెంకమ్మ,రైతు సంఘం మండల అధ్యక్షులు బద్ధం శంబిరెడ్డి,పగడాల అశోక్ రెడ్డి, మోకాళ్ళ రమేష్, పాయం దుర్గాప్రసాద్ ,తదితరులు పాల్గొన్నారు.

# భగీరథ సాయి వ్యవహారంపై బండి సంజయ్ రాజీనామా చేయాలి

**- బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పగడాల సతీష్ రెడ్డి**

**పినపాక, ప్రభాతవార్త, మే 11:**

భగీరథ సాయి వ్యవహారంపై కేంద్రమంత్రి బండి సంజయ్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పగడాల సతీష్ రెడ్డి డిమాండ్ చేశారు. మండల పరిధిలోని ఇ బయ్యారం క్రాస్ రోడ్‌లో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పాత్రికేయులు సమావేశంలో ఆయన మాట్లాడుతూ భగీరథ సాయి వ్యవహారంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన ఆయన ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రజలకు నైతిక విలువలు చెప్పే నాయకులు తమ కుటుంబ సభ్యుల వ్యవహారాల విషయంలో సైతం బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలపై ప్రభుత్వం



కఠినంగా స్పందించాలని,చట్టాన్ని అతిక్రమించిన వారిపై రాజకీయ హోదా చూడకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.రాష్ట్రవ్యాప్తంగా మహిళల భద్రతపై ఆందోళనకర పరిస్థితులు నెలకొన్నాయని, మహిళలకు రక్షణ కల్పించడం ప్రభుత్వ ప్రధాన బాధ్యత అని అన్నారు.బాధితులకు న్యాయం జరిగే వరకు బిఆర్ఎస్ పార్టీ తరఫున పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు.కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు వాసు బాబు,భద్రయ్య, రవి శేఖర్ వర్మ,నాజర్ రెడ్డి,కొండేరు రాము, పోలిశెట్టి సత్తిబాబు, జహంగీర్,పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందచేసిన సర్పంచ్

**అశ్వాపురం, ప్రభాతవార్త, మే 11:**

గొందిగూడెం గ్రామపంచాయతీ లో నెలకొని ఉన్న పలు సమస్యల పరిష్కారం కొరకు,గ్రామ అభివృద్ధికి అవసరమైన కనీస వసతుల మంజూరు కొరకు గొందిగూడెం సర్పంచ్ తాటి వెంకటలక్ష్మి ృ భద్రాద్రి జిల్లా కలెక్టర్ అంకిత్ కు జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వినతిపత్రాన్ని అందచేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ లోని పలు సమస్యలపై జిల్లా కలెక్టర్ కు వివరించామన్నారు.ముఖ్యంగా గ్రామ పంచాయతీ ప్రజలకు వేసవి కాలం దృష్ట్యా తాగునీటి ఇబ్బందులు లేకుండా 5 హెచ్ పి మోటార్లు,బోర్లు మంజూరు చేయాలని కోరామని,అదే విధంగా అంగన్ వాడి స్కూల్ లకు ప్రహరీ గోడలు,నూతన అంగన్ వాడి భవనాలు మంజూరు చేయాలని,గ్రామ పంచాయతీ లో నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని,పంచాయతీ లో సిసి రోడ్లు,డ్రైనేజీ నిర్మాణం,అశ్వాపురం నుండి



మొండికుంట కు ఆర్ అండ్ బి రహదారి విస్తరణ లో భాగంగా విద్యుత్ స్తంభాల పునర్నిర్మాణం వంటి అనేక మోలిక వసతుల కల్పన కోసం,గ్రామాభివృద్ధి పనుల కోసం కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందచేశామన్నారు.కలెక్టర్ సత్వరమే స్పందించి సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశారని,సమస్యలపై తక్షణమే స్పందించిన జిల్లా కలెక్టర్ కు గ్రామ పంచాయతీ తరఫున ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు.

# ప్రభుత్వం కల్పించే సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

**- మణుగూరు డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కెప్టెన్ దొడ్డి భద్రయ్య**




**మణుగూరు, ప్రభాతవార్త, మే 11:**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో విద్యా వారోత్సవాలలో భాగంగా సోమవారం మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో మొదటి రోజు కార్యక్రమంలో భాగంగా సమితిసింగారం గ్రామ ఉపసర్పంచ్ గాండ్ల సురేష్, వార్డు సభ్యురాలు మానస కార్యక్రమంప్రారంభించారు.అనంతరం గోడ పత్రికలను, దోస్తు ద్వారా అడ్మిషన్ కరపత్రమును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కెప్టెన్ దొడ్డి భద్రయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కల్పించే సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని వారి భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని సూచించారు మణుగూరు ప్రభుత్వ కళాశాలల అభివృద్ధికి ముఖ్యమంత్రి, స్థానిక ఎమ్మెల్యే పాయం కార్పొరేట్ కళాశాలలకు దీటుగా అనేక రకాల సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కెప్టెన్ దొడ్డి భద్రయ్య, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వాలియా, అధ్యాపకులు డాక్టర్ రమేష్, వీణ, భాస్కరరావు, సాంబమూర్తి, అశోక్ శివ కుమార్, నాగిరెడ్డి, నవీన్ కుమార్, సతీష్, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు




# మణుగూరులో వికసించిన మే పుష్పం...!

**మణుగూరు, ప్రభాతవార్త, మే 11:**



మణుగూరులోని ఎక్స్‌లెంట్ విద్యాసంస్థల అధినేత యూసఫ్ షరీఫ్ నివాసలో వికసించిన మే పుష్పం స్థానికులను ఆకట్టుకుంటోంది. ఎండ తీవ్రత అధికంగా ఉన్న ఈ కాలంలో ప్రత్యేకంగా పూసే ఈ పుష్పం ప్రకృతి అందాలను వెదజల్లుతూ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. వర్షాకాలం ప్రారంభానికి సూచికగా భావించే ఈ మే ఫ్లవర్ ప్రతి ఏడాది ఈ సీజన్‌లో మాత్రమే కనిపించడం విశేషం. తక్కువ కాలం మాత్రమే వికసించే ఈ పుష్పం తన ప్రత్యేక రంగులతో ఆవరణను మరింత అందంగా మార్చింది. ప్రకృతి ప్రేమికులు, స్థానికులు ఈ అరుదైన అందాన్ని ఆస్వాదిస్తున్నారు.

# ఈ నెల 13న జీళ్ళచెర్వు..

**- 14న ఏదులాపురం, రామన్నపేట క్లస్టర్ పరిధిలో ప్రజాదర్బార్ వివరాలు వెల్లడించిన మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి..**

**ఖమ్మం టౌన్,ప్రభాతవార్త,మే 11:**

సామాన్యుల సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలనే సంకల్పంతో తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి చేపట్టిన ప్రజా దర్బార్ కార్యక్రమం పాలేరు నియోజకవర్గంలో విజయవంతంగా జరుగుతోంది. ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే పనిలేకుండా, అధికారులే నేరుగా ప్రజల వద్దకు వచ్చి వినతులు స్వీకరిస్తుండటంతో జనం నుంచి విశేష స్పందన లభిస్తోంది. ఈ నెల 13న బుధవారం, 14న గురువారం మూడు ప్రధాన క్లస్టర్ల పరిధిలో నిర్వహించనున్న ప్రజా దర్బార్ల వివరాలను మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి వెల్లడించారు.బుధవారం జీళ్ళచెర్వులో....ఈ నెల 13న బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు కూసుమంచి మండలం జీళ్ళచెర్వు క్లస్టర్ పరిధిలో ప్రజా దర్బార్ నిర్వహించనున్నారు. గ్రామంలోని స్టార్ గార్డెన్స్ ఎదురుగా ఉన్న మైదానంలో జరిగే ఈ దర్బార్‌కు జీళ్ళచెర్వుతో పాటు పోచారం, తురకగూడెం, నేలపట్ల, అగ్రహారం, కోక్యా తండా, లోక్యా తండా, ముత్యాలగూడెం, చేగొమ్మ, ధర్మతండా, మునిగేపల్లి, కేశవాపురం, కిష్టాపురం గ్రామాలకు చెందిన ప్రజలు హాజరుకావచ్చు.గురువారం ఉదయం ఏదులాపురంలో... మధ్యాహ్నం రామన్నపేటలో....గురువారం ఉదయం 8 గంటలకు ఏదులాపురం మున్సిపాలిటీ క్లస్టర్1 పరిధిలోని 15 వార్డుల (1,2,3,4,5,18,19,20,21,22,23,24,30,31,32) ప్రజల కోసం 22వ వార్డు సత్యనారాయణపురంలోని టీసీవీ రెడ్డి ఫంక్షన్ హాల్‌లో కార్యక్రమం ఉంటుంది.అనంతరం మధ్యాహ్నం 3 గంటలకు రామన్నపేట క్లస్టర్ పరిధిలోని జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణలో దర్బార్ నిర్వహిస్తారు. 1వ డివిజన్ కైకొండాయిగూడెం, 59వ డివిజన్ దానవాయిగూడెం, 60వ డివిజన్ రామన్నపేట ప్రజలు ఇక్కడ తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావచ్చు.వేదికలపైనే పరిష్కారం!..ప్రధానంగా భూ సమస్యలు, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి, పరిష్కార దిశగా తక్షణ చర్యలు చేపట్టాలని ఇప్పటికే మంత్రి పొంగులేటి అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అన్ని శాఖల అధికారులు ఈ వేదికలపై అందుబాటులో ఉంటారు. ప్రజల ప్రతి విన్నపాన్ని నేరుగా పర్యవేక్షి స్తామని, అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం చేస్తామని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు.ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని దయాకర్ రెడ్డి కోరారు.

# పోక్సో కేసులో నిష్పక్షపాత విచారణ జరపాలి: మహిళా కమిషన్‌కు బీఆర్ఎస్ నేతల వినతి

**- బాధిత కుటుంబానికి రక్షణ కల్పించాలని డిమాండ్**
**- కేసును పారదర్శకంగా విచారించాలని విజ్ఞప్తి**
**- ఇల్లందు మాజీ ఎమ్మెల్యే**

**ఇల్లందు అర్బన్, మే 11, ప్రభాతవార్త:**

మైనర్ బాలికపై లైంగిక వేధింపుల ఆరోపణలకు సంబంధించి నమోదైన కేసులో పోక్సో చట్టం కింద నిష్పక్షపాతంగా విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్‌కు బీఆర్ఎస్ మహిళా నేతలు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు నియోజకవర్గ మాజీ శాసన సభ్యురాలు భానోత్ హరిప్రియ నాయక్ పాల్గొన్నారు. కేసు దర్యాప్తును పారదర్శకంగా నిర్వహించి, బాధితురాలి కుటుంబానికి రక్షణ కల్పించాలని వారు డిమాండ్ చేశారు. అలాగే కేసు విచారణలో ఎలాంటి ఒత్తిళ్లు, జాప్యాలు లేకుండా చర్యలు



తీసుకోవాలని మహిళా కమిషన్‌ను కోరారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మహిళా నేతలు సుమిత్రానంద్, తుల ఉమా, హేమా సామల తదితరులు కూడా పాల్గొని బాధిత కుటుంబానికి న్యాయం జరగాలని అభిప్రాయం వ్యక్తం చేశారు.

# కంఠ మహేశ్వర స్వామి ఆలయ ప్రతిష్ట కార్యక్రమం ప్రారంభం

**గుండాల, మే 11 ప్రభాతవార్త:**

గౌడ కులస్తుల ఆధ్వర్యంలో శ్రీ కంఠమహేశ్వర స్వామి సురబాంబ ఆలయ ప్రతిష్ట కార్యక్రమం సోమవారం మండల కేంద్రంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. పూజారులు రాజు గౌడ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు. మండల కేంద్రంలో ప్రధాన పురవీధుల వెంట కంట మహేశ్వర స్వామి, సురబాంబ ,వనం ఎల్లమ్మ, పోతురాజు విగ్రహాలతో ఊరేగింపు నిర్వహించారు. మంగళవారం హోమం, బుధవారం ప్రతిష్ట కార్యక్రమం, బోనాలు సమర్పించు కార్యక్రమం ఉంటాయని కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు



బత్తిని రమేష్, గుండెబోయిన లక్ష్మీ మ్మనారాయణ, తీగల ముఖేష్, యాసారపు సురేష్, మాచర్ల రంజిత్, యాసారపు తిరుపతి, యాసారపు యాకయ్య, మాచర్ల వంశీ, బత్తిని సాయన్న గౌడ సభ్యులు పాల్గొన్నారు.

# జాతీయ ప్రథమ మహాసభలకు ఇల్లందు తరలి వెళ్ళిన మండల నాయకులు

**గుండాల, మే 11 ప్రభాతవార్త:**

ఈ నెల 11,12,13 నా న ఇల్లందు పట్టణంలో జరిగే అఖిల భారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకేఎస్) జాతీయ ప్రథమ మహాసభలకు మండల నాయకులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఏఐయుకేఎస్ భద్రాద్రి జిల్లా నాయకులు ఈసం సింగన్న, మాట్లాడుతూ భారత దేశంలోని 16 రాష్ట్రాల రైతు సంఘాలు ఐక్యమై అఖిలభారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకేఎస్) అనే ఒకే సంఘంగా ఏర్పడి ప్రథమ జాతీయ మహాసభలను జిల్లాలోనీ ఇల్లందు పట్టణంలో మూడు రోజుల పాటు నిర్వహిస్తున్నారని, ఈ మహాసభలకు 16 రాష్ట్రాలకు చెందిన ముఖ్య నేతలు పాల్గొంటారని తెలిపారు. ఈ జాతీయ మహాసభలలో దేశంలోని రైతాంగం ఎదుర్కొంటున్న సంక్షోభాన్ని గురించి చర్చిస్తారని తెలియజేశారు. ప్రభుత్వాలు మారినా రైతుల భవిష్యత్తు మారడం లేదని, కేంద్రంలో రాష్ట్రంలో ఏ ప్రభుత్వమైనా పెట్టుబడిదారులకు కొమ్ముకాస్తున్నాయి అని రైతులను పట్టించుకున్న పాపాన పోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సరైన సమయంలో రైతుల రుమాఫీలు చేయకపోవడం, రైతులు పండించిన




పంటలకు గిట్టుబాటు ధరలు లేకపోవడం, ధాన్యం కొనుగోలులో జ్యాప్యం చేయడం లాంటివి గమనిస్తే రైతాంగాని పై ప్రభుత్వాల నిరక్ష్యం ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చని అన్నారు. ఈ మహాసభకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని వ్యవసాయ శాఖ మాజీ మంత్రి వడ్డే శోభనాద్రిశ్వరరావు ప్రసంగిస్తారని అన్నారు. ఈ మహాసభలకు బయలుదేరిన వారిలో మాస్ లైన్ పార్టీ డివిజన్ కార్యదర్శి ఈసం శంకరన్న, మండల కమిటీ కార్యదర్శి కోరం శాంతన్న, కుమార్ అన్న, ఏఐయుకేఎస్ జిల్లా కమిటీ సభ్యులు తెల్లం రాజు, ఈసం కృష్ణన్న, రియాజ్, టియుసిఐ గుండాల మండల కార్యదర్శి గడ్డం రమేష్, ఎస్కే వసీం పాల్గొన్నారు.

# రైతాంగ సమస్యలపై రేపల్లెవాడ సీసీఐ కేంద్రంలో న్యూడెమోక్రసీ ఆందోళన

**ఇల్లందు అర్బన్ మే 11, ప్రభాతవార్త:** సీసీఐ కేంద్రాల్లో మొక్కజొన్నలను కొనుగోలు చేయాలని,ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోతున్న రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ సోమవారం మండలంలోని రేపల్లెవాడ సిసిఐ కొనుగోలు కేంద్రంలో సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు కొక్కు సారంగపాణి, సిపిఐ(ఎంఎల్)న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు ఎండి. రాసుద్దిన్, చల్ల సముద్రం ప్రాంతీయ కమిటీ కార్యదర్శి నరాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సీసీఐ కేంద్రాలలో ఉన్న పంటను వెంటనే కాటాలు పెట్టించి లారీల ద్వారా తరలించాలని, అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలని, కొనుగోలు చేసిన పంటలకు



చెల్లించాల్సిన డబ్బులను రైతాంగానికి మార్క్ ఫెడ్ సంస్థ వెంటనే చెల్లించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో నాయకులు సింగం గురుస్వామి, అనబత్తుల వెంకన్న, టీ.సర్వయ్య, వార్డ్ నెంబర్ మాధవి,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న బ్యాగ్ అప్పగించిన ట్రాఫిక్ పోలీసులు, ఆటో డ్రైవర్

**ఖమ్మం క్రైమ్ ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సర్వారం గ్రామానికి చెందిన మాలోతు మంజుల వైద్యం కోసం ఖమ్మం నగరానికి వచ్చి పాత బస్టాండ్ లో టీఎస్0414697 గల ఆటోలో ఎక్కి శ్రీ చక్ర హాస్పిటల్ కి వెళ్లి చూసేసరికి బ్యాగు ఆటోలో మర్చిపోయినట్లు గుర్తించి సమీపంలోని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ వచ్చి ఆటో పై వున్న గుర్తులతో ఫిర్యాదు చేశారు. ట్రాఫిక్ పోలీసులు పాత బస్టాండ్ వద్ద ఆటో అడ్డాలో వివరాలు సేకరించి ఆటో డ్రైవర్ కు సమాచారం




ఇవ్వండంతో ఆటో డ్రైవర్ బ్యాగ్ ను పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చి మాలోత్ మంజుల కు ట్రాఫిక్ పోలీసుల సమక్షంలో బ్యాగు తో పాటు అందులోని 20 వేల నగదును అప్పగించినట్లు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్ ను, ట్రాఫిక్ సిబ్బందిని ఇన్స్పెక్టర్ అభినందిచారు.




**ఇల్లెందు, గుండాల, టేకులపల్లి**

# క్రియాశీల పోరాటాల ద్వారానే రైతు సమస్యలు పరిష్కారం

**- మోడీ ప్రభుత్వంపై రైతుల సమర గర్జన**

**ఇల్లందు, మే 11, ప్రభాతవార్త:** క్రియాశీల పోరాటాల ద్వారానే రైతు




సమస్యలు పరిష్కారమని, మోడీ ప్రభుత్వంపై రైతుల సమర గర్జన పూరించేందుకు సిద్ధంగా ఉన్నారని ఏఐయుకెఎస్ జాతీయ నాయకులు ప్రదీప్ సింగ్ ఠాగూర్, సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు లు అన్నారు. సోమవారం ఇల్లందులోని జెకె కాలనీ సింగరేణి స్కూల్ క్రీడా మైదానం (బ్లాక్ డైమండ్ స్టేడియం) లో ఏఐయుకెఎస్ జాతీయ మొదటి మహాసభలు నిర్వహించారు. ముందుగా గోవింద్ సెంటర్ ఫారెస్ట్ గ్రౌండ్ వద్ద నుంచి జెకె కాలనీ సింగరేణి స్కూల్ క్రీడా మైదానం (బ్లాక్ డైమండ్ స్టేడియం) వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో వారు మాట్లాడుతూ పాలకుల నయవంచనకు గురైన వ్యవసాయ రంగం తీవ్రమైన సంక్షోభాన్ని ఎదుర్కొంటుందన్నారు. రైతులు పండించిన పంటలకు కనీసం మద్దతు ధర ఇవ్వాలని వ్యవసాయ పంటల సమగ్ర ఖర్చుల ప్రాతిపదికన (సి2 +50 ) ఎమ్మెస్పి నిర్ణయించాలని, గ్యారెంటీ చట్టం చేయాలని కోరారు. ప్రస్తుతం దేశంలో గుత్తపెట్టుబడిదారి కార్పొరేట్ అనుకూల పాలన నడుస్తుందని, ప్రజలను నిరంకుశంగా అణచివేసి హక్కులను అరిస్తున్నారని, ఈ ఫాసిస్టు పాలనకు వ్యతిరేకంగా ఉద్యమించాల్సిన అవసరం దేశ ప్రజలపై ఉందని తెలిపారు. దేశంలో నరేంద్ర మోడీ మాటల గారడి నడుస్తుందని, అది ప్రజా వంచనతో కూడుకొని ఉందని ఆరోపించారు. ముఖ్యంగా దేశ ప్రజల అందరికీ ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేసే కుట్రలకు పూనుకోవటం దారుణమని అగ్రహం వ్యక్తం చేశారు. వ్యవసాయంలో ప్రతి మొక్కజొన్న, వరి, గోధుమ లాంటి పంటల్లో స్వయం సమృద్ధి చెందిన దేశం భారతదేశం అని పేర్కొన్నారు. ఒకవైపు స్వావలంబన, స్వాతంత్రం,సార్వభౌమత్వం అంటూ గంభీర ఉపన్యాసాలను దంచే మోడీ ట్రంప్ విషమ షరత్తులకు లొంగి అమెరికా నుండి వ్యవసాయ ఉత్పత్తులను ఎలాంటి ఆటంకం లేకుండా దేశ వ్యవసాయ రక్షణాత్మక చర్యలను ఉపసంహరించు కోవాలనుకోవడం సిగ్గుచేటు మండిపడ్డారు. బీజేపీ మతోన్మాద దురహంకార విధానాల్ని కొనసాగిస్తుందని తెలిపారు. ప్రజలను మత ప్రాతిపదికన మెజారిటీ, మైనారిటీలను రెండుగా విభజించారని విమర్శించారు. చాలామంది ప్రజలు ఉపాధి కోల్పోతూ నిరుద్యోగులుగా మారారని, యువతకు మతం మత్తు మందును ఎక్కించి మళ్లీ మళ్లీ అధికారంలోకి రాగలుగుతున్నారని, సర్వ రంగాలను వినాశనానికి గురి చేస్తూ ధనిక, పేద తారతమ్యాలను పెంచుతూ పోతున్నారని ఆరోపించారు. దేశంలోని రాజ్యాంగబద్ధ సంస్థలను జేబు సంస్థలుగా మార్చుకొని ప్రశ్నించే వారిని అణచివేసే కుట్రలకు పాల్పడుతున్నారని విమర్శించారు. ప్రజాస్వామ్యం రాజ్యాంగం పేరుకే ప్రస్తావిస్తున్నారని, అవినీతి కార్పొరేట్ల పాలన నడుస్తుందన్నారు. ఈ సమావేశంలో ఏఐయుకేఎస్ జాతీయ కన్వీనర్ కెచ్చల రంగారెడ్డి, మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, సిపిఐ ఎంఎల్ మాస్ లైఫ్ రాష్ట్ర నాయకురాలు కట్టా రమ, ఏఐయుకేస్ ఆల్ ఇండియా కన్వీనర్ విమల్ త్రివేది, ఆహ్వాన సంఘం అధ్యక్షుడు తుమ్మలపల్లి ప్రసాద్, ఏఐయుకెఎస్ ఆల్ ఇండియా కన్వీనర్ కృష్ణ, నాయకులు పాయం చిన్న చంద్రన్న, కృష్ణ గోగోయ్ (అస్సాం), ఎస్ కె గౌస్, బి రాము, ముద్దా బిక్షం, చంద్ర అరుణ, ఎం కృష్ణ, నాయిని రాజు, బుర్ర వెంకన్న, అమర్లపూడి రాము, మల్లీదు నాగేశ్వరరావు, కట్టయ్య, చిర్ర సూరి, మైదుల పాణి తదితరులు పాల్గొన్నారు.



## తల్లాడలో మజ్జిగ ప్యాకెట్లు పంపిణి

**తల్లాడ, మే 11, (ప్రభాతవార్త**

మండల కేంద్రమైన తల్లాడలో సోమవారం ఎన్టీఆర్ సేవా సమితి ఆధ్వర్యంలో సేవా సమితి జిల్లా అధ్యక్షులు నున్నా నాగేశ్వరరావు ఆదేశాల మేరకు, జూనియర్ ఎన్టీఆర్ యువసేన తల్లాడ మండల అధ్యక్షులు



నారపోగు విజయ్ ఆధ్వర్యంలో తల్లాడ ప్రాథమిక ఆరోగ్య హాస్పటల్, బస్టాండ్ సెంటర్లలో ప్రయాణీకులకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమాన్ని మండల వైద్య అధికారి ప్రత్యూష ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూనియర్ ఎన్టీఆర్ జన్మదినం ఈ నెల 20న ఏర్పాటు చేస్తున్నామని ముందస్తుగా ఈ మజ్జిగ ప్యాకెట్లను పంపిణి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. రెండు మూడు రోజుల్లో రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ తిమోతి, కంట్రోలర్ లాలయ్య, నాయకులు నారపోగు ప్రసాద్, రేగళ్ళ శ్రీనివాసరావు, అజయ్, గంగా, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతనకల్‌లో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

**తల్లాడ, మే 11, (ప్రభాతవార్త**

ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో అశ్వారావుపేట వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ జే. హేమంత కుమార్, డాక్టర్ ఏ. శ్రీజన్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని నూతనకల్ లో సోమవారం రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల డీన్ మాట్లాడుతూ రాబోయే వానాకాలం సాగుకు



రైతులు సమాయత్తం కావాలని సూచించారు. డాక్టర్ ఏ. శ్రీజన్ మాట్లాడుతూ మార్కెట్‌లో గిరాకి ఉన్న వరి రకాలతో పంటలను సాగు చేయడం ద్వారా అధిక లాభాలు పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో గంగదేవిపాడు పిఏసిఎస్ ఛైర్మన్ టి. వీరభద్రరావు, ఏఓ ఎండి. తాజుద్దీన్, ఎంపిడిఓ ఏ. శ్రీధర్‌రాజు, నూతనకల్ సర్పంచ్ టి. శ్రీదేవి, రమేష్, వెంగన్నపేట సర్పంచ్ బి. మౌనిక బాలకృష్ణ, ఏఈఓ ఆర్. త్రివేణి వినోద, పంచాయితీ కార్యదర్శి ఎస్. రాంబాబు పాల్గొన్నారు.

## ఔదార్యం చాటుకున్న ప్రవాస భారతీయుడు

### దివ్యాంగుడికి ఎలక్ట్రికల్ బైక్ బహుకరణ

**తల్లాడ, మే 11, (ప్రభాతవార్త**

దివ్యాంగుడిని ఆదుకోవడం కోసం ప్రవాస భారతీయుడు తొండపు సైదేశ్వరరావు చేసిన సహకారం మరువలేనిదని అంజనాపురం సర్పంచ్ నలగొర్ల రాధా, ఉప సర్పంచ్ కేతినేని చలపతిరావు కొనియాడారు. 25 సంవత్సరాల క్రితం రెండు కాళ్ళు కోల్పోయిన అంజనాపురంకు చెందిన దివ్యాంగుడు ఆదూరి నాగేశ్వరరావుకు ఎలక్ట్రికల్ బైక్‌ను బహుకరించడం మంచి పరిణామం అని కొనియాడారు. అంజనాపురంలో జరిగిన కార్యక్రమంలో ఈ మేరకు వారు బైక్‌ను అందజేసి ఉదారతను చాటుకోవడంతో అభినందించారు. ఈ కార్యక్రమంలో కేతినేని వెంకట రామారావు, నరేష్, కిన్నెర వెంకటేశ్వర్లు, అఖిల్, బంటి పాల్గొన్నారు.



## నియోజకవర్గ అభివృద్ధి నా ప్రధాన ధ్యేయం

**అశ్వరావుపేట అర్బన్ మే 11 (ప్రభాతవార్త**

అశ్వారావుపేట నియోజకవర్గ ప్రజల సంక్షేమం అభివృద్ధి నా ప్రధానమని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పేర్కొన్నారు సోమవారం



హైదరాబాద్‌లోని తెలంగాణ సచివాలయంలో పలు శాఖల అధికారులను కలిసి నియోజకవర్గానికి సంబంధించిన ముఖ్యమైన అంశాలపై వినతి పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా పంచాయతి రాజ్ గ్రామీణా భివృద్ధి శాఖ కమిషనర్ డి. దివ్య ని కలిసి గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధి పంచాయతీల సమస్యలు అంగన్వాడి సమస్యలు తదితర అంశాలపై వినతిపత్రాన్ని అందజేశారు అదేవిధంగా సచివాలయంలోని ముఖ్యమంత్రి సహాయనిధి విభాగాన్ని సందర్శించిన ఎమ్మెల్యే అశ్వారావుపేట నియోజకవర్గంలోని అనారోగ్య బాధిత కుటుంబాల నుంచి వచ్చిన 129 దరఖాస్తులను సంబంధిత అధికారులకు అందజేశారు.

## ఈరోజు విద్యుత్ సరఫరా లో అంతరాయం

**వైరా టౌన్ 11 (ప్రభాతవార్త)**

వైరా మున్సిపాలిటీ పరిధిలోని మంగళవారం, వైరా సబ్ స్టేషన్, టౌన్ 1 ఫీడర్ లో మరమ్మత్తుల కారణంగా ఉదయం 07.30గం.ల నుండి 09.30 గం.ల వరకు ఎం ఆర్ ఓ ఆఫీసు, మధిర రోడ్డు, సాయి బాబా టెంపుల్, సత్రం బజార్, ఎం పి డి ఓ ఆఫీసు, గవర్నమెంట్ హాస్పిటల్, బాలాజీ నగర్, రేచర్ల బజార్, వాసవి థియేటర్, గాంధీ చౌక్ ప్రాంతాలలో విద్యుత్తు సరఫరా లో అంతరాయం కలుగును. కావున గృహ, వాణిజ్య, ఇతర విద్యుత్ వినియోగదారులు, అందరు కూడా విద్యుత్ శాఖ వారికి సహకరిచగలరు మనవి.

## వేసవి శిబిరాన్ని ని ప్రారంభించిన ఎంఈఓ స్థానిక సర్పంచ్

**కారేపల్లి మే 11 (ప్రభాతవార**

సింగరేణి మండల కేంద్రంలో గల తెలంగాణ మోడల్ స్కూల్ నందు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా 15 రోజుల వేసవి శిబిరాన్ని ఎంఈఓ జయరాజు స్థానిక సర్పంచ్ మేదరి టోనీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ఈ క్యాంపు నందు ఈ 15 రోజులు ఆటలు డాన్సులు పాటలు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలకు నైపుణ్యం గల టీచర్ల చే నేర్పించడం జరుగుతుంది. అన్నారు. ఈ అవకాశాన్ని మండలంలోని అన్ని పాఠశాలల విద్యార్థులు ఉపయోగించుకోవాలని విజ్ఞప్తి చేశారుఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పెద్దమ్మ భాగ్యలక్ష్మి వార్డు మెంబర్ రావుల రాజశేఖర్, స్కూల్ ప్రిన్సిపల్ ప్రేమ్‌స్కూల్ విద్యాపకులు, స్టూడెంట్స్ తల్లి తండ్రులు తదితరులు పాల్గొన్నారు.







## సమ్మర్ క్యాంప్ ప్రారంభించిన ఎంఈఓ

**దమ్మపేట రూరల్ మే 11 (ప్రభాతవార్త :**

దమ్మపేట పి ఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో సమ్మర్ క్యాంపు ను ఎంఈఓ జగపతి, ఇంచార్జ్ హెచ్ఎం పి. రాంబాబు



ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమ్మర్ క్యాంపులో ఇండోర్ గేమ్స్, కరాటే, కంప్యూటర్, యోగ, సంగీతం, నృత్యం వంటి కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. 15 రోజులు పాటు ఈ క్యాంపు నిర్వహించడం జరుగుతుందని విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పిడి టి. మల్లేశ్వరరావు, కరాటే మాస్టర్ వెంకన్న బాబు, కంప్యూటర్ ఇన్స్ట్రక్టర్ బిపిన్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## చోరీ ఘటనపై లిఖిత పూర్వక ఫిర్యాదు చేయాలి

**దమ్మపేట, మే 11 (ప్రభాతవార్త:**

దమ్మపేట గ్రామ పంచాయతీలో ఇటీవల కాలంలో చోటుచేసుకుంటున్న అవినీతి ఆరోపణలు, అలాగే గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరిగిన చోరీ ఘటనపై సమగ్ర స్థాయిలో విచారణ జరిపించాలని కోరుతూ గ్రామ



వార్డ్ సభ్యులు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం లిఖితపూర్వక ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వార్డ్ సభ్యులు మాట్లాడుతూ పంచా యతీలో జరుగుతున్న అనుమానాస్పద వ్యవహారాలు, చోరీ ఘటన వెనుక ఉన్న అసలు నిజాలను వెలుగులోకి తీసుకురావాలని, దమ్మపేట గ్రామ పంచాయతీ పరిపాలనను కాపాడాలని, గ్రామ ప్రజలకు పూర్తి స్థాయిలో వాస్తవాలను వెల్లడించాలని జిల్లా కలెక్టర్‌ను కోరినట్లు తెలిపారు. ప్రజా ధనానికి గ్రామ అభివృద్ధికి సంబంధించిన అంశాల్లో ఎలాంటి అవకత వకలు జరిగినా వాటిపై కఠిన చర్యలు తీసుకోవాలని, బాధ్యులపై తగిన చట్టపరమైన చర్యలు చేపట్టాలని వార్డ్ సభ్యులు తమ ఫిర్యాదులో పేర్కొన్నారు.

## ఊట్లపల్లిలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల కార్యక్రమం

**అశ్వారావుపేట రూరల్, మే 17 (ప్రభాతవార్త:**

వ్యవసాయ కళాశాల అశ్వారావుపేట అసోసియేట్ డీన్ డాక్టర్ హేమంత్ కుమార్ ఆధ్వర్యంలో మండలంలోని ఊట్లపల్లి గ్రామంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని ననిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆత్మ చైర్మన్ సుంకపల్లి వీరభద్రరావు పాల్గొని రైతులు వ్యవసాయ శాస్త్రవేత్తలు చెప్పినట్లుగా భూసార పరీక్షలు చేయించుకొని, యూరియా వాడకం తగ్గించి, అవసరం మేరకు యూరియాని రసాయన ఎరువులను వేసుకొని నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. తద్వారా మనందరి ఆరోగ్యం కూడా మెరుగుపడుతుందని, నీరు నేల కాలుష్యాన్ని తగ్గించవచ్చని తెలియజేశారు. తదుపరి కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ ఐ వి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఆయిల్ పాము మరియు మామిడిలో యాజమాన్య పద్ధతులను మరియు సేంద్రియ వ్యవసాయ పద్ధతులను గురించి వివరించారు. అలాగే అధిక రసాయనాలని వాడకూడదని, మల్చింగ్ విధానాన్ని అవలంబించి నీటి వాడకాన్ని తగ్గించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## అంగరంగ వైభవంగా జరిగిన ధ్వజస్తంభ గ్రామదేవతల ప్రతిష్ట

*కారేపల్లి మే 11 ప్రభాతవార్త*

సింగరేణిమండలం అ ప్పాయి గూడెం గ్రామపంచాయతీ పరిధిలో బిక్య తండా గ్రామంలో సోమవారం రామాలయం ధ్వజస్తంభం గ్రామదేవతల ప్రతిష్ట ఉత్స వాలు గ్రామ పెద్దలు అజ్మీర బిచ్చ నాయక్ వాంకుడోత్ రాములు ల ఆధ్వర్యంలో కనుల పండుగగా నిర్వహించారు. ఉదయం నుంచి ఆలయంలో గణపతి పూజ, ప్రత్యేక చండీ రుద్రహోమాలు మహాలక్షి ్మ హోమాలు సువాసీనులచే సహస్ర కుంక మార్చిన జలాధివాస క్షీ రాదివాస ధాన్యాదివాస పుష్పాదివాస సయ్యాధివాసా, కార్యక్రమాలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వేద పండితులు బి వాసుదేవ శర్మ బి భరద్వాజ శర్మ ఎన్ నాగేంద్ర శర్మ రోహిత్ శర్మల తోపాటు పలువురు పూజారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. నిర్వహించి భక్తులు సందడి చేశారు. వేద పండితుల వేదమంత్రాల నడుమ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని ఉత్స వ కమిటీ ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని చిన్న, పెద్ద అని తేడా లేకుండా ప్రతి ఒక్కరూ ప్రతిష్ట కార్యక్రమానికి పాల్గొని మొక్కులుచెల్లించుకున్నారు. ఎండ వేడిమిని సైతం లెక్కచేయకుండా మహిళలు ముత్యాలమ్మ విగ్రహాన్ని మోసుకెళ్లి ప్రతిష్ట కార్యక్రమాల్లో పాల్గొన్నారు. గ్రామదేవతల విగ్రహాల ప్రతిష్ట అనంతరం పూర్ణాహుతి కార్యక్రమంతో ఉత్స వాలు ముగిశాయి. ఆలయ ప్రాంగణంలో కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని మండల బి ఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి అజ్మీర వీరన్న ప్రారంభించారు




## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి.

**ఏన్కూరు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రమును సందర్శన.**

**భద్రాచలం అదనపు వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సైదులు.**

*ఏన్కూ్ రు, మే 11, ప్రభాత వార్త*

:ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని భద్రాచలం అదనపు వై ద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సైదులు అన్నారు.మండల కేంద్రమైన ఏనుకూరులోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన సందర్శించి రోగులకు అందుతున్న వైద్య సేవలు, మందుల నిల్వలు,ఆసుపత్రి పరిసరాల పరిశు భ్రతను ఆయన పరిశీలించారు.ఆసుపత్రిలోని రిజిస్టర్లు,రికార్డులు,మరియు వ్యాక్సి న్ నిల్వలను ఆయన తనిఖీ చే శారు.వైద్యులు,సిబ్బంది సమయపాలన,మరియు పనితీరును ఆయన సమీక్షి ంచారు.సమగ్ర అత్యవసర ప్రసూతి మరియు నవజాతి సంరక్షణ గది,బర్త్ వెయిటింగ్ హాల్ ను సందర్శించారు.ఏ.ఎన్.సి క్లిని క్ ప్రోగ్రాంలో ఆయన పా ల్గొన్నారు.గర్భిణీ మహిళలు అన్ని పరీక్షలు చేయించుకోవాలని యం.సి.పి కార్డు నందు నమోదు చేయించుకోవాల ని ఆయన కోరారు.గర్భిణీ మహిళలు తీసుకోవలసిన పోషకాహారం గురించి ఆయన మహిళలకు ఆయన వివరిం చారు.గర్భిణీ మహిళలు ఆరోగ్యవం తమైన బిడ్డకు జన్మనిచ్చేందుకు..గర్భధారణ సమయంలో పౌష్టి కాహారం తీసు కోవడం చాలా ముఖ్యమని ఆయన తెలిపారు. ఆకుకూరలు, కూరగాయలు: ఫోలిక్ యాసిడ్,ఐర న్ మరియు విట మిన్లు ఎక్కువగా ఉండే బచ్చలి కూర,కరివేపాకు,మునగాకు వంటి ఆకుకూరలను ప్రతిరోజు ఆహారంలో భాగం చే సుకోవాలన్నారు.పాలు,పాల ఉత్పత్తులు: ప్రతిరోజు 200 ఎమ్ ఎల్ పాలు,పెరుగు లేదా పన్నీరు తీసుకోవడం ద్వా రా కాల్షియం,ప్రోటీన్ లభిస్తుంది,ఇది శిశు ఎముకల అభివృద్ధికి,తల్లి ఆరోగ్యానికి అవసరమన్నారు.ప్రోటీన్ ఆహార ము: పప్పులు, మొలకెత్తిన విత్తనాలు,(శనగలు,పెసలు) గుడ్లు,పప్పు దినుసులు రోజువారి ఆహారములో తప్పని సరిగా ఉండాలన్నారు.పండ్లు: అరటి పండ్లు,దానిమ్మ,సిట్రస్ జాతి పండ్లు(నిమ్మ,నారింజ) తీసుకోవడం ద్వారా వి టమిన్లు ఖనిజ లవణాలు అందుతాయి అన్నారు.డ్రైఫ్రూట్స్ ,గింజలు: బాదం,జీడిపప్పు,నువ్వులు బెల్లంతో తీసు కోవడం మంచిదని,ఇవి ఐరన్ కాల్షియంను అందిస్తాయన్నారు.అదే విధంగా మండలంలోని 21 మంది ఆర్ఎంపీల తో సమావేశం ఏర్పాటు చేశారు.ఆర్ఎంపీలు అందరూ బయో మెడికల్ వేస్టేజ్ బీన్స్ ను తప్పకుండా వాడాలని ఆ యన సూచించారు.బయో మెడికల్ వేస్టేజ్ లో మొత్తం మూడు రకాల బీన్స్ ఉంటాయని ఏబీఎన్ లో ఏ రకమైన వే స్టేజ్ వేయాలో ఆయన వివరించారు.ఎల్లో కలర్ డస్ట్ బిన్ నందు..గాజు గుడ్డలు,శరీరద్రవాలు,రక్తపుసంచులు,గడు వు తీరిన మందులు వేయాలని ఆయన సూచించారు.రెడ్ కలర్ బిన్ నందు..సిలోన్ బాటిల్స్,ప్లాస్టిక్ సంచులు వే యాలని,బ్లూ బిన్ నందు..గాజు సీసాలు,ఇన్ ప్లాంట్ వేయాలని,వైట్ బిన్ నందు..సర్జికల్ బ్లేడ్స్,పగిలిన గాజు సీసా ముక్కలు,షార్ప్ వస్తువులను దానిలో వేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వై ద్యాధికారులు నంద్యాల బాలకృష్ణ,నంబూరి నాగమణి,హెల్త్ సూపర్ వైజర్లు గోపాలకృష్ణ,పద్మ,పు ష్పరాణి,జయ కుమారి,హెల్త్ అసిస్టెంట్ దుర్గాప్రసాద్,ల్యాబ్ అసిస్టెంట్ ఉప్పెర్ల వెంకటరమణ,స్టాఫ్ నర్స్ వేదమణి,సిబ్బంది,గర్భిణీ మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## కామేపల్లి లో పండుగ వాతావరణం లో విద్యా వారోత్సవాలు

**కొత్త లింగాలలో భవిత కేంద్రాన్ని ప్రారంభించిన రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి**

**ఆర్ఓ ప్లాంట్ ను ప్రారంభించిన కామేపల్లి సర్పంచ్ అజ్మీర బుల్లి**

*కామేపల్లి, మే 11 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా విద్యా వారోత్స వాలను సోమవారం పం డుగ వాతావరణం లో ఆరంభించారు. తొలిరోజు ఫౌండేషన్ డే కార్యక్రమాలను షెడ్యూల్ ప్రకారం ఘనంగా నిర్వహించా రు.కొత్త లింగాల ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో భవిత కేంద్రాన్ని తెలంగాణ రాష్ట్ర రైతు కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి ప్రారంభించారు.కొమ్మినేపల్లి పాఠశాలలో ప్రీప్రైమరీ విభాగాన్ని సర్పం చ్ దారావత్ అనురాధ, ఉప సర్పంచ్ మేకల మల్లికార్జునరావు ప్రారంభించారు.అదే విధంగా కొమ్మినేపల్లి ఉన్నత పాఠశా లలో సమ్మర్ క్యాంప్ను కూడా వారు ప్రా రంభించారు.విద్యార్థుల ప్రతిభాభివృద్ధికి ఈ కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరంగా ఉండనున్నాయని తెలిపారు.కామేపల్లి ప్ర భుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆర్వో ప్లాంట్ను సర్పంచ్ అజ్మీర బుల్లి హరినాయక్,ఉపసర్పంచ్ అజ్మీర నాగమ ణి, తాసిల్దార్ సిహెచ్ సుధాకర్, ఎంపీడీ వో జీ రవీందర్, ఎంఈఓ జీ.వెంకట్, హెచ్ఎం ఏ.శైల ప్రారంభించారు.ఆయా కార్యక్రమాలలో కొత్త లింగాల సర్పంచ్ ఇట్ట శ్రీనివాసరావు,ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు, సీఆర్పీలు, విద్యార్థులు,మాజీ ఎంపీటీసీలు రామ్ రెడ్డి జగన్నాథ్ రెడ్డి, నల్లమోతు లక్ష్మయ్య, గింజల నరసింహారెడ్డి, మద్దినేని రమేష్ బాబు, అజ్మీర రాందాస్ నాయక్, దొడ్ల వేణు, దుండిగల శబరినాథ్, కొర్ర రాము లు, భూక్య సీతారాములు పాల్గొన్నారు. విద్యా వారోత్స వాల సందర్భంగా నిర్వహిం చిన కార్యక్రమాలు విద్యాభివృద్ధికి,విద్యా ర్థుల సంక్షేమానికి దోహదపడనున్నాయని అధికారులు పేర్కొన్నారు.



## ముచ్చర్ల రైతు గిడ్డంగిని పరిశీలించిన ఇల్లందు మార్కెట్ కమిటి చైర్మెన్ బానోత్ రాంబాబు

*కామేపల్లి, మే 11 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలానికి చెందిన రైతులు పండించిన మొక్కజొన్నలు ఆకాల వర్షాల తో నష్టపోకూడదు అనే ఉద్దేశంతో ఇల్లం దు శాసన సభ్యులు కోరం కనకయ్య ఆదే శాల మేరకు వ్యవసాయ అధికారుల చొర వతో ముచ్చర్ల గ్రామంలోని గిడ్డంగిలో ప్రా రంభం అయిన మొక్క జొన్నల నిలువ ప్రక్రియను ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు సోమ వారం పరిశీలించారు.స్థానిక రైతులతో ముచ్చటించి,త్వరిగత నిలువ ప్రక్రియ పూర్తి చేయాలని స్థానిక అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో కామేపల్లి సొసైటి చైర్మెన్ పుచ్చకాయల వీరభద్రం, జిల్లా కాంగ్రెస్ నాయకులు తోటకూరి శివయ్య, పత్తే మహ్మద్, ఏపూరి మహేందర్ కుమార్,గుజ్జర్లపుడి రాంబా బు,స్థానిక నేతలు పాల్గొన్నారు.






## తెలంగాణలో 10 సంవత్సరాలు కాంగ్రెస్ దే అధికారం

**బిజెపి అధికారంలోకి రాదు**

**పీసీసీ జనరల్ సెక్రెటరీ కట్ల రంగారావు**

*వైరా టౌన్ మే 11 (ప్రభాతవార్త)*

తెలంగాణ రాష్ట్రంలో మరో 10 సంవత్స రాలు కాంగ్రెస్దే అధికారం అని పిసిసి జనరల్ సెక్రెటరీ కట్ల రంగారావు అన్నారు. సోమవారం వైరాలో కట్ల రంగారావు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కలలు కంటున్నారు. తెలంగాణలో ఎప్పటికీ బిజెపి అధికారంలోకి రాదు అని అన్నారు, హైదరాబాదులో జరిగిన బహిరంగ సభలో నరేంద్ర మోడీ తెలంగాణలో వచ్చేది బిజెపి ప్రభుత్వమే అనానడం కలలు కనడమే అని అన్నారు, ఎన్ని మాటలు చెప్పినా మాయలు చేసిన తెలంగాణ ప్రజలు బిజెపిని నమ్మరు, మరో పది సంవత్స రాలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారని కట్ల రంగారావు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని ప్రజాపాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే స్వచ్ఛమైన పాలనని అది ప్రజలు కోరుకునే ప్రభుత్వమని కట్ల రంగారావు తెలిపారు. తెలంగాణ ప్రజలు ఎప్పుడు బిజెపిని నమ్మరు అధికారంలోకి రానివ్వరు అని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు.



## పూరి గుడిసెలో గిరిజన మహిళ నివాసం

**ఇందిరమ్మ ఇల్లు కోసం నిరీక్షణ**

**ఎమ్మెల్యే హామీ ఏమాయే!**

*కారేపల్లి మే 11 ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టే బృహత్ కార్యక్రమం గ్రామాల్లో చేపట్టారు. పూరి గుడిసె లేని గ్రామం ఉండాలని లక్ష ్యం మంచిదేనా సింగరేణి మండలం అ ప్పాయి గూడెం గ్రామపంచాయతీ బిక్యతండ గ్రామంలో రెక్కాడితే డొక్కాడని ఓ ఒంటరి గిరిజన మహిళ పూరి గుడిసెలో నివసిస్తూ ఇందిరమ్మ ఇల్లు కోసం నిరీక్షి స్తున్న వైనం. గ్రామంలో పర్యటించిన ఎమ్మెల్యే ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని హామీ ఇచ్చిన ఇంతవరకు నెరవేరలేదని బాధితురాలు తెలిపారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి . బిక్య తండా గ్రామానికి చెందిన వాంకుడోత్ జీజ వితంతు మహిళ కొన్ని సంవత్స రాలుగా ఈ గ్రామంలో నివసిస్తున్నారు.భర్త మృతి చెందిన తర్వాత ఇద్దరు పిల్లలకు వివాహం చేశారు.తనకు ఎలాంటి భూమి లేదని ప్రభుత్వం అందించే పింఛన్ రావట్లేదని చివరకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు ప్రజా ప్రతినిధుల కు ఎన్నో మార్లు విజ్ఞప్తి చేసిన ఎవరూ పట్టించుకోలేదని వాపోయారు. తన రోజువారి కూలి పని చేసుకుంటూజీవనం కొనసాగిస్తున్నట్టు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బాధిత కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యేలా చూస్తారని ఆ కుటుంబంఎదురుచూస్తున్నారు.



## ఈ నెల 15వ తేదీ జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

**- సిపిఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి దండి సురేష్**

**పెనుబల్లి, మే 11, ప్రభాతవార్త:**
మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పునరుద్ధరించి, జి. రాంజీ పథకాన్ని రద్దు చేయాలని, ఉపాధి హామీలు ఎంఎంఎస్ సిస్టం రద్దు చేయాలని, రెండు వందల రోజులు పనులు కల్పించి, రోజుకు 700 రూపాయలు కూలీ ఇవ్వాలని సిపిఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి దండి సురేష్ డిమాండ్ చేశారు. ఈ సమస్యల పరిష్కారం కోసం ఈనెల 15వ తేదీన అన్ని వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా జరిగే సమ్మెలో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. అనంతరం పెనుబల్లి మండలం లింగగూడెం గ్రామంలో ఉపాధి హామీ పనులు జరుగుతున్న ప్రదేశాన్ని సందర్శించి అక్కడ కూలీలతో ముచ్చటించారు. సిపిఐ మండల కార్యదర్శి కొమ్మినేని సుధాకర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిపిఐ ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు సింగు



నరసింహారావు, వ్యవసాయ కార్మిక సంఘం, బికేఎంయు ఖమ్మం జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి దండు ఆదినారాయణ, ఏఐటియుసి జిల్లా కార్యదర్శి తోట రామాంజనేయులు, సిపిఐ పెనుబల్లి మండల కార్యదర్శి కొమ్మిన సుధాకర్, సిపిఐ పెనుబల్లి మండల నాయకులు పొదిలి భాస్కర్, మహిళా సంఘం నాయకులు కొమ్మినేని శిరీష, కారం రాములు, వట్టం శీను, పిఎసిఎస్ డైరెక్టర్ పద్మం జోగయ్య, ఉపాధి కూలీలు నాగమణి, సునీత, లక్ష్మి ్మ, నాగేషు, రాంబాబు, రమణ, పార్వతి, వెంకటేశ్వర్లు, సత్యం, సీతమ్మ, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## విద్య వారోత్సవాలు బ్రోసర్ విడుదల చేసిన ఎమ్మెల్యే...

**సత్తుపల్లి మే11 ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా కమిషనరేట్ ఆఫ్ కాలేజియేట్ ఎడ్యుకేషన్ వారి ఆదేశాల మేరకు మే 11 నుండి 17వ తేదీ వరకు విద్యా వారోత్స వాలునిర్వహిస్తున్నది. ఈ కార్యక్రమానికి సంబంధించి సోమవారం వారం రోజుల కార్యక్రమాల ప్రణాళిక బ్రోచర్ను ఎమ్మెల్యే డా. మట్టా రాగమయి దయానంద్ విడుదల చేసిప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ జెవియర్ డిగ్రీ కళాశాల సాధించిన అత్యున్నత ఫలితాల శాతానికివిద్యార్థులను,ప్రిన్సిపాల్ అధ్యాపక బృందాన్ని అభినందించారు. కళాశాల ఇదే ఉత్సాహంతో ముందుకు సాగుతూ అభివృద్ధి పథంలో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షి ంచారు. అలాగే తమ తరఫున కళాశాల అభివృద్ధికి ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల ఎం.ఓ.యు కార్యక్రమానికి సంబంధించిన సేవల నేపథ్యంలో శ్రీమతి పద్మావతి ని




ప్రత్యేకంగా సత్కరించడం జరిగింది. మొదటిరోజు ప్రారంభోత్సవ కార్యక్రమంఈ రిసోర్సెస్ పూర్తికాగా 2వ రోజు పీజీ ఎంట్రన్స్ కోచింగ్, యోగ, మెడిటేషన్, 3 వరోజు విలేజ్ లెవెల్ అకాడమిక్ సపోర్ట్, 4 వరోజు పేరెంట్ టీచర్ మీటింగ్, 5వ రోజు గ్రంథాలయ జ్ఞానోత్సవం, 6వ రోజు ఏఐ అవేర్నెస్ అండ్ ఇన్నోవేషన్, 7వ రోజు ఇన్స్టిట్యూషనల్ ఎక్సలెన్స్ ముగింపు కార్యక్రమాలు కళాశాలలోనిర్వహించబడతాయని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్. గోపి తెలియచేసారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు ప్రతినిధులు పాల్గొన్నారు.

## మైనార్టీ మంత్రి అజారుద్దీన్ కలిసిన మున్సిపల్ చైర్పర్సన్

**సత్తుపల్లి మే 11 ప్రభాతవార్త:**
సత్తుపల్లి మున్సిపాలిటీకి ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయనందు ,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ దయానంద్ నేతృత్వంలో అధికార కాంగ్రెస్ పార్టీ కి చెందిన పాలకవర్గం వర్గం పూర్తి మెజార్టీ సాధించింది.చైర్ పర్సన్ మహమ్మద్ రెహానా కమల్ పాషా, యాకగ్రీవంగా ఎన్నిక కాగా తొలిసారిగా రాష్ట్ర మైనారిటీ శాఖ మంత్రి ఎండి హజారుద్దీన్ను హైదరాబాదులోని సోమవారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. సత్తుపల్లి మున్సిపాలిటీలోని ముస్లిం మైనార్టీలకు మంజూరైన షాది ఖానా నిర్మాణానికి కావలసిన



నిధులు మంజూరు చేసి విడుదల చేయాలని మున్సిపల్ చైర్ పర్సన్ రెహానా కమల్ భాష, కాంగ్రెస్ నాయకుడు ఎండి కమల్ పాషా, లి



ఖితపూర్వకంగా మంత్రికి వినతి పత్రం అందించారు. మంత్రి అజారుద్దీన్ సానుకూలంగా స్పందించారని చైర్పర్సన్ దంపతులు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి అజారుద్దీన్ ను చైర్పర్సన్ దంపతులు బోకే అందించి శాలువాతో సత్కరించారు.

## సమాజమే కథలకుపునాది...

**- "గార్లపాటిబొల్లే పల్లి ట్రస్ట్"**

**సత్తుపల్లి మే 11 ప్రభాతవార్త:**
విద్యార్థి దశనుండిసమాజాన్ని నిశితంగాపరిశీలించినట్లయితే కథాలకు అవసరమైన అనేక అంశాలు మనకు కనిపిస్తాయని స్థానిక ప్రభుత్వ ఉన్నతపాఠశాలప్రధానోపాధ్యాయులు ఎస్కే.సోందు అన్నారు.ఉన్నత పాఠశాలలో సోమవారం ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు ఒకరోజు కథా కార్యశాల నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగాపాల్గొన్నప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ కథారచనలోని వివిధరకాలను,రాసేవిధానాన్ని తెలుసుకోవడానికి ఈ కార్యశాల ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు.తెలుగు ఉపాధ్యాయిని రమాదేవి మాట్లాడుతూ కథ ప్రారంభం విస్తరణ ముగింపులలో జాగ్రత్త అవసరమని తెలిపారు.గార్లపాటిబొల్లేపల్లి ట్రస్ట్ నిర్వాహకులు రామకృష్ణ మాట్లాడుతూ వేసవి కాలంలో విద్యార్థులను సాహిత్యం పట్ల ఆసక్తి కలిగించే విధంగా ఒకరోజు కథా కార్యశాల నిర్వహించినట్లు తెలిపారు. బాల సాహితీ వేత్త



బొల్లేపల్లి మధుసూదన రాజు కథా రచనలో తీసుకోవలసిన జాగ్రత్తలను సోదాహరణంగా వివరించారు. కథా వస్తువు, కథలోనిపాత్రలు, సంభాషణలు, కథ నిడివి తదితర అంశాలనుతెలియచేసారు.సత్తుపల్లి మండల విద్యాధికారి ఎన్.రాజేశ్వరరావు విద్యార్థులు రచయితలుగా ఎదగాలని ఆకాంక్షి ంచారు. కార్యక్రమంలో పసుపులేటి నాగేశ్వరరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వివో ఏల సమస్యలు పరిష్కరించాలి

**కల్లూరు, మే 11, ప్రభాతవార్త:**
వివో ఏల సమస్యలు పరిష్కరించాలని సోమవారం కల్లూరు సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ కు వినతి



పత్రం సమర్పించారు. గత 25 సంవత్సరాలుగా సెర్ప్ సంస్థలో అతి తక్కువ వేతనాలకు సేవలు అందిస్తున్నామని కనీస వేతనం 26,000 ఇవ్వాలని, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను మహిళా సంఘాలకు వారి అభివృద్ధికి కృషి చేస్తున్నామని తమను ప్రభుత్వం చిన్నచూపు చూస్తుందని, వెట్టిచాకిరికి గురి చేస్తుందనిసెర్ప్ సంస్థలో ఉద్యోగులుగా గుర్తించాలని, హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలని అర్హులైన వివో ఏ లకు సీసీ పదోన్నతులు కల్పించాలని, సాధారణ భీమా 20 లక్షల కల్పించాలని, 58 జీవోను సవరించాలని కోరుతూ సబ్ కలెక్టర్ కార్యాలయంలో వివో ఏలు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు వేము రాంబాబు ,వివోఏల సంఘ అధ్యక్షురాలు వేము నాగమణి, నాయకులు నీలవేణి, రజిత, కృష్ణవేణి ,లలిత పాల్గొన్నారు.




## వంద పడకల ఏరియా ఆస్పటల్ తనిఖీ చేసిన ఎమ్మెల్యే...

**- ఆరోగ్యశ్రీ నిధుల నుండి శస్త్ర చికిత్సల సామాగ్రి కొనుగోలు...**

**- హాస్పటల్ అభివృద్ధి కమిటీ సమావేశంలో ఎమ్మెల్యే..**

**సత్తుపల్లి మే 11 ప్రభాతవార్త:**



నియోజకవర్గ కేంద్రమైన సత్తుపల్లి లో నూతనంగా నిర్మించిన వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రిని ఇటీవల ప్రారంభించడం జరిగింది. నూతన ఏరియా హాస్పిటల్ లో రోగులకు వైద్యులు అందిస్తున్న ఆరోగ్య సేవలను ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేసి హాస్పటల్ లోని అన్ని వార్డులలో రోగులకు అందిస్తున్న వివిధ రకాల వైద్య సేవలను, గదులను స్వయంగా పరిశీలించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహం, లు ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కోట్లాది రూపాయలు నిధులు హెచ్చించి కల్పించిన ఆధునిక వైద్య పరికరాలు, నూతన టెక్నాలజీ సదుపాయాలు ఇతర ల్యాబ్ టెక్నాలజీ ఆసుపత్రిలో బెడ్లను ప్రతి వార్డు కెళ్ళి స్వయంగా రోగులను కలుసుకొని డాక్టర్లు అందిస్తున్న వైద్య సేవలను రోగులను ఎమ్మెల్యే అడిగి తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం హాస్పటల్ అభివృద్ధి కమిటీతో ఎమ్మెల్యే సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో హాస్పటల్ కావాల్సిన వివిధ విభాగాలకు చెందిన ఆర్థోపెటిక్, చెవి ముక్కు దంత, తదితర రోగులకు కావలసినసామాగ్రిని కమిటీ సమావేశంలో తెలపడంతో ఆర్థోపెడిక్ సంబంధించిన శస్త్ర చికిత్సల సామాగ్రిని ఆరోగ్యశ్రీ పథకం నిధులనుంచి తక్షణం కొనుగోలు చేసే విధంగా జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి కొనుగోలు చేపిస్తానని అభివృద్ధి కమిటీకి ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో హాస్పటల్ సూపరిండెంట్ డాక్టర్ సురేష్ నారాయణ, మున్సిపల్ కమిషనర్ కె నరసింహం, ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, వై చైర్ పర్సన్ బొంతు సుమలత వేణు, హాస్పటల్ అభివృద్ధి కమిటీ బాధ్యులు మొరిశెట్టి సాంబశివరావు, ఫయాజ్, ఐ కుమారి, కౌన్సిలర్స్ కర్నాటి విజయలక్షి ్మ , వీరివాడ అపర్ణ నాగభూషణం, షేక్ హసీనా షరీఫ్, ఉప్పు నాగమణి, మందపాటి ప్రభాకర్ రెడ్డి, జగనాదం శ్రీను, దేవి స్వీట్ శీను,డాక్టర్సాంబశివరావు,డాక్టర్ సాత్విక్, డాక్టర్ ఖాసీం, డాక్టర్ వసుమతి దేవి, డాక్టర్ జయలక్షి ్మ, తదితర హాస్పటల్ సిబ్బంది కాంగ్రెస్ నాయకులు హాజరైన వారిలో ఉన్నారు.



# రిజర్వేషన్‌తో సర్పంచ్ పదవి దళితులకు... పెత్తనం మాత్రం పాత దొరలదేనా?

**దళితుల సాధికారతకు అంబేద్కర్ ఆశయాలకు క్షేత్రస్థాయిలో తూట్లు!**

**తిరుమలాయపాలెం మండలంలో తీవ్ర చర్చ**

***తిరుమలాయపాలెం, మే11(ప్రభాత వార్త)***

"అంటరానితనం అనే మహమ్మారిని రూపుమాపి, దళితులు సైతం పాలనలో భాగస్వాములు కావాలని" రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రిజర్వేషన్లు కల్పిస్తే, క్షేత్రస్థాయిలో ఆ స్ఫూర్తి సమాధి అవుతోందా? అనే ప్రశ్న ఇప్పుడు తిరుమలాయపాలెం మండల వ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. మండలంలోని పలు గ్రామ పంచాయతీలు దళితులకు రిజర్వ్ అయి, దళిత సోదరులు సర్పంచ్‌లుగా ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికయ్యారు. అయితే "పేరుకు సర్పంచ్ పదవి దళితులది అయినా, చక్రం తిప్పేది మాత్రం అగ్రవర్ణాలకు చెందిన స్థానిక పెత్తందారులే" అనే తీవ్ర ఆరోపణలు బహిరంగంగానే వినిపిస్తున్నాయి. అధికార బలం, ఆర్థిక పలుకుబడి, సామాజిక ఆధిపత్యాన్ని అడ్డంపెట్టుకొని కొందరు దళిత సర్పంచ్‌లను "కీలుబొమ్మలుగా" మార్చి, పంచాయతీ కీలక నిర్ణయాలను తెరవెనుక నుంచి తమకు అనుకూలంగా మలచుకుంటున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. "రిజర్వేషన్ల ఫలాలు దళితులకు అందాలన్న అంబేద్కర్ మహాశయుని ఆశయం ఇక్కడ నెరవేరడం లేదు. సర్పంచ్ సంతకం పెట్టడం వరకే పరిమితం, అసలు పాలన అంతా వెనుక నుంచి మరొకరి చేతుల్లోనే నడుస్తోంది" అని ఓ గ్రామానికి చెందిన విద్యావంతుడైన యువకుడు పేరు రాయవద్దనే షరతుపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. దీనివల్ల ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన దళిత సర్పంచ్‌లు స్వతంత్రంగా ఆలోచించలేక, నిర్ణయాలు తీసుకోలేక తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారని, ఫలితంగా గ్రామ అభివృద్ధి కుంటుపడుతోందని స్థానిక మేధావులు, ప్రజాసంఘాలు వాపోతున్నాయి. ఈ దుస్థితిపై స్పందించిన ఓ దళిత సంఘం నాయకుడు పేరు రాయవద్దనే షరతుపై మాట్లాడుతూ, "రాజ్యాంగం రిజర్వేషన్లు కల్పించినా క్షేత్రస్థాయిలో దాని అంతరార్థం, స్ఫూర్తి అమలు కావడం లేదు. సామాజిక భయం, ఆర్థికంగా ఆధారపడాల్సిన పరిస్థితి వంటి కారణాలతో ఎన్నికైన సర్పంచ్‌లు స్వతంత్రంగా




వ్యవహరించలేకపోతున్నారు. జిల్లా యంత్రాంగం, పోలీసు శాఖ చొరవ చూపి వారికి పూర్తి భరోసా కల్పించి, చట్టపరమైన రక్షణ ఇవ్వాలి" అని డిమాండ్ చేశారు. రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్ల ప్రధాన ఉద్దేశం సామాజిక, రాజకీయ సాధికారత. ప్రజలచే ఎన్నికైన ప్రజాప్రతినిధి స్వతంత్రంగా పనిచేయడాన్ని అడ్డుకోవడం, ప్రభావితం చేయడం, బెదిరించడం చట్టరీత్యా తీవ్రమైన నేరం.

**అధికారిక స్పందన:**

ఈ తీవ్ర ఆరోపణలపై తిరుమలాయపాలెం మండల ఎంపీడీవో ఎస్.కే. సిలార్ సాహెబ్‌ను వివరణ కోరగా, "ఇంతవరకు ఇలాంటి సమస్యలు అధికారికంగా మా దృష్టికి రాలేదు. ఒకవేళ బాధిత సర్పంచ్‌లు ఎవరైనా లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేస్తే, నిష్పాక్షి కంగా, లోతుగా విచారణ జరిపి చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం. ఎన్నికైన ప్రతి సర్పంచ్‌కు పూర్తి స్వేచ్ఛ, భద్రత కల్పించే బాధ్యత మాది" అని ఆయన స్పష్టం చేశారు. ఇది కేవలం తిరుమలాయపాలెం మండలానికే పరిమితమైన సమస్య కాదని, రాష్ట్రవ్యాప్తంగా చాలా చోట్ల ఉన్న వాస్తవ పరిస్థితికి ఈ ఘటన అద్దం పడుతోందని సామాజిక విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఎన్నికైన దళిత సర్పంచ్‌లకు ప్రభుత్వం నిరంతరం ప్రత్యేక శిక్షణ ఇవ్వడం, వారి చట్టబద్ధమైన విధులు, హక్కులు, అధికారాలపై సంపూర్ణ అవగాహన కల్పించడం, వారికి అండగా నిలవడం ద్వారానే అంబేద్కర్ కలలుగన్న సమసమాజ స్థాపన, నిజమైన సామాజిక న్యాయం సాధ్యమవుతుందని వారు సూచిస్తున్నారు.

# ప్రజాదర్బార్ సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**సిపిఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ డిమాండ్**

***నేలకొండపల్లి, మే 11 (ప్రభాతవార్త):***

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ప్రజాదర్బార్ లో పాలేరు డివిజన్ వ్యాప్తంగా వేలాది సంఖ్యలో ప్రజలు నుంచి దరఖాస్తుల రూపంలో రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి ఇచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిపిఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ డిమాండ్ చేశారు. సోమవారం నేలకొండపల్లి లోని సిపిఎం పార్టీ కార్యాలయం (రావెళ్ల సత్యనారాయణ భవనం) నందు సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశం పగిడికత్తుల నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో బండి రమేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టి రెండున్నర సంవత్సరాలు గడుస్తున్న ప్రజా సమస్యలను పరిష్కరించడంలో, ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. గత రెండేళ్ల క్రితం ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలనలో ప్రజల నుంచి వేలాది సంఖ్యలో దరఖాస్తులు ఇచ్చిన ఏ ఒక్కటి పరిష్కరించని ప్రభుత్వం నేడు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక, ప్రజాదర్బార్ అంటూ హడావుడి చేస్తూ సమస్యల నుండి ప్రజలను తప్పుదారి పట్టించేందుకు ప్రయత్నిస్తుందని ఆయన విమర్శించారు. ఎన్నికల ముందు ఇచ్చిన రైతు రుణమాఫీని సంపూర్ణంగా అమలు చేయకపోగా వడ్లకు బోనస్ అంటూ ఒక్కసారి మురిపించి రైతులను పక్కదారి పట్టించిందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం పేరుతో పేదల సొంతింటి కల నెరవేరుస్తామంటూ ప్రగల్బాలు పలుకుతూ అనర్హులకు, పార్టీ కండువాలు కప్పుకున్న వారికే ఇండ్లు కేటాయిస్తూ నిజమైన లబ్ధిదారులకు మొండి చేయి చూపిస్తున్నారన్నారు. ధరణి మోసం అంటూ భూభారతి తెచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు చేసింది శూన్యం అన్నారు. సిపిఐ(ఎం) తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన ఆందోళనలు పోరాటాలతో రైతులు పండించిన ధాన్యం మొక్కజొన్న పంటలను అమ్ముకునేందుకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసిన ప్రభుత్వం కొనుగోళ్లలో అధికారులు నిర్వాహకులు చేస్తున్న జాప్యంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆరోపించారు. పాలేరు డివిజన్ వ్యాప్తంగా ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలలో కాంటాలు వేసి నెల రోజులకు పైగా గడిచిన రవాణా చేయకపోవడంతో రైతులు అవస్థలు పడుతున్నారని చెప్పారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి కొనుగోలు కేంద్రాలకు రైతులు తరలించిన మొక్కజొన్న, ధాన్యం రాశులను తక్షణమే కాంటాలు వేయాలని, కాంటాలు వేసిన బస్తాలను ఎగుమతి చేసి సంబంధిత గోడౌన్లకు తరలించాలని డిమాండ్ చేశారు..ప్రజల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని లేనియెడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజలను చైతన్యవంతం చేసి ఉద్యమాలను ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, నేలకొండపల్లి మండల సిపిఎం కార్యదర్శి కెవి రామిరెడ్డి, నాయకులు రచ్చ నరసింహారావు, బెల్లం లక్ష్మి, మారుతి కొండలరావు, దండా సూర్యనారాయణ, మందడపు మురళీకృష్ణ, యడ్ల తిరుపతిరావు, దేగల వెంకటేశ్వర్లురావు, దుగ్గి నరసింహారావు, రాసాల నవీన్, పెద్దిరాజు నరసయ్య, బొడ్డు మధు తదితరులు పాల్గొన్నారు.



# ఫీడర్ కాలువ పనులు పరిశీలించిన ఎంపీడీవో కూలీలకు మజ్జిగ పంపిణీ చేసిన సర్పంచ్ నర్సమ్మ

***తిరుమలాయపాలెం, మే 11(ప్రభాత వార్త)***

తెట్టెలపాడు గ్రామపంచాయతీ పరిధిలో ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన ఫీడర్ కాలువ పునరుద్ధరణ పనులను ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పనుల పురోగతి, కూలీల హాజరు, రిజిస్టర్లను పరిశీలించారు. ఎండ తీవ్రత దృష్ట్యా సర్పంచ్ చిర్రా నర్సమ్మ కూలీలకు మజ్జిగ పంపిణీ చేశారు. పనుల్లో పారదర్శకత పాటిస్తూ కూలీలకు తాగునీరు, నీడ, ప్రథమ చికిత్స సౌకర్యాలు తప్పనిసరిగా కల్పించాలని ఎంపీడీవో సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ నరసింహారావు, టీఏ రమాదేవి, పంచాయతీ సిబ్బంది, ఉపాధి కూలీలు పాల్గొన్నారు






# ఇండ్ల గణన కార్యక్రమం ప్రారంభం

***నేలకొండపల్లి, మే 11 ప్రభాతవార్త :***

నేలకొండపల్లి మండల కేంద్రం నందు ఇండ్ల గణన కార్యక్రమంను సోమవారం స్థానిక మండల తహసీల్దార్ పి.రాంప్రసాద్ ప్రారంభించారు. నేలకొండపల్లి గ్రామం లోని పలు వార్డులలో ఆయన పర్యటించి సర్వే ను పరిశీలించారు. ఎన్యూమరేటర్ల కు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా



మండల తహసీల్దార్ పి.రాంప్రసాద్ మాట్లాడుతూ మండలంలో మొత్తం 93 బ్లాక్ లు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. 91 మంది ఎన్యూమరేటర్స్, 16 మంది సూపర్వైజర్స్ లను నియమించినట్లు చెప్పారు. సర్వే ఖచ్చితంగా ఉండాలని సూచించారు. సోమవారం నుంచి జూన్ 9 వరకు సర్వే జరుగుతుందని ఆయన చెప్పారు. సర్వే సిబ్బందికి ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ఎంపీడీవో యం.యర్రయ్య. మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు, మండల ఏపిఓ స్పందన, నేలకొండపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి సంతోష్, ఎన్యూమరేటర్స్, సూపర్వైజర్స్ తదితరులు పాల్గొన్నారు.

# బడిబాటకు ఎంఈవో సొంత ఖర్చులతో ప్రచారజాతర

***నేలకొండపల్లి, మే 11 (ప్రభాతవార్త):***

ప్రభుత్వ విద్యను బలోపేతం చేసేందుకు నేలకొండపల్లి మండల విద్యాశాఖాధికారి బి.చలపతిరావు ప్రత్యేక కార్యచరణను రూపొందించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బడిబాట ద్వారా విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలనే లక్ష్యంతో తన సొంత ఖర్చులతో ఎంఈవో బి.చలపతిరావు విస్తృతంగా ప్రచారంను చేపట్టారు. ప్రత్యేక ఆటోలో ప్రభుత్వ బడి వలనే కలిగే ప్రయోజనాల గురించి ప్రభుత్వం అందించే ప్రోత్సాహాలను వివరిస్తూ మైక్ ద్వారా ప్రచారంను చేపట్టారు. మండలం లోని 32 గ్రామ పంచాయతీలలో పది రోజుల పాటు, ప్రతీ రోజు మూడు గ్రామ పంచాయతీలలో ప్రతీ వీధిలో ప్రచారం చేసేలా కార్యచరణను చేపట్టారు. ఆయా గ్రామ పంచాయతీ సర్పంచ్ లు, ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు, పాఠశాల కమిటీ ప్రతినిధులను కలుపుకుని ప్రచారం చేసే విధంగా ఆయన చర్యలు చేపట్టారు. గతంలో ఆరెగూడెం పాఠశాలకు, కోనాయిడెం, ఆచారగూడెం గ్రామాల నుంచి వచ్చే విద్యారులకు ప్రత్యేకంగా సొంత ఖర్చులతో ఆటోలను ఏర్పాటు చేశారు. తాజాగా మండలం వ్యాప్తంగా బడిబాట ద్వారా ప్రభుత్వ బడులను బలోపేతం చేసేందు కోసం ఎంఈవో బి.చలపతిరావు సొంత ఖర్చులతో ప్రచారజాతను ఏర్పాటు చేశారు. ఎంఈవో బి.చలపతిరావు చేస్తున్న కృషిని మండల ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు, అధికారులు అభినందిస్తున్నారు. సోమవారం నేలకొండపల్లి నందు విలేకరులతో స్థానిక మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు మాట్లాడుతూ నేలకొండపల్లి మండలంలో ప్రభుత్వ పాఠశాలల నందు విద్యార్థుల నమోదును పెంచేందుకు ప్రత్యేక కార్యాక్రమం ను రూపొందించినట్లు ఆయన చెప్పారు. బడిబాట ద్వారా ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేసేందుకు ప్రతీ ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు. 14వ తేదిన పేరెంట్స్ తో బడిబాట, 15న గ్రంథాలయంలో పుస్తకాలను తల్లిదండ్రుల సమక్షంలో చదివించటం, 16న బ్రేక్‌ఫాస్ట్ తయారీ పై శిక్షణ, 17న సాంస్కృతిక కార్యక్రమాల కార్యక్రమంను నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ నెల 22వ తేదీ వరకు ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు.



# మహా పుష్కర కుంభాభిషేకమును విజయవంతం చేయండి

**మూటాపురం సొసైటీ మాజీ డైరెక్టర్ రావెళ్ళ కృష్ణారావు వెల్లడి**

*నేలకొండపల్లి, మే 11 ప్రభాతవార్త:*



మూటాపురం గ్రామం లోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో జరిగే మహా పుష్కర కుంభాభిషేకం ను విజయవంతం చేయాలని మూటాపురం పిఏసిఎస్ సొసైటీ మాజీ డైరెక్టర్ రావెళ్ళ కృష్ణారావు వెల్లడించారు. సోమవారం నేలకొండపల్లి నందు స్థానిక విలేకరులతో రావెళ్ళ కృష్ణారావు మాట్లాడుతూ శ్రీసీతారామచంద్ర స్వామి దేవాలయం 12వ వార్షికోత్సవంను పురస్కరించుకుని ఈ నెల 13వ తేదీ నుంచి 15వ తేదీ వరకు మహా పుష్కర కుంభాభిషేకం జరుగుతుందని ఆయన చెప్పారు. ఈ మహా పుష్కర కుంభాభిషేకం కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని చెప్పారు. మూడు రోజుల పాటు జరిగే ఉత్సవాలకు నిర్వహాణ కమిటి ప్రతినిధులు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆయన చెప్పారు. శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం లో జరిగే ఉత్సవాలలో ప్రతీ ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆయన చెప్పారు. గ్రామంలో ప్రజలు, రైతులు అంతా సుభిక్షంగా ఉండాలని దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ ఉత్సవాలను ప్రజలు విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ విలేకరుల సమావేశంలో శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం కమిటి ప్రతినిధులు పాల్గొన్నారు.

# కొత్త జీవో మాటున అనర్హులకు ఇందిరమ్మ కటాక్షం!

**బచ్చోడులో పేదలకు తలుపులు మూత...**

**దొరల అండతో నిబంధనలకు సమాధి!**

*తిరుమలాయపాలెం, మే 11 (ప్రభాత వార్త):*

తిరుమలాయపాలెం మండలం బచ్చోడు గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపు పారదర్శకత ప్రశ్నార్థకంగా మారింది. పేదలకు నీడ కల్పించాలనే మహోన్నత లక్ష్యంతో ప్రారంభమైన ఈ పథకాన్ని కొందరు అధికార అండదండలతో నీరుగారుస్తున్నారనే తీవ్ర ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇందిరమ్మ పథకం అమలులోకి రాకముందే సగానికి పైగా నిర్మాణం పూర్తి చేసుకున్న ఓ ఇంటికి బిల్లులు ఇప్పించేందుకు తెరవెనుక ప్రయత్నాలు ముమ్మరంగా సాగుతున్నాయి. నిబంధనల ప్రకారం పథకం ప్రకటన తర్వాత నిర్మాణం ప్రారంభించిన, ఆర్థికంగా వెనుకబడిన నిరాశ్రయులకే ఇళ్లు మంజూరు కావాలి. కానీ ఇక్కడ మాత్రం నిబంధనలకు పాతరేసి, ఆర్థికంగా బలంగా ఉన్న వ్యక్తికి ఇందిరమ్మ పట్టా కట్టబెట్టడం అనేక అనుమానాలకు దారితీస్తోంది. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం, సదరు ఇంటిని గతంలో అధికారులే అనర్హమైనదిగా తేల్చి తిరస్కరించారు. అయినప్పటికీ, స్థానిక పెత్తందారులు, కొందరు ప్రజాప్రతినిధుల ఒత్తిడితో అధికార యంత్రాంగం తలవంచి, నిబంధనలకు తూట్లు పొడుస్తోందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కొత్త జీవోను అడ్డుపెట్టుకొని, సడలింపుల పేరుతో అనర్హులకు లబ్ధి చేకూర్చేందుకు రంగం సిద్ధమైందని గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అత్యంత దిగ్భ్రాంతికరమైన విషయం ఏమిటంటే, బిల్లు పొందేందుకు అవసరమైన కొలతలు నిబంధనలకు విరుద్ధంగా ఉన్నప్పటికీ, "సడలింపు" అనే మాయాజాలంతో బిల్లు మంజూరు చేయించి, అనంతరం యథావిధిగా పోతలతో భవనాన్ని పూర్తి చేసుకునే కుట్రకు తెరలేపారనే ఆరోపణలు ఉన్నాయి. దీనికోసం అధికారులు చాటుగా వెళ్లి కొలతలు కుదించి చూపించేందుకు యత్నిస్తున్న దృశ్యాలు వెలుగుచూడటం కలకలం రేపుతోంది. ఇదే గ్రామంలో భర్తను కోల్పోయిన వితంతువు మంగమ్మ, ఆమె చెల్లెలు కళ్ళులేని లింగమ్మ అనే ఇద్దరు అక్కచెల్లెళ్లు అత్యంత నిరుపేదలుగా పూరిగుడిసెలో కాలం వెళ్లదీస్తున్నా, వాళ్లకు ఇందిరమ్మ ఇల్లు కేటాయించలేదు. మంగమ్మ, లింగమ్మ లాంటి నిరుపేదలకు ఇల్లు కేటాయించకుండా ఆర్థికంగా ఉన్నవారికి ఈ ఇందిరమ్మ ఇళ్ల కమిటీలు ఇష్టానుసారంగా కేటాయించడం అనుమానాలకు తావిస్తోందని గ్రామస్థులు వాపోతున్నారు. ఈ వ్యవహారంపై జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి, సమగ్ర విచారణకు ఆదేశించాలని, నిబంధనలకు విరుద్ధంగా జారీ చేసిన పట్టాలను రద్దు చేసి, అసలైన లబ్ధిదారులైన మంగమ్మ, లింగమ్మ వంటి పేదలకు న్యాయం చేయాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. దయచేసి గ్రామములో అత్యంత ఎంతో మంది పేదలు ఉన్నారు, వాళ్లకు ఇళ్లు కేటాయించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళనకు దిగుతామని హెచ్చరిస్తున్నారు.

# తిరుమలాపురం సర్పంచ్ కు మాతృవియోగం

*నేలకొండపల్లి, మే 11 ప్రభాతవార్త:*

తిరుమలాపురం గ్రామ సర్పంచ్ కమ్మదన ప్రవీణ్ మాతృవియోగంకు గురైనారు. కమదన ప్రవీణ్ మాతృమూర్తి కమదన నారమ్మ (70)



సోమవారం అనారోగ్యంతో మృతి చెందారు. ఈ మృతి సమాచారం తెలిసిన వెంటనేనేలకొండపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య మృతురాలు కమ్మదన నారమ్మ భౌతికకాయం పై పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మృతురాలి కుటుంబ సభ్యులకు ఆయన తన ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు మండల బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న బస్తాలను గోడౌన్ కు తరలించేందుకు అనుమతించాలి

*నేలకొండపల్లి, మే 11 ప్రభాతవార్త:*

మూటాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రంలో కాంటాలు వేసిన బస్తాలను నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ గోడౌన్ కు తరలించేందుకు అనుమతించాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. సోమవారం మొక్కజొన్న కొనుగోలు కేంద్రంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో నేలకొండపల్లి మండల తహసీల్దార్ పి.రాంప్రసాద్ కు ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా గుడవర్తి నాగేశ్వరరావు మాట్లాడుతూ మూటాపురం గ్రామం లోని మొక్కజొన్న కొనుగోలు కేంద్రంలో మొక్కజొన్నలను కాంటావేసి నెల రోజులకు పైగా గడుస్తున్నా గోడౌన్లకు తరలించడంలో అధికారులు, సంబంధిత నిర్వాహకులు తీవ్ర నిరక్ష్యంగా వ్యవహరిస్తున్నారంటూ ఆయన ఆరోపించారు. గత కొద్దిరోజులు క్రితం మండలంలో ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో నిర్వహించిన ప్రజాదర్బారులో సాక్షాత్తు రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దృష్టికి తీసుకెళ్లిన సమస్య పరిష్కారం కాకపోవడం వారి అసమర్ధకు అద్దం పడుతుందన్నారు. రైతాంగ సమస్యల పై మంత్రికి చెప్పి వారం రోజులు గడుస్తున్న అధికారులు స్పందించకపోవడంలో ఆంతర్యం ఏమిటో అర్థం కావడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రం నుండి స్థానిక వ్యవసాయ మార్కెట్ గోడౌన్లకు తరలించాలని చెప్పడంతో రైతులు తమ సొంత ట్రాక్టర్లతో పాటు అద్దెకు తెచ్చిన ట్రాక్టర్లతో తమ మొక్కజొన్న బస్తాలను స్థానిక వ్యవసాయ మార్కెట్ కు తరలించారన్నారు. కాంట వేసిన బస్తాలను మార్కెట్ కు తీసుకొచ్చి నాలుగు రోజులు గడిచిన గోడౌన్ల లకు తరలించేందుకు అధికారులు ఎందుకు జాప్యం చేస్తున్నారంటూ ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైనా సంబంధిత ప్రభుత్వ అధికారులు తక్షణమే స్పందించి కొనుగోలు కేంద్రాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని, కాంటాలు వేసిన బస్తాలను వెంటనే ఎగుమతి చేసి సంబంధిత గోడౌన్లకు తరలించాలని ఆయన చెప్పారు. లేనియెడల రైతులను పెద్ద ఎత్తున సమీకరించి ఆందోళనలు ఉదృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం నేలకొండపల్లి మండల అధ్యక్ష, కార్యదర్శులు ఇంటూరి అశోక్, రచ్చ నరసింహారావు, మండల సిపిఎం కార్యదర్శి కెవి రామిరెడ్డి, నాయకులు మారుతి కొండలరావు, ఎడ్ల తిరుపతిరావు, దేగల వెంకటేశ్వరరావు, రాసాల నవీన్, పెద్దిరాజు నరసయ్య, గుగులోతు వీరునాయక్, రైతులు పాల్గొన్నారు.



# మాదారం పంచాయతీలో జనగణన షురూ

*కారేపల్లి మే 11 ప్రభాతవార్త*

జన గణనకు సంబంధించి సింగరేణి మండలం మాదారం గ్రామపంచాయతీ కార్యాలయంలో సోమవారం ఎన్ని మరేటర్లు గ్రామ



సర్పంచ్ సమక్షంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. జనగణనకు సంబంధించిన బ్రోచర్ను ప్రదర్శించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ ఈ సర్వేలో ఎన్యూమరేటర్లు అడిగే కుటుంబ వివరాలు, ఇళ్ల సమాచారాన్ని ఖచ్చితంగా అందించడం పౌరుల బాధ్యత. అన్నారుసేకరించిన వివరాలు గోప్యంగా మరియు సురక్షితంగా ఉంచబడతాయి. అని తెలిపారు.ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుకు మరియు మౌలిక వసతుల అభివృద్ధికి ఉపయోగపడతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి విజయ్ కుమార్ ఇన్నిమరేటర్లు తదితరులు పాల్గొన్నారు

# తీవ్రమైన సంక్షోభంలో అన్నదాతలు రైతు సభకు భారీగా తరలిరండి

## మాస్ లైన్ నాయకులు

*కారేపల్లి మే 11 ప్రభాతవార్త*

నేడు దేశంలో అన్నదాతలు తీవ్రమైన సంక్షోభంలో ఉన్నారని కేంద్రంలో ప్రభుత్వం కార్పొరేట్ వ్యక్తులకు వ్యవసాయ రంగాన్ని అప్పగించేందుకు కుట్రలు పన్నుతున్నారని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ మండల కార్యదర్శి గుమ్మడి సందీప్ కార్యదర్శి బిక్క సాని భాస్కర రావులు అన్నారు. టేకులగూడెంలో సోమవారం వారు మాట్లాడుతూ ఇల్లందులో నిర్వహిస్తున్న



11 12 13 తేదీలలో అఖిలభారత ఐక్య రైతు సంఘం జాతీయ ప్రథమ మహాసభ లను విజయవంతం చేయాలని కోరారు . 2014 నుండి ప్రధానమంత్రి మోదీ హయాంలో భారత వ్యవసాయం రైతాంగం పరిస్థితి వేగంగా దిగజారింది అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న రైతు వ్యతిరేక విధానాలకు నిరంతరం రైతుల పక్షాన నిలబడి పోరాడాల్సిన అవసరం ఉన్నదని వారన్నారు 12,13వ తేదీలలో 16 రాష్ట్రాలకు సంబంధించిన రైతు సంఘం ప్రతినిధులు హాజరై రెండు రోజులు భవిష్యత్ కార్యక్రమం గురించిచర్చిస్తారు ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ కార్యదర్శి గోగెల రాము గుమ్మడి ఎర్రయ్య కొలిచలం శ్రీను అంబటి వెంకటేశ్వర్లు ముక్తి ప్రకాష్ గుగ్గిల రామారావు పాయం రవి బానోత్ రాంజీ కొండలరావు చింతా ప్రసాద్ దోమల సీత శిరోమణి ఏమురి బాబు తదితరులు పాల్గొన్నారు

# ముచ్చర్ల లో డ్రైనేజీలలో పూడిక తీత పనులు

*కామేపల్లి, మే 11 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామంలో డ్రైనేజీలలో పూడికతీత పనులను సోమవారం నిర్వహించారు.సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ ఆధ్వర్యంలో పంచాయతీ సిబ్బంది డ్రైనేజీలలో పూడికతీత పనులను నిర్వహించడం జరిగింది.బాసిత్ నగర్ రోడ్డుకు ఇరువైపుల ఉన్న డ్రైనేజీలలో నిర్వహించిన పూడిక తీత పనులను పంచాయతీ కార్యదర్శి పి.అనురాధ పరిశీలించారు.పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



## మొక్కజొన్న, వరి రైతుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి : సిపిఐ(ఎంఎల్)

### న్యూడెమోక్రసీమధ్య దళారులను అరికట్టి ప్రభుత్వమే నేరుగా కొనుగోలు చేయాలి : బండారి ఐలయ్య

తిరుమలాయపాలెం, మే11(ప్రభాత వార్త)

రైతుల పంటలకు గిట్టుబాటు ధర కల్పించి, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల్లో నిల్వ ఉన్న పంటను ప్రభుత్వమే నేరుగా కొనుగోలు చేయాలని సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి బండారి ఐలయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తిప్పారెడ్డిగూడెంలో జరిగిన జిల్లా ముఖ్య



కార్యకర్తల జనరల్ బడిలో ఆయన మాట్లాడుతూ, జిల్లాలో మొక్కజొన్నకు సరైన ధర లేక రైతులు మధ్యవర్తుల చేతిలో దోపిడీకి గురవుతున్నారని, ఎంఎస్పీ ఉన్నా కొనుగోళ్లు జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి నేరుగా పంట కొనాలని కోరారు. వరి ధాన్యం కొనుగోలులో తేమ శాతం పేరుతో తిరస్కరణ, తూకంలో అవకతవకలు, ఆలస్య చెల్లింపుల వల్ల రైతులు నష్టపోతున్నారని విమర్శించారు. 48 గంటల్లో చెల్లింపులు చేయాలని, తేమ శాతం ప్రమాణాలను పారదర్శకంగా అమలు చేసి, డిజిటల్ తూకం చేపట్టాలని డిమాండ్ చేశారు. గ్రామ స్థాయిలో నిల్వ కేంద్రాలు, మౌలిక వసతులు కల్పించాలని కోరారు. సమస్యలు పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను ఉధృతం చేస్తామని బండారి ఐలయ్య హెచ్చరించారు. రైతుల సంక్షేమానికి స్పష్టమైన విధానాన్ని ప్రకటించి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మందుల రాజేంద్ర ప్రసాద్, జిల్లా నాయకులు వెంకటరామిరెడ్డి, సురేష్, ప్రకాష్, కాశీం, మోహన్ రావు, జానకి, మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్, అచ్చ ఉప్పలయ్య, నాగయ్య, వెంకటేశ్వర్లు, వి.వి. రావు, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీకంఠమహేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాలు

నేలకొండపల్లి, మే 11 ప్రభాతవార్త:

భైరవునిపల్లి గ్రామం నందు సోమవారం శ్రీశ్రీశ్రీ సురమాంబదేవి సమేత శ్రీకంఠమహేశ్వరస్వామి, వనం యల్లమ్మ, వనం మైసమ్మ దేవతల ప్రతిష్ఠ వేడుకలు ఆలయ నిర్మాణ కమిటి, గౌ సంఘం, ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ వేడుకలకు పాలేరు మాజీ శాసనసభ్యులు, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కందాళ ఉపేందర్ రెడ్డి హాజరైస్వామివారిని దర్శించుకుని పూజలు చేశారు. ఈ సందర్భంగా కందాళ ఉపేందర్ రెడ్డికి గౌడ సంఘం ప్రతినిధులు, అర్చకులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ వేడుకలను తిలకించేందుకు భక్తులు భారీ సంఖ్యలో తరలిరావడంతో గ్రామంలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. వేదమంత్రాలు, మేళతాళాల మద్య శాస్త్రోక్తంగా సురమాంబదేవి సమేత శ్రీ కంఠమహేశ్వరస్వామి వనం యల్లమ్మ వనం మైసమ్మ దేవతల ప్రతిష్ఠాపన కార్యక్రమం ఘనంగా జరిగింది. అనంతరం సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని పాలేరు మాజీ శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి ఆవిష్కరించి ప్రసంగించారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఉన్నం బ్రహ్మయ్య, నేలకొండపల్లి మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి ్మ, మండల నాయకులు అనగాని నరసింహారావు, ఎస్కె హుస్సేన్, సోషల్ మీడియా అధ్యక్షుడు మాదాసు ఆదాం, లింగం యలమంద, కొండ కనక ప్రసాద్, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ మరికంటి ధనలక్ష్మి ్మ, రేణుబాబు, తెల్లగొల్ల లింగస్వామి, పగిడికత్తుల, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



## భారతీయ కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో కలెక్టర్‌ను కలిసి రైతులు..

కొనిజర్ల మే 11 ప్రభాత వార్త :

మండల పరిధిలో పెద్దగోపతి గ్రామానికి చెందిన రైతులు ధాన్యం కొనుగోలులో క్వింటాకు 10 కేజీలకు పైగా కట్టింగ్ చేస్తున్నారని, ఖాళీ బ్యాగులను మిల్లర్ల నుండి రైతులే తిరిగి తీసుకుని వచ్చి ఇవ్వాలని, లేదంటే ఒక్క బ్యాగుకు ..80 చొప్పున వడ్ల డబ్బుల్లో నుంచి మినహాయిస్తామని సంబందిత అధికారులు నిబంధనలు విధిస్తున్నారనే..నేపథ్యంలో, సోమవారం నాడు భారతీయ కిసాన్ సంఘ్ ఖమ్మం జిల్లా కార్యదర్శి శ్రీ తాళ్లూరి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో రైతులు కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం



అందజేశారు.వెంటనే స్పందించిన కలెక్టర్ కొనిజర్ల తహసీల్దార్, జిల్లా పౌర సరఫరాల అధికారులకు ఆదేశాలు ఇవ్వగా, అధికారులు పెద్దగోపతి గ్రామానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ గ్రామ రైతులతో మాట్లాడుతూ, రైతుల నుండి అక్రమంగా వసూలు చేసిన వారిపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. రైతుల వద్ద ఉన్న ప్రతి వడ్ల గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని తెలిపారు. రైతులు ఎటువంటి ఆందోళన చెందవద్దని, ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే అధికారులకు తెలియజేయాలని సూచించారు. పదివేల ఖాళీ బస్తాలను వెంటనే పంపించి, లారీలు ఏర్పాటు చేసి కల్లాల్లో ఉన్న వడ్లను వెంటనే లోడింగ్ చేసి తరలించాలని అక్కడికక్కడే ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా భారతీయ కిసాన్ సంఘ్ ఖమ్మం జోన్ కార్యదర్శి మందడపు రామారావు మాట్లాడుతూ, ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లగానే స్పందించి రైతులకు న్యాయం చేసిన గౌరవ కలెక్టర్, తహసీల్దార్ లకు ధన్యవాదాలు తెలిపారు. ఇంకా పెద్దఎత్తున కల్లాల్లో మొక్కజొన్నలు, వడ్లు ఉన్న నేపథ్యంలో ప్రభుత్వం వేగంగా కొనుగోలు చేసి తరలించాలని కోరారు. రైతుల వద్ద నుంచి కట్టింగ్, లోడింగ్, వెయిటింగ్ ఛార్జీలు వసూలు చేస్తే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.రైతులు రాజకీయాలకు అతీతంగా ఐక్యంగా స్పందించినప్పుడు అన్ని సమస్యలకు పరిష్కారం లభిస్తుందని, రైతుల ఐక్యతే సమస్యల పరిష్కారానికి మార్గమని తెలిపారు. కార్యక్రమంలో భారతీయ కిసాన్ సంఘ్ జోన్ అధ్యక్షులు మల్లంపాటి రమేష్, ఖమ్మం జిల్లా కార్యదర్శి తూము అప్పారావు, మండల రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన ప్రభుత్వం వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేయటం హర్షణీయం

### చైర్మన్ గా గుంజి రేణుక నారాయణ ను నియమించటం ఆనందదాయకం

### ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు రాయల రమణయ్య

కామేపల్లి, మే 11 ప్రభాతవార్త:

ప్రజా పాలన ప్రభుత్వం వడ్డెరల అభివృద్ధి సంక్షేమం కొరకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయటం హర్షణీయమని అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు రాయల రమణ య్య అన్నారు.కార్పొరేషన్ తొలి చైర్మన్ గా గుంజి రేణుక నారాయణ ను నియమించ టం అభినందనీయం అన్నారు.కామేపల్లి మండలం మద్రిగూడెం గ్రామంలో సోమ వారం మండల అధ్యక్షులు రాయల వీరన్న అధ్యక్షతన నిర్వహించిన మండల సంఘ సమావేశంలో రమణయ్య ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మంజుల కర రమేష్ ఆదేశాల మేరకు అఖిలభారత వడ్డెర సంక్షేమ సంఘం కామేపల్లి మండల అధ్యక్షులు రాయల వీరన్న ఆధ్వర్యంలో స మావేశం నిర్వహించడం హర్షించదగిన విషయం అన్నారు.ప్రభుత్వం వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేసి చైర్మన్ గా గుంజి రేణుక నారాయణ ను నియమించినందుకు సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తె లిపారు.సీఎం చిత్రపటాలకు పాలాభిషేకం కార్యక్రమాలను కూడా నిర్వహించనున్నట్లు తెలిపారు.కొంత మంది వ్యక్తులు కార్పొరేషన్ చైర్మన్ ను తొలగించేందుకు అవాకులు, చెవాకులు, పేలుతూ ధర్నాలు, రాస్తారోకోలు చేస్తామని మాట్లాడటం బాధాకరమని, తెలంగాణ వడ్డెర సమాజానికి వారి వ్యాఖ్యల వల్ల తీరని నష్టం జరిగే ప్రమాదం ఉందన్నారు.వడ్డెరల అభివృద్ధికి వారి వ్యాఖ్యలు ఆటంకం కలిగిస్తున్నాయని అన్నారు.రాబోయే కాలంలో అ ఖిలభారత వడ్డెర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రమేష్ నాయకత్వాన రాష్ట్రంలో ఉన్న వడ్డెరల అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తూ కొన్ని జీవోలను సాధిస్తామని అన్నారు.ఈ సమావేశంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా నాయకులు,యూత్ అధ్యక్షులు బండి ఎల్లయ్య, మాజీ వైస్ ఎంపీపీ రాయల భాస్కర్ రావు, జిల్లా కా ర్యదర్శి దేవుళ్ళ నాగేశ్వరరావు, జిల్లా కార్య వర్గ సభ్యులు శివరాత్రి మల్లయ్య, బత్తుల నాగేశ్వరరావు,దేవేండ్ల అప్పారావు,ఇంద్ర,వార్డు సభ్యులు పాల్గొన్నారు.



## భగవద్గీత కంఠస్థ పోటీలలో బంగారు పతకాలు

ఏన్కూరు,మే 11, ప్రభాతవార్త :

మైసూరు దత్త పీఠం ఆధ్వర్యంలో ఆన్ లైన్ ద్వారా నిర్వహించిన భగవద్గీత కంఠస్థ పోటీలలో మండల కేంద్రమైన ఏన్కూరు గ్రామానికి



చెందిన మాదినేని చైతన్య,మండల పరిధిలోని రేపల్లెవాడ గ్రామానికి చెందిన వల్లభనేని పద్మ జలు బంగారు పతకాలకు ఎంపిక అయ్యారు.ఈనెల 10వ తేదీన శ్రీ గణపతి సత్యాదానంద స్వామీజీ చేతుల మీ దుగా మైసూరు దత్త పీఠంలో గోల్డ్ మెడల్స్ వీరు అందుకున్నారు.వీరు ఇద్దరూ భగవద్గీతలోని 700 శ్లోకాలు ఆన్ లైన్ తరగ తుల ద్వారా శిక్షణ పొంది కంఠస్థ పోటీలలో వారు ప్రతిభ కనపరిచారు.భగవద్గీత కంఠస్థ పోటీలలో బం గారు పతకాలు సాధించిన మాదినేని చైతన్య..వల్లభనేని పద్మజ లను మండల ప్రజలు ప్రత్యేకంగా అభినందించా రు.

## జనగణన 2027 మొదటి విడత కార్యక్రమం ప్రారంభం

వైరా టౌన్ మే 11 (ప్రభాతవార్త)

జనగణన, 2027 మొదటి విడత కార్యక్రమం సోమవారం నుండి ప్రారంభం.11 మే నుండి జూన్, 9 వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుంది. ఈ మొదటి విడత కార్యక్రమంలో ఖిభవనాలు, గణన గృహాలు, కుటుంబాలఖి వివరాలు సేకరిస్తారు.“జనగణన“అనేది దేశ భవిష్యత్తుకు పునాది. ఈ జనగణన ద్వారా సేకరించే జనాభా లెక్కల ఆధారంగానే వివిధ శాఖల పురోగతి నివేదికలు, వివిధ అభివృద్ధి కార్యక్రమాలు రూపొందించబడతాయి. అంతే కాకుండా వివిధ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలు అమలుపరచాలన్నా, క్రొత్త పథకాలు రూపొందించాలన్నా ఈ జనాభా లెక్కలే ప్రామాణికం. ఇట్టి బృహత్తరమైన కార్యక్రమంలో ప్రజలందరూ తప్పని సరిగా పాల్గొనాలని మరియు ఎటువంటి సంకోచం లేకుండా తమ వివరాలను సంబంధిత జనగణన అధికారులకు తెలియజేసి, అధికారులకు సహకరించవలసినదిగా కోరుచున్నాను.

## వైరా బస్టాండ్‌ను సందర్శించిన డీఎంలు

వైరా టౌన్ మే 11 (ప్రభాతవార్త)

ఖమ్మం డిపో మేనేజర్ శివప్రసాద్, మధిర డిపో మేనేజర్ రామయ్యలు



సోమవారం వైరా బస్టాండ్‌ను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా బస్టాండ్‌లోని మౌలిక వసతులను వారు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం బస్టాండ్‌కు వచ్చిన పలు బస్సులను ప్లాట్ ఫామ్ కు వచ్చి ప్రయాణికులు ఎక్కేంతసేపు ఉంటున్నాయా ప్రయాణికులకు బస్సులలో సౌకర్యంగా ఉంటుందా తదితర విషయాలపై వారు సమీక్షి ంచారు.

## జర్పల కీమ్యా మృతి తీరని లోటు

కామేపల్లి, మే 11 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం రామకృష్ణాపురం తండాకు చెందిన జర్పల కీమ్యా నాయక్ మృతి తీరని లోటు అని తెలంగాణ రా ష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్య క్షులు గింజల నరసింహారెడ్డి, మాజీ ఎంపీ టీసీ నల్లమోతు లక్ష్మయ్య, రామ్ రెడ్డి జగన్నాథ్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్దినేని రమేష్ బాబు, కొమ్మినేపల్లి సర్పంచ్ దారావత్ అనురాధ అన్నారు. సోమవారం నిర్వహించిన కీమ్యా దశదిన కార్యక్రమంలో పాల్గొని ఆయన చిత్రపటా నికి పూలమాలవేసి నివాళులర్పించారు. కీమ్యా మృతి పట్ల తీవ్ర సంతాపాన్ని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్య క్తం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సూదనపు కోటయ్య, అజ్మీర రాందాస్ నాయక్, కొర్ర రాములు,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు దొడ్డ వేణు, కామేపల్లి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు భూక్య సీతారాములు, అజ్మీర అఖిల్, దుండిగల శబరినాథ్,సిపిఎం నాయకు లు దుగ్గి కృష్ణ, వింజం నాగభూషణం, బాదావత్ శ్రీను, బిజెపి మండల అధ్యక్షులు జరపల రామారావు, రాష్ట్ర నాయకులు భూక్య శ్రీను నాయక్, సీనియర్ జర్నలిస్ట్ కొర్ర గోపి, జర్పల భాస్కర్, గ్రామస్తులు, రాజకీయ పక్షాల నాయకులు, అధికారులు, ఉద్యోగులు, గిరిజనులు పాల్గొని కీమ్యా చిత్రపటానికి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు.